# ప్రకటన గ్రంథము

మొదటి
పాఠము

## ప్రకటన గ్రంథము యొక్క నేపథ్యము

THIRD MILLENNIUM
MINISTRIES

బైబిల్ విద్య. లోకము కొరకు. ఉచితముగా.

వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దిర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి., 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది. వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్న వారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్ధకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
చారిత్రిక ........ 2
గ్రంథకర్త ........ 3
అపొస్తలుడైన యోహాను ........ 3
స్థలము మరియు పరిస్థితి ........ 5
కాలము ........ 8
నీరో ........ 8
డొమేషియన్ ........ 11
శ్రోతలు ........ 15
వర్తక సంఘాలు ........ 17
యూదుల సమాజాలు ........ 17
రోమా ప్రభుత్వము ........ 17
అవిధేయులైన క్రైస్తవులు ........ 18
వేదాంత విషయాలు ........ 19
రాకడ శాస్త్రము ........ 19
నిబంధన ........ 27
ప్రవక్తలు ........ 29
నిబంధన రాయబారులు ........ 29
శక్తివంతమైన ఫలితాలు ........ 34
అపొస్తలుడైన యోహాను ........ 36
సాహిత్య నేపథ్యము ........ 38
ప్రవచనము ........ 38
గుణలక్షణాలు ........ 40
నెరవేర్పులు ........ 43
అంత్యకాల ప్రత్యక్షతలు ........ 45
గుణలక్షణాలు ........ 45
చారిత్రక విశ్లేషణ ........ 53
ముగింపు ........ 56



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ప్రకటన గ్రంథము

మొదటి పాఠము

ప్రకటన గ్రంథము యొక్క నేపథ్యము

## ఉపోద్ఘాతము

యేసు మరణించినప్పుడు, ఆయన తన చివరి ఓటమిని పొందియున్నాడని, ఆయన శిష్యులలో చాలామంది మరియు అభిమానులు భావించారు. ఆయన చేసిన అద్భుతకార్యాలన్నీ నిరుపయోగము అయిపోయాయని కూడా కొంతమంది భావించారు. యేసు యొక్క మరణము, కథకు ముగింపుకాదు అనే విషయమును తన శిష్యులు మూడవ దినము వరకూ అర్థము చేసుకొనలేకపోయారు. నిజానికి, ఆయన మరణమే ఆయన విజయమని ఆయన పునరుత్థానము ఋజువు చేసినది. యేసు యొక్క పరిచర్య, శ్రమలు మరియు మరణమును పూర్తిగా ఒక నూతనమైన దృక్పథముతో శిష్యులు అవగాహన చేసుకోవటానికి పునరుత్థానము ఉపకరించినది. మరియు యోహాను ప్రకటన గ్రంథము వ్రాసినప్పుడు, తన పాఠకులు కూడా ఈ నూతన దృక్పథమును తప్పక కలిగియుండవలసిన అవసరత ఉంది. ఆది సంఘము శక్తివంతమైన రోమా సామ్రాజ్యము నుండి శ్రమలను ఎదుర్కొనుచున్నది. చాలామంది క్రైస్తవులు దీనిని ఓటమిగా భావించటము ప్రారంభించారు. కానీ, పునరుత్థానము ద్వారా యేసు పొందిన విజయమునందు నమ్మకము మరియు ఆదరణ కనుగొనాలని యోహాను తన పాఠకులను ప్రోత్సహించాడు. వారి యొక్క జీవితాలు హతసాక్ష్యులుగా ముగించబడినప్పటికీ, అది జీవితానికి ముగింపుకాదు అనే విషయమును వారు అర్థము చేసుకోవాలని తాను కోరుకుంటున్నాడు.  తుదకు, యేసు తన ఉన్నతమైన రాజ్యమును స్థాపిస్తాడు, మరియు ప్రతి విశ్వాసి, ఏకాలములో జీవించినవారైనా, ఆయన విజయములో పాలుపొందుతారు.

ప్రకటన గ్రంథము యొక్క శీర్షికలో ఇది మన మొదటి పాఠము, ఇది కొన్నిసార్లు అంత్యకాల ప్రత్యక్షతయని, లేదా యోహాను వ్రాసిన అంత్యకాల ప్రత్యక్షత అని పిలువబడుతుంది.  ఈ పాఠమునకు మనము "ప్రకటన గ్రంథము యొక్క వెనుకటి చరిత్ర" అని పేరుపెట్టాము. ఈ పాఠములో, మూల అర్థమును గ్రహించి ఈ ఆధునిక ప్రపంచములో దానిని మన సొంత జీవితాలలోనికి అన్వయించుకొనుటకు ప్రకటన గ్రంథము యొక్క సందర్భము, మరియు పరిస్థితులు మనకు సహాయపడతాయి.

ప్రకటన గ్రంథము యొక్క వెనుకటి చరిత్రను తెలుపు ఈ పాఠము మూడు భాగములుగా విభజింపబడినది.  మొదటిగా, మనము ప్రకటన గ్రంథము యొక్క చారిత్రక అంశాలను పరిశోధిస్తాము. రెండవదిగా, దైవశాస్త్ర అంశాలను చర్చిస్తాము. మరియు మూడవదిగా, సాహిత్య అంశాలను పరిగణిస్తాము. ఇప్పుడు ప్రకటన గ్రంథము యొక్క చారిత్రక అంశాలతో ప్రారంభించెదము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## చారిత్రిక

ప్రకటన గ్రంథము వ్రాయబడినప్పటి నుండి, విశ్వాసులకు మరియు అవిశ్వాసులైన వారికి కూడా ఇది ఎంతో ఆసక్తికరమైనది. అయితే ఈ గ్రంథములోని చిహ్నములు మరియు ఆకారములను వేర్వేరు అనువాదకులు వేర్వేరు విధములుగా అవగాహన చేసుకొనెదరు. వింత జంతువులు, విశ్వములోని యుద్ధాలు, తెగుళ్లు మరియు తీర్పులు — కొంతమంది అనువాదికులు ఈ ఆకారములు అస్పష్టముగా ఉన్నవని చూచి లేఖనములోని ఆయాభాగములను అర్థము చేసుకొనే ఆసక్తిని కోల్పోవుచున్నారు. ఈ గ్రంథము యొక్క చారిత్రక సందర్భము మనము ఎరుగకపోవుటవలన అస్పష్టత కలుగుతుందనేది వాస్తవము. కావున ప్రకటన గ్రంథమును సరియైన విధముగా ఎట్లు అనువాదము చేసి అన్వయించుకోవాలో నేర్చుకొనుటకు చరిత్రను గూర్చి తెలుసుకొనుట ప్రయోజనకరము.

> బైబిలు గ్రంథములోని ప్రతి పుస్తకము యొక్క సందర్భమును అర్థము చేసుకొనుటలో గొప్ప విలువ ఉన్నది. అది తప్పనిసరి అని నేను చెప్పను, గాని జ్ఞాపకము పెట్టుకొనండి — దేవుని వాక్యము నిత్యత్వ కార్యము జరిగించును, మరియు ప్రజలు నేరుగా దానితో అనుసంధానము చేయబడుదురు, మరియు మీకు మూలమైన సందర్భము తెలియకపోయినట్లయితే, సత్యముగా ఉండుటను అది నిలువరించలేదు. విషయము ఈ విధముగా చెప్పబడినప్పటికీ, అసలు అది ఏ సందర్భములో వ్రాయబడినదో అర్థము చేసుకొనకపోతే మనము బైబిలు నుండి తప్పిపోవుదము మరియు అది ప్రజల కొరకు ఇటువంటి సంస్కృతి, ఇటువంటి కాలములో, ఇటువంటి ప్రత్యేక పరిస్థితులలో వ్రాయబడినదని మనము అర్థము చేసుకొనవచ్చును. మరియు ఆ సంగతిని మనము చూచినప్పుడు, బాగుగా అది మనకు ఎట్లు అన్వయించుకొనగలము? అను దానిని గూర్చి మనకు మరింత అవగాహన కలుగుతుంది. మనము వేరొక పరిస్థితిలో ఉన్నప్పటికీ, అసలు సందేశము యొక్క ఉద్దేశములతో మనలను మనము సరిచూచుకొందము. ఆవిధముగా, ఆయా పుస్తకాల యొక్క చారిత్రక సందర్భమును తెలుసుకొనుటకు ప్రయత్నించుటలో అంతగొప్ప ప్రయోజనమున్నది మరియు కొన్నిసార్లు అది గొప్ప జవాబులతో రాదు, కాని కొన్నిసార్లు దానియొక్క అసలు సందర్భమును గూర్చి చాలా మంచి అవగాహన పొందుదము. మరియు దానిని మనము పొందినప్పుడు, ఆ సందర్భములో నుండి, మన వ్యక్తిగతమునకు బాగుగా అన్వయించుకొనే స్థానములో ఉందుము.
>
> — డా. పీటర్ వాల్కర్

ప్రకటన గ్రంథపు వెనుకటి చరిత్రకు సంబంధించిన మూడు ప్రాథమిక అంశాలను మనము చూచెదము: దాని గ్రంథకర్త; వ్రాసిన సమయము; మరియు దానియొక్క అసలైన శ్రోతలు. ప్రకటన గ్రంథము యొక్క గ్రంథకర్తతో ఇప్పుడు ప్రారంభించెదము.

## గ్రంథకర్త

ప్రకటన గ్రంథము యొక్క గ్రంథకర్తను గూర్చి రెండు విధములుగా మనము పరిశోధించెదము. మొదట, సాంప్రదాయకముగా అపొస్తలుడైన యోహాను ఈ పుస్తకమునకు గ్రంథకర్తగా ఆరోపించుట నమ్మదగినది. మరియు రెండవది, దీనిని వ్రాసినప్పుడు యోహాను యొక్క పరిస్థితి, స్థలమును గూర్చి పరిశోధించెదము. మొదటగా, అపొస్తలుడైన యోహాను ప్రకటన గ్రంథము వ్రాసెనని వాడుకగా చెప్పటను దృష్టించెదము.

### అపొస్తలుడైన యోహాను

ప్రకటన గ్రంథము యొక్క గ్రంథకర్త అప్పుడుండే ఒక సాధారణ పేరుతో తన్నుతాను "యోహాను" అని తెలుపుకున్నాడు. ఆయన తన పేరును ప్రకటన గ్రంథము 1:1, 4, 9 మరియు 22:8లో చెప్పియున్నాడు. అయితే తాను అపొస్తలుడైన యోహాను అని ప్రత్యేకముగా వివరించుకొనలేదు. తాను యేసును నమ్మకముగా సేవించానని, మరియు తాను దేవుని రాజ్యము కొరకు శ్రమపడియున్నానని చెప్పుకున్నాడు. ఆయన ఒక ప్రవక్త అని ఈ గ్రంథము ద్వారా స్పష్టమౌతుంది. అయితే ఈ సాధారణమైన వివరాలు, ప్రకటన గ్రంథ రచయిత అపొస్తలుడైన యోహానే అని నిర్ధారించుటకు సరిపోవు.

అయినప్పటికీ, అపొస్తలుడైన యోహానే ప్రకటన గ్రంథము వ్రాసాడని వాడుకగా చెప్పబడిన దానిని సమర్థించుటకు అచ్చట కనీసము రెండు మంచి కారణాలు ఉన్నాయి. ఒక సంగతేమనగా, ఆది సంఘములో చాలామంది నమ్మదగిన సాక్షులు, ఆయన ఒక మంచి రచయిత అని సాక్ష్యము చెప్పుచున్నారు.

క్రీ.శ. రెండవ శతాబ్దములో, జస్టిన్ మార్టైర్, ఇరేనియస్ మరియు అలక్సంద్రియ వాడైన క్లెమెంట్ వంటి సంఘ నాయకులు, అపొస్తలుడైన యోహానే ప్రకటన గ్రంథ రచయితే అని గుర్తించారు. తన పుస్తకమైన డైలాగ్ విత్ ట్రైఫో"లో 81వ అధ్యాయములో జస్టిన్ దీనిని పేర్కొన్నారు. జస్టిన్ ఇచ్చిన సాక్ష్యము ప్రత్యేకముగా విలువైనది ఏలయనగా, రెండవ శతాబ్దపు ప్రారంభములో ఆయన ఎఫెసులో, యోహానును వ్యక్తిగతముగా ఎరిగిన వారి మధ్యలో నివసించాడు.

యోహాను రచయిత అని, తాను వ్రాసిన అగెనెస్ట్ హెరసీస్లో 4వ పుస్తకం, 18వ అధ్యాయము, 11వ భాగములో ఇరేనియస్ పేర్కొన్నాడు. ఆయన సాక్ష్యము కూడా చాలా సహాయకరము ఏలయనగా, ఇరేనియస్

యోహాను శిష్యుడైన పోలికార్ప్ యొక్క శిష్యుడు. ఆ కారణముచేత, నిజముగా యోహాను వ్రాసిన పుస్తకాలు ఏమిటో నిర్ధారించుటలో ఇరేనియస్ ఉన్నత స్థానమును కలిగియున్నాడు.

చివరికి, అలెక్సంద్రియ వాడైన క్లెమెంట్ తన పుస్తకము హూ ఈజ్ రిచ్ మాన్ దట్ షల్ బి సేవ్డ్? లోని 42వ భాగములో యోహానును గ్రంథకర్తగా సమర్థించినట్లు కనిపిస్తుంది.

అపొస్తలుడైన యోహానే ప్రకటన గ్రంథము యొక్క గ్రంథకర్త అను సాంప్రదాయ సిద్ధాంతమును రూఢిపరచుటకు రెండవ కారణము, దాని పదజాలము. ప్రకటన గ్రంథములోని పదజాలానికి మరియు యోహాను వ్రాసిన ఇతర పుస్తకములలోని పదజాలానికి చాలా సమీప సారుప్యత ఉంది. సమయము సంకుచితముగా ఉన్నందున వాటిలో రెండింటిని ఇప్పుడు ప్రస్తావించుదము.

మొదటగా, క్రొత్త నిబంధన క్రీస్తును “వాక్యము” లేదా “లోగాస్”తో పోల్చుట ప్రకటన 19:13 మరియు యోహాను సువార్త 1:14లో కనుగొనవచ్చు.

ఇటువంటి పదజాలమే 1 యోహాను పత్రిక 1:1లో కనిపిస్తుంది.

రెండవదిగా, ప్రకటన 22:17లో యేసు చెప్పిన “దప్పిగొనిన వానిని రానిమ్ము” అనే మాట యోహాను సువార్త 7:37లో “ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను” అని ఆయన చెప్పిన మాటకు సారుప్యత కలిగియున్నది.

ఇటువంటి బలమైన వాదనలు అపొస్తలుడైన యోహానును ప్రకటన గ్రంథము యొక్క గ్రంథకర్తగా సమర్థించుచున్నప్పటికీ, క్రీ.శ. మూడవ శతాబ్దపు విమర్శకులు తన గ్రంథకర్తత్వమును వివాదాస్పదముగా చేశారు. ఉదాహరణకు, మూడవ శతాబ్దపు బిషప్, అలెక్సంద్రియ వాడైన డయోనాసిస్, ప్రకటన గ్రంథము గ్రంథకర్త యోహానుగా తన్నుతాను గుర్తింపునిచ్చుకున్నాడు కానీ యోహాను సువార్త, మరియు పత్రికలలో ఆవిధముగా తన పేరు ప్రస్తావించుకొనలేదు అని విమర్శించాడు. ప్రకటన గ్రంథానికి మరియు యోహాను యొక్క ఇతర పత్రికలకు భేదము ఉన్నదని డయోనాసిస్ మన దృష్టిని ఆకర్షిస్తున్నాడు, అదేదనగా భాషాశైలి మరియు గ్రీకు భాష ఉపయోగించుటలో ఆ భేదముందని సూచిస్తున్నాడు. ఇప్పుడు కూడా అటువంటి కొన్ని విమర్శలు కొనసాగుతున్నాయి.

ఒకే గ్రంథకర్త తన వేర్వేరు రచనలలో భేదమును కనుబరుస్తాడు అని చెప్పడానికి అచ్చట మంచి వివరణలు ఉన్నాయని చెప్పవచ్చును. ఉదాహరణకు, ఆయా రచనలు నమ్మదగిన మూలాధారము నుండి వచ్చాయని ప్రజలు నిర్ధారించుకొనుటకు యోహాను తన పేరు చేర్చియుండవచ్చును. లేక ఈ గ్రంథము ప్రత్యేకమైన ఏడు సంఘములకు ఇవ్వవలసినదని, క్రీస్తు నుండి ఆజ్ఞ పొందుటవలన, తన పేరు చేర్చియుండవచ్చును. మరియు కొన్ని పుస్తకాలలో తన పేరును చేర్చకపోవుటవలన, తన పేరును ఏ పుస్తకాలలోను చేర్చలేదు అని ఒక ముగింపునకు వచ్చుట సరైనది కాదు.

మరి ఎక్కువగా, ప్రకటన గ్రంథము మరియు యోహాను యొక్క ఇతర పుస్తకములలో భాషా శైలికి సంబంధించిన భేదమును సులువుగా వివరించవచ్చును. ప్రకటన గ్రంథములో యోహాను పొందుపరచిన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దర్శనములకు, యేసు పరిచర్య చేయుచున్న కాలములో తాను పొందుకున్న దర్శనములకు చాల భేదము ఉన్నది.

మరియు, యోహాను యొక్క ఇతర రచనలవలె కాక, ప్రకటన గ్రంథము అంత్యకాల ప్రత్యక్షత శైలిలో వ్రాయబడినది, బహుశా ఆ కారణము చేతనే తన రచనా శైలిలో, గ్రీకు పదములను ఉపయోగించుటలో వ్యత్యాసములు ఉన్నవి. యోహాను వేర్వేరు ఉద్దేశములతో వ్రాయుట వలన ఈ భేదములు వచ్చియుండును మరియు వేర్వేరు శ్రోతలతో తాను కలిగియున్న సంబంధము వలన కూడా వచ్చియుండవచ్చు.

సంక్షిప్తముగా, అపొస్తలుడైన యోహానును గ్రంథకర్తగా సమర్థించే ఆధారాలు, దానికి వ్యతిరేకముగా ఉన్న ఆధారాలకంటే బలముగా ఉన్నాయి. ఈ కారణముచేత, ఈ పాఠములలో ప్రకటన గ్రంథము అపొస్తలుడైన యోహానుచే వ్రాయబదినదనే సాంప్రదాయ అభిప్రాయమును మనము నిర్ధారించుచున్నాము.

ప్రకటన గ్రంథము యొక్క గ్రంథకర్త అపొస్తలుడైన యోహాను అని మాట్లాడిన తరువాత, ఈ గ్రంథమును వ్రాయుచున్నప్పడు యోహాను ఉన్న స్థలము మరియు పరిస్థితులవైపు తిరుగుదము.

## స్థలము మరియు పరిస్థితి

ప్రకటన 1:9 అనుసారముగా, యోహాను ప్రకటన గ్రంథమును పత్మాసు, ఎజియన్ సముద్రములో ఒక ద్వీపములో ఉన్నప్పడు వ్రాసెను, అది ఎఫెసునకు నైరుతి దిశగా సుమారు నలభై మైళ్ల దూరములో ఉన్నది. పత్మాసు ద్వీపము రాళ్లతో, సారములేని చెట్లు లేని నిర్జనమైన ప్రాంతము. అది నిర్మానుష్యముగా ఉండుటవలన, రోమా సామ్రాజ్యములో సామాజిక పరిపాలనకు వ్యతిరేకముగా ఉన్నవారిని శిక్షించుటకు అది మంచి స్థలము అయినది. మరియు యోహాను పత్మాసు ద్వీపమునకు బహిష్కరించబడినాడని ప్రకటన 1:9 దృఢముగా చెప్పచున్నది.

యోహాను ఇటువంటి కష్ట పరిస్థితులగుండా వెళుతూ, క్రీస్తు నుండి అనేకమైన దర్శనములు పొందియున్నాడు మరియు యోహాను ఈ దర్శనములను పొందుపరచుట మరియు వ్యాఖ్యానించుటయే ప్రకటన గ్రంథమైయున్నది.

ప్రకటన 1:10-11లో యోహాను లిఖించిన దానిని వినండి:

> ప్రభువు దినమందు ఆత్మ వశుడనై యుండగా బూరధ్వనివంటి గొప్పస్వరము: “నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని చెప్పట నావెనుక వింటిని” (ప్రకటన 1:10-11)

ఇచ్చట, మరియు ప్రకటన 21:5 వంటి ఇతర లేఖన భాగాలలో, దేవుడిచ్చిన ఆజ్ఞకు విధేయతగా తాను వ్రాసినట్లు యోహాను స్పష్టము చేయుచున్నాడు. దేవుడు ఆయనకు ఒక దర్శనము చూపించబోతున్నాడు, మరియు యోహాను దానిని వ్రాసి, దానిని చిన్న ఆసియాలో ఉన్న ఏడు సంఘములకు పంపించాలి.

ఒక అసాధారణమైన దర్శనము యోహానుకు ఇవ్వబడినందున ప్రకటన గ్రంథము వ్రాయబడినదని తెలియబడుట వలన కొంతమంది అనువాదకులు ఈ గ్రంథమునకు యోహాను గ్రంథకర్త అనే ప్రాముఖ్యతను విస్మరిస్తున్నారు. కేవలము అది ఒక దర్శనము వ్రాయుట మాత్రమేయైతే, గ్రంథకర్త చేసిన వైరుధ్యమేది లేదు కదా? యోహాను చేర్చినది సాధ్యమైనంతవరకు ఏమి లేదుకదా?

> లేఖనములను దేవుని వాక్యముగా మరియు మనుష్యుని మాటలుగా పొందుపరచుటకు, పరిశుద్ధాత్మ వ్యక్తులతో ఏ విధముగా కలసి పనిచేసెనో మనము ఆలోచించినపుడు, ఈ మానవమాత్రులైన రచయితలు ఆయా విషయాలను ఆలోచించి, వారు అర్థము చేసుకొనిన దానిని, వారు తెలియజేయాలనుకున్న సంగతులను వారు వ్రాసియున్నారు, మరియు వారు వ్రాయుచున్న వాటిని గూర్చి పరిశుద్ధాత్మ నడిపింపునిచ్చి, ఒక రూపములోనికి తెచ్చుచున్నట్లు మనము చూడగలము. ఏమి వ్రాయాలో దానిని గూర్చి పరిశుద్ధాత్ముడు నేరుగా వారికి చెప్పిన కొన్ని సందర్భాలు ఉన్నాయి, కావున మనకు కొని చెప్పి వ్రాయించినవి ఉన్నాయి అదే విధముగా మనకు కొన్ని స్పష్టమైన దైవవాక్కులు ఉన్నాయి. కానీ, ఇతర సందర్భాలలో మానవ రచయిత యొక్క సాహిత్య నైపుణ్యత కనబడుతుంది, మరియు వారు అర్థము చేసుకొను విధముగా సాంస్కృతిక విధానములో సంగతులను అతడు వ్యక్తపరుస్తున్నాడు, అయితే తాను ఉద్దేశించినది వారు వ్రాయిలాగున దేవుడు వారి యొక్క స్వేచ్ఛ నిర్ణయాలతో కలసి పనిచేయుచున్నాడు. దేవుని యొక్క సార్వభౌమ నడిపింపు మరియు మనవ కర్తవ్యము కలసి సంయుక్తముగా పనిచేస్తాయి. అది దేవుని వాక్యము తుదకు మనుష్యుల మాటలలో కూర్చబడినది.
>
> — డా. జాస్. ఇ. మెక్కిన్లె

> వేర్వేరు పరిస్థితులను, వేర్వేరు వ్యక్తులను, వేర్వేరు పదాలను, ప్రతీవ్యక్తి యొక్క వేర్వేరు చారిత్రక సందర్భాలను ఆత్మ ఉపయోగించుకుంటాడు మరియు గ్రంథకర్త చేత వాదించబడుతున్న ఒక ముఖ్యమైన సత్యమును గూర్చి అధిక మొత్తములో స్పష్టతను కలుగజేస్తుంది. కావున లేఖనాలన్నిటిలో వారములు సంపూర్ణముగా పనిచేయుటము చూస్తున్నాము, మరియు చారిత్రాత్మక అంశాలు, జ్ఞానము, గ్రంథకర్తల యొక్క

> అనుభవము, అదే సమయములో వారు పొందుకొనునట్లు దేవుడు తన అనుగ్రహము చొప్పున ఇచ్చిన వ్యక్తిగత వరము పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యేక కార్యక్రమాలుగా ఉండుట చూడవచ్చును — ఈ వ్యక్తిగత వరములు, దైవిక ప్రత్యక్షతలు కలిగిన ఒక గ్రంథముగా వ్రాయుటకు ఉపయోగించబడును, అందులో కొన్ని విధములైన సాహిత్య శైలులు చారిత్రక కథనాలు, గ్రంథకర్త యొక్క రోషము ఉన్నాయి. ఇదంతయు కూడా దైవికమైన అధికారము క్రింద, దైవిక ప్రత్యక్షతతో జరుగుతుంది, ఏ విధముగానైనా, ఇది లేకపోతే రచయితల యొక్క నిజమైన వ్యక్తిత్వము మరియు చరిత్ర నాశనము చేసినట్లే.
>
> — డా. థామస్. జె. సెట్టల్స్

2 మరియు 3 అధ్యాయములలోని పత్రికలను మినహాయించి, దేవుడు యోహానుకు దర్శనములను బయలుపరచాడు, కాని తాను నిజముగా వ్రాయవలసిన అక్షరాలను కాదు. సాధారణముగా చెప్పాలంటే, యోహాను తాను పొందిన దర్శనములను తన సొంతమాటలలో వ్రాసాడు. కావున ఈ విధముగా, ప్రకటన గ్రంథము చాలామట్టుకు యోహాను సువార్తను పోలియున్నది.

మొదట, యోహాను యేసు జీవితమును శ్రద్ధగా పరిశీలించాడు. తదుపరి, ఆయా విషయాలను తన సువార్తలో, శ్రోతల యొక్క ప్రత్యేకమైన అవసరతలు తీర్చబడు విధముగా రూపకల్పన చేసి లిఖించాడు. చాలామట్టుకు అదే విధముగా, ప్రకటన గ్రంథములో లిఖించిన దర్శనములను యోహాను శ్రద్ధగా పరిశీలించాడు. తరువాత తన అనుభవాల యొక్క సంపుటిగా తన గ్రంథమును వ్రాసాడు. మరియు, ఈ పాఠములలో మనము చూడబోతున్నట్లుగా, తన అసలైన శ్రోతలు యొక్క అవసరతలు ప్రస్తావించబడునట్లు ప్రకటన గ్రంథములోని వాక్యభాగాలను యోహాను ఎంపిక చేసి అమర్చాడు.

బైబిల్ గ్రంథములోని ఇతర పుస్తకాలవలె, ప్రకటన గ్రంథము కూడా దేవుని చేత ప్రేరేపించబడినది. యోహాను వ్రాతలను పరిశుద్ధాత్మ పర్యవేక్షించినాడు, ఆ ప్రకారమగా తాను వ్రాసినదంతయు యదార్థముగాను, అధికారము కలిగియున్నది. కానీ, యోహాను ఒక చురుకైన, ఆలోచనగల గ్రంథకర్తగా ఈ పాఠములో మనము చూడబోతున్నాము. 2 మరియు 3వ అధ్యాయములలో ఉన్న పత్రికలను మినహాయించి, యోహాను యేసు నుండి నేరుగా మాటలను చెప్పించుకొని వ్రాయలేదు. తన దర్శనములను జ్ఞాపకము చేసుకొనుటకు, అర్థము చేసుకొనుటకు మరియు తన సొంత మాటలలో తెలుపుటకు తాను బాధ్యుడైయున్నాడు.

ప్రకటన గ్రంథమును వ్రాసినప్పుడు యోహాను యొక్క పరిస్థితులు మరియు స్థలమును గూర్చి ఇప్పటి వరకు మనము తెలుసుకున్నాము, ఆయన ఎప్పుడు దీనిని వ్రాసాడో ఆ కాలాన్ని గూర్చి చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## కాలము

ప్రకటన గ్రంథము వ్రాయబడిన సమయమును గూర్చి ఇవాంజెలికల్ అనువాదకులు సాధారణముగా రెండు వీలైన కాలములను సూచించుచున్నారు: నీరో రోమా సామ్రాజ్యమును పరిపాలించుచున్న ప్రారంభ సంవత్సరములలో కావచ్చు, లేదా రోమా చక్రవర్తి అయిన డొమేషియన్ పరిపాలన చివరి సంవత్సరములోనైనా కావచ్చును. ఈ రెండు కాలాలను మనము పరిగణలోనికి తీసుకొందుము, నీరో సమయము నుండి ప్రారంభించుదము.

### నీరో

రోమా చక్రవర్తి నీరో క్రీ.శ. 54 నుండి 68 వరకు పరిపాలించాడు, నీరో కాలములో ప్రకటన గ్రంథము వ్రాయబడినదని చెప్పుచున్న చరిత్రకారులు ఆయన పరిపాలన చివరి దశలో వ్రాయబడినట్లు ఆరోపిస్తున్నారు. నీరో పరిపాలన ప్రారంభ సంవత్సరములలో సమర్థులైన మంత్రులు ఆయనతో పాటు పాలనలో గొప్ప ప్రభావము కలిగి ఉండేవారు. కాని కాలము గడచిన కొలది తన పరిపాలన నాటకీయముగా క్షీణించిపోయింది. క్రీ.శ. 64లో రోమా పట్టణములో అగ్ని ప్రమాదానికి క్రైస్తవులను నిందించిన వానిగా నీరో ప్రసిద్ధినొందాడు, మరియు ఈ నిందను ఆస్కారముగా చేసుకొని పెద్ద మొత్తములో రోమాలోని విశ్వాసులను హింసించాడు.

> క్రైస్తవులను బలిపశువులుగా ఉపయోగించడానికి నీరో చక్రవర్తి మొదటి శాతాబ్దము మధ్యలో ఈ హింసలను జరిగించాడు అగ్ని ప్రమాదము రోమా పట్టణములో జరిగింది, మరియు పట్టణము అభివృద్ధి కార్యక్రమాలకు నీరో పేరెన్నిక గలవాడు, కావున ఆ మంటలు భూమి ఉపరితలమును తీవ్రముగా తాకుటవలన మరియు కొంతమంది సైన్యము వచ్చి అనవసరముగా భవనములను తొలగించిరి, చాలామంది పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు బాగుగా జరుగుతున్నాయనుకున్నప్పుడు ఈ విధముగా జరుగుట చక్రవర్తి యొక్క తప్పిదమని భావించారు. అచ్చట ఆందోళనలు పైకిలేస్తున్నాయి. ఆయన ఈ నేరమును ఎవరో ఒకరిపైన నెట్టడానికి ప్రయత్నించి, క్రైస్తవులైన వారికి దానిని ఆపాదించాడు. మరియు దీని వెనుక కారణము తామే అని ఒప్పించడానికి, మరియు హేతువు రాబట్టడానికి అనేక విధములుగా క్రైస్తవులను బాధించారు.
>
> — డా. జేమ్స్ డి. స్మిత్ III

ప్రకటన గ్రంథము నీరో యొక్క పరిపాలన చివరి దశలో వ్రాయబడినదని వాదించుచున్న వారికి కనీసము మూడు ఆధారాలు ఉన్నాయి. మొట్టమొదటి ముఖ్య ఆధారమేదనగా, యోహాను ఎత్తి చూపిన ఏడుగురు రాజులు.

ప్రకటన 17లో, ఏడు తలలు మరియు పది కొమ్ములు గల ఒక ఎఱ్ఱని మృగమును గూర్చి యోహాను వివరించుచున్నాడు. మరియు 9-11 వచనములలో, ఏడు తలలు ఏడుగురు రాజులను సూచించుచున్నదని చెప్పుచున్నాడు. ఈ ఏడుగురు రాజులు రోమా చక్రవర్తులను చాలామంది అనువాదకులు ఏకీభవిస్తున్నారు. రోమా సామ్రాజ్యానికి జూలియస్ కైసరు మొదటి రాజని కొన్నిసార్లు లెక్కించబడినది. ఆయన తరువాత ఆగస్టు, తిబేరియా, కలిగుల, క్లాడియస్, నీరో మరియు గల్బా అనువారు వచ్చారు. నిజానికి రోమా 17:10లో, యోహాను దర్శనములను పొంది, ప్రకటన గ్రంథమును వ్రాసినప్పుడు రోమా సామ్రాజ్యపు ఆరవ రాజు అధికారములో ఉన్నట్లు మనము కనుగొనవచ్చు. యోహాను తన అంత్యకాల ప్రత్యక్షతలను నీరో పరిపాలన కాలములో వ్రాసియున్నాడని చాలామంది అనువాదకులు భావించుటకు ఈ అంశము నడిపించినది.

నీరో పరిపాలన కాలములోనే యోహాను దానిని వ్రాసాడని రెండవ బలమైనవాదన, యోహాను యూదుల దేవాలయమును గూర్చి ప్రస్తావించుట నుండి వచ్చుచున్నది. ప్రత్యేకముగా, యోహాను దేవాలయమును గూర్చి ప్రకటన 11లో ప్రస్తావించాడు, మరియు దానిని ఉద్దేశించి కొంతమంది పండితులు ప్రకటన గ్రంథము వ్రాయుచున్న సమయములో యూదుల దేవాలయము యెరూషలేములో ఇంకనూ నిలచేయున్నదని అనువదించెను. అయితే యెరూషలేములోని దేవాలయము క్రీ.శ. 70లో, నీరో పరిపాలన ముగిసిన రెండు సంవత్సరాల తరువాత నాశనము చేయబడినదని చరిత్ర చెప్పుచున్నది. కావున, ఒకవేళ ప్రకటన గ్రంథము వ్రాయుచున్న సమయానికి దేవాలయము నిలచియుండినట్లయితే, ప్రకటన గ్రంథము నీరో పరిపాలన కాలములోనే వ్రాయబడినట్లు కనబడుతుంది.

నీరో కాలములోనే వ్రాయబడినదని సూచించే మూడవ అంశము ఏదనగా, సంఘము శ్రమల గుండా వెళుతున్న సమయములో యోహాను వ్రాసాడు. యోహాను యొక్క పాఠకులు శ్రమలు గుండా వెళుతున్నారనే సత్యమును ప్రకటన గ్రంథము తరచూ తెలియజేస్తుంది. దీనిని మనము ప్రకటన 1:9, 2:9, 10, 13; 6:9 మరియు 20:4లో చూడవచ్చును. మరియు ముందుగా చెప్పినట్లుగా, క్రైస్తవులను హింసించుటయందు నీరో పేరొందియున్నాడు. ఈ విధముగా చేయుటకు ఆయన రోమా చక్రవర్తి మాత్రమే కాదు, గానీ ఒకవేళ తాను పెట్టిన హింసలు రోమా పరిసర ప్రాంతానికి వర్తింపజేసినా, గుర్తించుకొను విధముగా వారిలో మొదటివారు ఆయనే.

> **క్రీ.శ 54 నుండి 68 వరకు పరిపాలించిన రోమా చక్రవర్తి నీరో క్రూరమైన రాజుగా ప్రసిద్ధినొందాడు. అనేక విధములుగా ప్రజలను హింసించినవానిగా పేరొందినాడు. ఉదాహరణకు, తన సొంత కుటుంబ సభ్యులనే సంహరించాడు, మరియు క్రైస్తవులను బహుకఠినముగా హింసించిన రోమా చక్రవర్తులలో మొదటివాడు ఆయనే కావచ్చు.**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఆయన దీనిని ఏ విధముగా చేశాడు? రోమా పట్టణములో కొంతమంది క్రైస్తవులను తారు పూసి దీపమువలె కాల్చేవారని ప్రాచీన చరిత్రకారుడు టసిటస్ మనకు చెప్పుచున్నాడు. కొంతమంది క్రూర మృగములకు ఆహారముగా వేయబడేవారు మరియు కొంతమంది సిలువకు కొట్టబడేవారని చెప్పబడుచున్నది.
>
> — డా. బ్రాండన్ క్రో

నీరో పరిపాలన క్రింద హింసలు రోమా పట్టణము దాటి సామ్రాజ్యములోని ఇతర భాగాలకు వ్యాప్తి చెందినట్లు స్పష్టమైన చారిత్రక ఆధారాలు లేనప్పటికీ, ఈ సంభవము జరుగలేదని చెప్పలేము. కావున ఇదికూడా నీరో పరిపాలన కాలములోనే హింసలు కలిగాయని సమర్థించుచున్నది.

అయితే ఈ వాదము నీరో పరిపాలన కాలానికి అనుకూలముగా ఒకింత బలము చేకూర్చుచున్నప్పటికీ, అవి పూర్తిగా ఒప్పింపజేయుట లేదు. నిజానికి, వాటికి వ్యతిరేకముగా చాలా ఆటంకములు ఉన్నాయి.

మొదటిది, జూలియస్ సీజర్ నిజముగా చక్రవర్తి కాదు. ఆయన వెనుకవచ్చిన అగస్టస్ మాత్రమే ఆ బిరుదుకు తగినవాడు. కావున, ప్రకటన 17:9-11లో ప్రస్తావించబడిన ఏడుగురు రాజులలో మొదటివాడు జూలియస్ సీజర్ కాకపోవచ్చును.

రెండవది, మనము చూచినట్లు, ప్రకటన 11వ అధ్యాయములో దేవాలయమును గూర్చి ప్రస్తావించబడినది. అయితే ప్రకటన 11:1-2లో, దేవాలయము యొక్క బయట ఆవరణము అన్యుల నుండి కాపాడబడాలని యోహానుకు చెప్పబడినది. దీనికి తోడు, మత్తయి 24:1-2లో, యెరూషలేము దేవాలయము అన్యులచేత నాశనము చేయబడునని యేసు తానే అప్పటికి ప్రవచించియున్నాడు.  కావున, ప్రకటన 11వ అధ్యాయములో చెప్పబడిన దేవాలయము క్రీ.శ 70లో నాశనము చేయబడిన దేవాలయమును సూచించుచున్నది అని ఖచ్చితముగా చెప్పలేము.

మూడవది, నీరో యొక్క హింసలు చిన్న ఆసియా వరకు వ్యాపించే అవకాశము ఉండినప్పటికీ, అచ్చట వాస్తవముగా జరిగినట్లు చారిత్రక ఆధారాలు లేవు. అందువలన, క్రైస్తవులు హింసించబడినట్లు యోహాను ఇచ్చిన వివరణలు నేరుగా నీరోకు ఆపాదించలేము. ఇటువంటి సమస్యల వలన ప్రకటన గ్రంథము రచించిన కాలమును చాలామంది ఇవాంజెలికల్ పండితులు ప్రకటన గ్రంథము నీరో తరువాత కాలములో వ్రాయబడినదని సమర్థిస్తారు.

ఇప్పటివరకూ, నీరో కాలములో ఈ గ్రంథము వ్రాయబడినదనే వాదనను చూశాము, అయితే యోహాను ప్రకటన గ్రంథమును డొమేషియన్ చక్రవర్తి కాలములో వ్రాసాడు అనుటకు ఉన్న ఆధారాల వైపు తిరుగుదాము.

## డొమేషియన్

ప్రకటన గ్రంథము తరువాత కాలములో వ్రాయబడినదని సమర్ధించే పండితులు, అది రోమా చక్రవర్తియైన డొమేషియన్ కాలములో వ్రాయబడినదని సమర్ధిస్తారు, ఈయన క్రీ.శ. 81 నుండి 96 వరకు పరిపాలించాడు. ప్రకటన గ్రంథము ఈయన కాలములో వ్రాయబడినదని చెప్పుటకు కనీసము నాలుగు అంశాలు ఉన్నాయి.

మొదటిది, చాలామంది మొదటి శాతాబ్దపు సంఘ నాయకులు ఈ గ్రంథము ఆ సమయములోనే వ్రాయబడినదని సూచించారు. ఉదాహరణకు, ఆయన పనియైన ఎగెనెస్ట్ హెరసీస్ అనే గ్రంథము, 5వ పుస్తకము, 30వ అధ్యాయము 3వ భాగములో ఆది సంఘ నాయకుడు ఇరేనియస్, "డొమేషియన్ పరిపాలన చివరి దశలో" ప్రకటన గ్రంథము వ్రాయబడినదని పేర్కొన్నాడు. ఈ పాఠము ప్రారంభములో, ఇరేనియస్ పోలికార్పుకు శిష్యుడని మనము ప్రస్తావించాము అయితే పోలికార్ప్ యోహానుకు శిష్యుడైయున్నాడు. కావున, ఈ విషయములో ఆయనిచ్చు సాక్ష్యమును నమ్మడానికి ఒక మంచి కారణము ఉన్నది.

ఈ గ్రంథస్త కాలము, రెండవ శతాబ్దమునకు చెందిన కొంతమంది సంఘ నాయకుల సాక్ష్యముతో ఏకీభవించుచున్నది, వారెవరనగా అలెక్సందరు వాడైన క్లెమెంట్, డొమేషియన్ మరణము తరువాత యోహాను చెరలో నుండి విడిపించబడెనని ఈయన తెలియజేసెను.

డొమేషియన్ కాలములోనే వ్రాయబడినదని సమర్ధించుచున్న రెండవ కారణము, నీరో కాలములోనే వ్రాయబడినదని సమర్ధించు అనువాదికులు ఏడు రాజులను గూర్చి చేయు అదే సూచన. ప్రకటన 17:9-11లో చూచినట్లుగా, ఏడుగురు రాజులు, ఎఱ్ఱని మృగము కలిగియున్న ఏడు తలలు ఏడుగురు రాజులు అని యోహాను చెప్పుచున్నాడు. డొమేషియన్ కాలములో వ్రాయబడినదని వాదించుచున్నవారు ఏడుగురు రాజులు సంఘమును కఠినముగా హింసించారని వాదించుచున్నారు. కావున, రోమా చక్రవర్తులందరిని లెక్కించుటకు బదులు, ఒక ప్రత్యేకమైన రీతిలో సంఘమును హింసించిన చక్రవర్తులనే వారు లెక్కించుచున్నారు.

ఈ విధముగా లెక్కిస్తే, కాలిగుల మొదటి చక్రవర్తిగా చెప్పవచ్చు. ఆయన క్రీ.శ. 37 నుండి 41 వరకు పరిపాలించాడు. క్లాడియస్ రెండవ వాడు, క్రీ.శ. 41 నుండి 54 వరకు పరిపాలించాడు. నీరో మూడవవాడు, క్రీ.శ. 54 నుండి 68 వరకు పరిపాలించాడు. నీరో తరువాత, ముగ్గురు చిన్న చక్రవర్తులు మరుగు చేయబడ్డారు, ఏలయనగా గుర్తించదగిన విధముగా వారు సంఘమును హింసించలేదు. సంఘమును హింసించిన నాల్గవ చక్రవర్తి వెస్పాసియన్, క్రీ.శ. 69 నుండి 79 వరకు పరిపాలించాడు. అయిదవ వాడు టైటస్, క్రీ.శ. 79 నుండి 81 వరకు పరిపాలించాడు. ఆరవ వాడు డొమేషియన్, ఈయన పరిపాలన కాలములోనే ప్రకటన గ్రంథము వ్రాయబడినది, క్రీ.శ. 81 నుండి 96 వరకు పరిపాలించెను.

డొమేషియన్ పరిపాలనలో వ్రాయబడినదని సూచించే మూడవ కారణము ఏదనగా, క్రైస్తవులు పొందిన హింసలు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

డొమేషియస్ వెస్పాసియస్ యొక్క కుమారుడు మరియు టైటస్ నకు సహోదరుడు. ఇప్పుడు మీరు వెస్పాసియస్ మరియు టైటస్ గూర్చి తెలుసుకోవలసినదేమనగా, క్రీ.శ. 70లో యెరూషలేము నాశనమగుటకు, మరియు పూర్వముండిన యూదుల నాయకత్వమును, కఠోరమైన యూదుల సాంప్రదాయాలు, మసదా వరకూ వెళ్లి మసదాను ముట్టడించుటకు, యూదా జిలేతులను క్రీ.శ. 72లో నిర్మూలము చేసి, పేరుతో సహా తొలగించడానికి వ్యక్తిగతముగా, వారే బాధ్యులు. కావున, వారి కుటుంబమును గూర్చి కనీసము చెప్పబడుచున్నదేమనగా, వారు యూదులకు స్నేహపూర్వకుగా లేరు. కావున, యూదా మతములో నుండి వేరైన కొంతమందిని డొమేషియస్ చక్రవర్తి హింసించాడు అని చెప్పుకొనుటలో ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. ఈ హింసలు ఒక క్రమముగా కాకుండా, అప్పుడప్పుడు జరిగినట్లు కనిపిస్తుంది. ఇది సామ్రాజ్యమంతటా కాకుండా, ఎక్కువగా స్థానికముగా జరిగినట్లు కనిపిస్తుంది, కాని అవి చాలా దుర్మార్గమైనవి.

— డా. బెన్ వితరింగ్టన్ III

డొమేషియస్, ప్రతీ ఒక్కరిని వేదించాడు, మరియు కొంత కాలము తరువాత ప్రజలు ఆయనను అసహ్యించుకున్నారు, నిజానికి వారు తనకు అంకితము చేసిన వలయాకృత యుద్ధభూమి యొక్క శాశనాలు నుండి పేరును తొలగించారు మరియు నిజానికి వారు సామ్రాజ్యమంతా తిరిగి, తన పేరును తుడిచిపెట్టారు, ఏలయనగా తాను అత్యధికముగా అసహ్యించబడ్డాడు. అతడు ఎందుకు హింసించబడ్డాడు? అవును, తనకు వ్యతిరేకముగా ఎటువంటి తిరుగుబాటు చూచినా తాను అణచివేసేవాడు కాబట్టి.

— డా. బ్రాండన్ క్రో

క్రైస్తవులు హింసించబడుటకంటే, యూదులే ఎక్కువగా హింసించబడుట మనము బాగుగా ఎరుగుదుము, కానీ రెండు గుంపుల విషయములో కూడా ఇది క్రూరముగా జరిగించబడినది అనుటలో సందేహము లేదు మరియు దాని ఫలితముగా, చాలామంది అనగా ప్రకటన గ్రంథము మొదటి శతాబ్దము చివరిలో వ్రాయబడినదని భావించినవారు, నిజానికి ప్రకటన గ్రంథములో చెప్పబడిన మృగము లేదా క్రూరమృగము డొమేషియస్ గా భావిస్తారు. ఆయన, నీరో కంటే చాలా మూర్ఖుడు, చెప్పుకొనదగినంత దుష్టత్వము గలవాడు. స్త్రీలు మరియు జంతువుల పోరాటములు ఇష్టపడి చూడటము, మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దిర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కీటకాలను పట్టుకొని వాటిని సూదులతో మాటిమాటికి గుచ్చడము తన అలవాటు- తనను గమనించేవారు ఈ సంగతులను వ్రాసిపెట్టారు- మరియు తుదకు ఆయన చంపబడ్డాడు, తన మునుపటి దాసుడు ఇక ఎంత మాత్రము సహించలేక సందుచూచి, వెనుకనుండి వచ్చి ఆయనను హత్య చేశాడు. ఆ విధముగా రాజరికపు క్రూరత్వానికి తాను ఒక చక్కని చిహ్నముగా ఉన్నాడు.
>
> — డా. జేమ్స్ డి. స్మిత్ III

అనేకమంది చరిత్రకారుల ప్రకారము, రోమా నగరానికి వెలుపల డొమేషియన్ తన ముందువచ్చిన చక్రవర్తులందరి కంటే సంఘమును చాలా కఠినముగా హింసించాడు. ఉదాహరణకు, క్రీ.శ. 96లో రోమావాడైన క్లెమెంట్ కొరింథీ సంఘానికి వ్రాసిన పత్రికలో, అకస్మాత్తుగా మరియు పదే పదే వారిపైకి వచ్చిన వైపరిత్యాలు, ఆపదలను గూర్చి ప్రస్తావించాడు. ఈ “వైపరిత్యాలు మరియు ఆపదలు” డొమేషియన్ పరిపాలనలో ఒక ప్రణాళిక ప్రకారముగా క్రైస్తవులను హింసించుటను సూచించుచున్నది. క్రీస్తు రాకడను గూర్చి భయపడుతూ ఉన్నట్లు తెలియజేసాడు. రోమా ప్రభుత్వ ఉన్నతాధికారి, మరియు తన సొంత సోదరుడైన ఫ్లావియస్ క్లెమెన్స్, ఒక క్రైస్తవుడైనందున తనను ఉరి తీయించారని కూడా ఆయన తెలియజేసాడు.

డొమేషియన్ పరిపాలన కాలాన్ని సమర్థించే నాల్గవ కారణము, చక్రవర్తి ఆరాధనను డొమేషియన్ కోరుకున్నాడు.

> డొమేషియస్ కాలములో మనకు తెలుస్తున్న సంగతి ఏమనగా చక్రవర్తిని పూజించాలనే సాంప్రదాయము అభివృద్ధి చెందుట. చక్రవర్తిని పూజించుట అనేది ఆగస్టస్ చక్రవర్తిగా ఉన్న దినముల నుండి ప్రారంభమైనట్లు చూడవచ్చు. అయితే, డొమేషియస్ కాలానికి వచ్చేటప్పటికీ, ఆయన ఈ విధముగా చెప్పుచున్నాడు, “నేను బ్రతికియుండగనే మీరు నన్ను పూజించాలి.” ఆగస్టస్ విషయములో, తన మరణము తరువాత దైవత్వముగల మానవునిగా పూజించబడ్డాడు. కానీ, నీవు క్రీ.శ. మొదటి శతాబ్దం చివరికి వచ్చేసరికి వారు డొమేషియస్ లాంటి బ్రతికియున్న చక్రవర్తులను, పూజించారు లేదా పూజించుమని చెప్పుచున్నారు. “‘డియోస్ ఎట్ డొమినస్ నొస్టర్’ అనగా మన ప్రభువు, మన దేవుడు అని భావించి నన్ను పూజించండి” అని చెప్పుకొంటూ తిరిగెడివాడు. అటువంటి మాటలే యేసును గూర్చి తోమా “నా ప్రభువా, నా దేవా” అని యోహాను సువార్త చివరిలో ఉపయోగించుట జరిగినది. మరియు ప్రకటన గ్రంథములో యేసును గూర్చి కూడా అటువంటి మాటలే తరచుగా ఉపయోగించబడ్డాయి. కావున, ప్రకటన గ్రంథము యొక్క సందర్భము చక్రవర్తిని ఆరాధించుట అధికమౌతున్న కాలము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**మరియు తదనుగుణంగా ఆయా సంఘాలు స్థాపించబడిన చిన్న ఆసియాలో క్రైస్తవులు హింసించబడిన కాలముగా కనబడుచున్నది.**

**— డా. బెన్ విథరింగ్టన్ III**

చక్రవర్తిని పూజించుట అనే అంశము ప్రకటన గ్రంథము యొక్క చాలా భాగాలలో కనబడుతుంది. ఉదాహరణకు, ప్రకటన గ్రంథము 17:9-11లో ఏడుగురు రాజులను సూచించు క్రూరమృగము, ప్రకటన 13, 14 మరియు 16 అధ్యాయాలలో కూడా ప్రజలు తనను పూజించాలని ఆశించుచున్నది. రోమా చక్రవర్తి తనను ఆరాధించుమని క్రైస్తవులను ఒత్తిడి చేయుచున్న కాలములో ప్రకటన గ్రంథమ వ్రాయబడినదని ఈ సందర్భము సూచించుచున్నది.

ప్రజలు తనను పూజించుమని నీరో ఒత్తిడి చేసినట్లు ఎక్కడా ఆధారాలు లేవు. కానీ డొమేషియన్ స్పష్టముగా చేశాడు. “దేవుడు మరియు ప్రభువు” అని తాను చెప్పిన మాటను గుర్తించుటకు నిరాకరించినప్పుడు క్రైస్తవులు అతని కోపమును చవిచూచేవారు. డొమేషియన్ తాని వ్రాసిన ఉత్తరాలలో “మన ప్రభువు, దేవుడు ఆజ్ఞాపించుచున్నాడు” అనే వాక్యముతో ప్రారంభించి వ్రాసుండేవాడు, మరియు తన క్రిందనున్న వారందరూ తనను ఈ విధముగానే సంబోధించాలని కోరుకొనేవాడు. బంగారు, వెండితో చేసిన తన ప్రతిమలను రోమా దేవతల ఆలయాల్లో పెట్టించాడు.

అయితే, డొమేషియన్ పరిపాలన కాలములో ప్రకటన గ్రంథమును యోహాను వ్రాసాడని చెప్పబడుచున్న అభిప్రాయానికి కూడా కొన్ని బలహీనతలు ఉన్నాయి. ఉదాహరణకు, 17వ అధ్యాయములో చెప్పబడిన ఏడుగురు రాజులు సంఘమును హింసించినవారని యోహాను ఎన్నడూ చెప్పలేదు. మరియు క్రీ.శ. 70లో యెరూషలేములోని దేవాలయము నాశనమును గూర్చి తాను ఎచ్చటా ప్రస్తావించలేదు, అది డొమేషియన్ పరిపాలన సమయానికి ముందే నాశనము చేయబడినది.

ప్రకటన గ్రంథమును యోహాను ఎప్పుడు వ్రాసాడో ఖచ్చితముగా చెప్పలేము. అయితే ఇది డొమేషియన్ పరిపాలన కాలములోనే వ్రాయబడినదనే అభిప్రాయమును ఎక్కువమంది సమర్థించుచున్నట్లు కనబడుతుంది. ఈ కాలమును సమర్థించే అనువాదకులు ఈ గ్రంథము సుమారు క్రీ.శ. 95లో, అనగా డొమేషియన్ అవసానకాలమందు, మరియు యోహాను పత్మాసు ద్వీపము నుండి విడిపించబడడానికి కొంచెము ముందుగా వ్రాయబడినట్లు చెబుతారు.

ఈ పాఠములలో, ప్రకటన గ్రంథమును వ్రాసిన కాలమును గూర్చి మన అనువాదములలో పైన చెప్పబడిన ఏ ఒక్క దానిని కూడా సమర్థించుట లేదు. దానికి బదులు, ఇది మొదటి శతాబ్దములో రెండవ అర్థభాగములో వ్రాయబడినదనే సత్యమునందు అనగా, విశ్వాసులు వారి విశ్వాసమును బట్టి హింసించబడి, చక్రవర్తిని పూజించాలని ఒత్తిడి చేయబడిన కాలమున వ్రాయబడినదని దృష్టించుచున్నాము.

ప్రకటన గ్రంథము యొక్క రచయిత మరియు కాలమును గూర్చి ఇప్పటి వరకు మనము పరిశీలనచేసాము, దాని అసలు శ్రోతలను గూర్చి చర్చించుదాము.

## శ్రోతలు

ప్రకటన గ్రంథమును యోహాను స్పష్టముగా చిన్న ఆసియాలో ఉన్న ఏడు సంఘములకు వ్రాసియున్నాడు, ఇప్పుడు ఆ ప్రాంతము పశ్చిమ టర్కీలో ఉన్నది. ఈ సంఘములు ఎఫెసీ, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్, ఫిలదెల్ఫియ, మరియు లవొదికయ అనే పట్టణాలలో ఉన్నాయి. ప్రతీ సంఘము ప్రోత్సాహమును పొందుకున్నాయి మరియు అవసరమైనప్పుడు, పరిస్థితిని బట్టి గద్దింపును పొందుకున్నాయి.

> ప్రకటన గ్రంథము యొక్క ముఖ్య ఉద్దేశము, దాని ముఖ్య సందేశము ఏమనగా ఒకటి, క్రీస్తులో ఏడు సంఘముల యొక్క స్థానమును తెలియజేయుట. ఆయన శ్రమపడి, విజయము పొందినట్లు, అవి కూడా శ్రమపడి, విజయము పొందాలి. ఈ అంశము ఈ గ్రంథమంతటా వ్యాపించియున్నది. రెండవది, వారు తమ విశ్వాసమును మరియు నమ్మకమును దేవుని సార్వభౌమత్వము, క్రీస్తు సార్వభౌమత్వము మరియు ఆత్మ సార్వభౌమత్వము నందు ఉంచాలి. ఏలయనగా, క్రీస్తు మరణించి, తిరిగిలేచాడు, ఆయన ఇప్పుడు విజయమునొందిన నాయకుడు. ఆయన విజయము నొందిన సింహము. ఆయన విజయశీలుడు మరియు దుష్టుని జయించియున్నాడు. కావున ఆయన సార్వభౌముడు. దేవుడు, క్రీస్తు మరియు ఆత్మ అందరూ సార్వభౌములు, మరియు ఈ శ్రమల నడుమ, ఈ హింసల నడుమ మరియు తప్పుడుబోధల నడుమ వారు దేవుని సార్వభౌమత్వములో ఇప్పుడు వారు విశ్రాంతి పొందవచ్చును. వారు ఆయనయందు ఆధారపడాలి ఏలయనగా, వారు భయంకరమైన హింసలు, కఠినమైన శ్రమలు, కఠినమైన పరీక్షగుండా వెళుతున్నారు, మరియు వారు విగ్రహారాధన చేయుట, ఈలోక పద్ధతిలో భాగస్తులగుట చాలా సులువు, కానీ వాటికి బదులు వారు దేవుని సార్వభౌమ హస్తమునందు ఆధారపడాలి.
>
> — డా. బెంజమిన్ గ్లాడ్

ఈ పట్టణములో నివసించు క్రైస్తవులు, క్రైస్తవ విశ్వాసమునుండి తొలగిపోవునట్లు అన్ని విధములైన శోధనలు, ఒత్తిడులను ఎదుర్కొన్నారని చరిత్రకారులు మరియు ప్రకటన గ్రంథము కూడా వివరిస్తుంది. ప్రతి యుగములో ఉన్న క్రైస్తవులవలె, వారి విశ్వాసముతో రాజీపడుటకు ఒత్తిడిను అనుభవించారు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మన జీవితములో వచ్చు శ్రమలు మరియు కష్టములను ఎట్లు నిర్వహించాలో దానిని గూర్చి అనేకమైన అభ్యాసపూర్వకమైన సలహాలను క్రొత్త నిబంధన రచయితలు మనకు ఇచ్చారు. దీనిని మనము ప్రకటన గ్రంథములోని, జయించవలెనని ప్రోత్సహించబడుట, క్రీస్తుతో మీకు సంబంధము లేదు అని చెప్పుటకు ఒత్తిడి చేయబడునప్పుడు నమ్మకముగా ఉండాలి లేక మీ ఆర్థిక జీవితము లేదా క్రీస్తు యొక్క ప్రభుత్వమునకు సంబంధించి శారీరక అపవిత్రత విషయములో రాజీపడకుండా చూచుకొను విషయాలలో చూడవచ్చు. ప్రకటన గ్రంథములో మరియు నిజముగా క్రొత్త నిబంధన అంతటిలో కొన్నింటిని అనగా శ్రమలలో పాటించదగిన సహాయకములను చూడవచ్చును, అవేవనగా, మొదటిది, విశ్వాసులతో సహవాసము చేయుట, సహవాసములో ప్రాముఖ్యముగా ఆరాధించుట మాత్రమే కాదుగాని ప్రోత్సహించబడుట, మరియు ఆర్థికముగాఒకరికొకరు సహాయము చేసుకొనుట, దేవుని ప్రజలుగా సహవాసములో సమకూర్చబడుట అనే అంశములో భద్రత కలుగుతుంది. ప్రత్యేకముగా ప్రకటన గ్రంథములో కనబడుచున్న మరియొక విషమేమనగా, పాత నిబంధనలోని కీర్తనలవలె, యేసు స్వరమెత్తి పాడిన కీర్తనలలో మనము చూస్తున్నట్లు, సిలువ అనుభవము నుండి వచ్చిన 22వ కీర్తనవలె ఇవి విలాప కీర్తనలు మరియు ప్రకటన గ్రంథములో వారు పాడుచున్న కీర్తనలలో యెందాక”? అని ఎలుగెత్తి కేకలు వేయుట చూడవచ్చు. ఓ ప్రభువా, యెందాక హతసాక్ష్యులు శ్రమపడాలి? ఎప్పుడు నీవు వచ్చి, నీ ప్రజలకు విమోచన కలుగజేయుదువు? విలాపము నిజముగా ఒక విధముగా న్యాయము జరిగించుట గూర్చియైయున్నది మరియు దేవుడు న్యాయవంతుడు గనుక న్యాయము దేవుని గుణలక్షణము మీద ఆధారపడి ఉంది. మనము అన్యాయపు పరిస్థితులను ప్రశ్నిస్తాము మరియు ఆయన విమోచన, ఆయన రక్షణ కొరకై ఎదురుచూచెదము. కావున, విశ్వాసుల యొక్క సహవాసము మరియు విలాపము వ్యక్తీకరణ రెండునూ చాలా, చాలా ప్రాముఖ్యమైన మూలాంశాలుగా, పాటించదగిన మూలాంశాలుగా, దేవుని ప్రజలుగా వారు పొందుచున్న శ్రమలు, కష్టాలు మరియు శోధనలను ఎదుర్కొనడానికి ఉన్నట్లు నేను చూస్తున్నాను.

— డా. గ్రెగ్ పెర్రీ

చిన్న ఆసియాలో ఉన్న సంఘములు వారియొక్క నమ్మకాలు మరియు ఆచరణలు విషయములో రాజీపడే విధముగా అనేకమైన ఒత్తిడులను ఎదుర్కొన్నారు. అయితే మన ఉపయోగము కొరకు ఈ పాఠములో వారి పరిస్థితులను తెలియజేయు నాలుగు రకములైన సమస్యలను మనము దృష్టించుదము.

## వర్తక సంఘాలు

మొదటిది, అన్యదేవతా వర్తక సంఘాలు అన్యదేవతలను పూజించుమని క్రైస్తవులను ఒత్తిడి చేసెడివారు. మొదటి శతాబ్దములో, అన్యదేవతా వర్తక సంఘాలు చైనా ఆసియా అంతటా ఉండేవారు. వీరు ఆర్థిక విషయాలను నడిపించే వ్యాపార, శ్రామిక వృత్తులకు చెందిన సమాజముల వారు. క్రైస్తవులతో సహా, అందరూ వారి యొక్క సమూహాలలో ఎక్కువ వ్యాపారము చేయాలని ఆశిస్తే తప్పనిసరిగా ఈ వర్తక సంఘాలతో చేరవలసియున్నది. ఈ సాంఘిక ఆచారము క్రీస్తును అనుసరించే వారికి చాలా క్లిష్టమైన సవాలుగా మారింది, ఏలయనగా ప్రతీ సంఘానికి ఒక మూల దేవత ఉండేది మరియు ఈ సంఘ సభ్యులు దేవతకు వారి భక్తిని కనబరచాలి. ఇటువంటి సంఘము వారి మూల దేవతను అనుసరించని క్రైస్తవులను, వారియొక్క సభ్యులతో వ్యాపార కార్యకలాపాలు చేయకుండా వెలివేసేవారు.

## యూదుల సమాజాలు

వారు రాజీపడే విధముగా వచ్చిన రెండవ ఒత్తిడి యూదుల వలన కలిగినది, అది చిన్న ఆసియా అంతయు మొదటి శతాబ్దములో వ్యాపించినది. రోమా సామ్రాజ్యములో చాలామట్టుకు, వారి స్వదేశములలో మాత్రమే వారియొక్క మతాలను అవలంభించాలి. ఈ చట్టానికి గుర్తించదగిన ఒక మినహాయింపు యూదా మతము. చిన్న ఆసియాలోని గుర్తింపు పొందిన ప్రముఖ పట్టణాలలో యూదుల సమాజ మందిరములు మత కార్యకలాపాలు జరిగిస్తూ ఉండేవి. ప్రారంభములో, క్రైస్తవత్వము యూదా మతములో ఒక భాగము అని రోమీయులు భావించేవారు వారు, దీని ఫలితముగా సామ్రాజ్యమంతటా క్రైస్తవ్యమును చట్టబద్ధంగా ఆచరించేవారు. కానీ, యూదులు క్రైస్తవ విశ్వాసుల నుండి తమ్మునుతాము వేరుచేసుకొనుట వలన, క్రైస్తవ మతము సామ్రాజ్యము యొక్క అనేక ప్రాంతాల్లో చట్టపరమైన హోదాను కోల్పోయింది, క్రైస్తవులు ప్రభుత్వము నుండి శిక్షించబడి, హింసించబడే ప్రమాదములోకి నెట్టివేయబడ్డారు. దాని ఫలితముగా, క్రైస్తవులు, క్రీస్తులో విశ్వాసమును కూడా విస్మరించి, యూదా మతములో స్థిరపడిపోయారు.

## రోమా ప్రభుత్వము

యదార్థమైన క్రైస్తవ విశ్వాసము విషయములో రాజీపడుటకు కలిగిన మూడవ ఒత్తిడి రోమా సామ్రాజ్యము నుండి కలిగినది, క్రైస్తవులు చక్రవర్తిని మరియు రోమా దేవతలను పూజించాలని ఒత్తిడి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చేయబడ్డారు. ఏలయనగా, యూదా సమాజము క్రైస్తవ సంఘమును తిరస్కరించింది, క్రైస్తవులు బహిరంగంగా రోమా దేవతలను పూజించాలని ప్రభుత్వము బలవంతము చేసినది. మరియు డొమేషియన్ కాలములో, ఇది ఇంకా తీవ్రరూపము దాల్చింది, చక్రవర్తి దేవునిగా పేర్కొనబడేవాడు. ఒకవేళ, క్రైస్తవులు ఈ విగ్రహారాధనలో పాలుపొందనట్లైతే, వారు నాస్తికులుగా దూషించబడేవారు- అది ఒక గొప్ప నేరముగా భావించబడేది, కొన్నిసార్లు దేశ బహిష్కరణ కూడా చేసెడివారు. తమ శారీరక భద్రతను కాపాడుకోవడానికి, చాలామంది క్రైస్తవులు ఈ అన్యదేవతారాధనలో పాల్గొనడానికి ఒత్తిడి చేయబడ్డారు.

## అవిధేయులైన క్రైస్తవులు

విచారించదగిన విషయమేదనగా, సంఘము వెలుపల నుండి కలుగుచున్న ఒత్తిడులకు తోడుగా, నాల్గవ ఒత్తిడి నిజముగా అవిధేయులైన క్రైస్తవుల నుండి కలిగినది. చిన్న ఆసియాలో ఉన్న సంఘములలో ఏర్పడిన సమస్యలను గూర్చి బైబిలు గ్రంథము ఎక్కువ వివరించుట లేదు. కానీ, ప్రకటన గ్రంథము 2, 3 అధ్యాయములలో వ్రాయబడిన పత్రికలలో క్రైస్తవ సమాజములోనే ప్రజల వలన కలిగిన అనేకమైన సమస్యలను పేర్కొనుచున్నాయి. ఉదాహరణకు, బిలాము యొక్క అపవిత్రమైన బోధలు ప్రకటన 2:14లో తెలియజేయబడ్డాయి. నికోలాయితులుగా పిలువబడే ఒక గుంపువారు ప్రకటన 2:6లో గద్దించబడ్డారు. మరియు యెజెబెలను ప్రవక్తి గూర్చి ప్రకటన 2:10లో ప్రస్తావించబడినది.

దీనికితోడు, వారి యొక్క తప్పుడు ఆచరణలలో పాలుపొందాలని అవిధేయులైన క్రైస్తవులు బలవంతము చేస్తున్నట్లు అగపడుతుంది. కానీ ఈ తప్పుడు గుంపులలో అవిధేయులైన క్రైస్తవులందరూ చేరలేదు. కొంతమంది వారి విశ్వాసమును విడిచిపెట్టి, తమ చుట్టూనున్న అన్యమతాలలో తిరిగి చేరిపోయారు. క్రీ.శ. 111 నుండి 113 వరకు పొంతియ మరియు బేతనియ ప్రాంతాలకు అధిపతిగానున్న ప్లీనై ద యంగర్ నుండి ఆసక్తికరమైన సంగతి ఒకటి వ్రాయబడినది.

రోమా చక్రవర్తియైన ట్రాజన్ కు ప్లీనై వ్రాసిన దానిని వినండి:

> సమాచారము అందించువాడు వారు క్రైస్తవులని పేరుపెట్టుచున్నాడు, కాని, తరువాత దానిని తిరస్కరించాడు, వారు ఆవిధముగా పిలువబడుచుండేవారు కనీ ఆ విధముగా పిలువబడుట లేదు . . . కొంతమంది ఇరువదియైదు సంవత్సరాల ముందువారు. వారందరూ ఒకప్పుడు నీ ప్రతిమను మరియు దేవతల విగ్రహములను పూజించిన వారు మరియు క్రీస్తును శపించిన వారు.

ప్రతీ యుగములోని క్రైస్తవులు క్రీస్తుకు తాము లోబడుటలో అనగా ఆలోచనలో, మాటలో మరియు క్రియలలో రాజీపడుటకు ఒత్తిడులను ఎదుర్కొన్నారు. ప్రపంచములోని అనేక ప్రాంతములలో క్రైస్తవ్యము ఇంకనూ చట్టబద్ధము కాని మతముగా ఉంది. నమ్మకమైన విశ్వాసులు రహస్యముగా కలుసుకుంటారు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఏలయనగా వారు బంధించబడవచ్చు లేదా చంపబడవచ్చు. అచ్చట మానసిక ఒత్తిడి కూడా ఉంటుంది. లౌకిక విద్వాంసులు, స్నేహితులు మరియు కుటుంబము క్రైస్తవ్యమును జ్ఞానములేని మతముగా శాస్త్రమునకు విరుద్ధమైనదిగా అపహాస్యము చేయుచున్నారు. వ్యాపారములో లాభము పొందడానికి లేదా సమాజములో అన్యాయమైన ప్రవర్తనను నివారించేందుకు, అచ్చట మన ప్రవర్తన విషయములో, నమ్మకము విషయములో రాజీపడునట్లు చేసే ఒత్తిడి ఉంది. మరియు ప్రకటన గ్రంథము ఇటువంటి పరిస్థితులను తెలియజేయుచున్నది. దాని సందేశమేమనగా, యేసు రాజైయున్నాడు, మరియు సమస్తమును సరిచేయుటకు తుదకు ఆయన తిరిగిరానైయున్నాడు. మరియు ఆయన వచ్చునప్పుడు, ఆయనపట్ల నమ్మకముగా ఉన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రతిఫలమిచ్చును.

ప్రకటన గ్రంథము యొక్క చారిత్రక అంశాలను మనస్సులో పెట్టుకొని, ఈ అవగాహనతో మనము వేదాంత సంబంధమైన నేపథ్యమును పరిశీలించెదము.

## వేదాంత విషయాలు

విశాలముగా చెప్పాలంటే, బైబిల్ గ్రంథములోని దీనికి ముందు వ్రాయబడిన గ్రంథముల వేదాంతమునే ప్రకటన గ్రంథము స్థిరపరచుచున్నది. ముందున్న బైబిలు వ్రాతలపైన యోహాను విస్తృతముగా ఆధారపడియున్నాడు మరియు తన పాఠకులు వాటిని ఎరగాలని ఉద్దేశించాడు.

ప్రకటన గ్రంథము యొక్క వేదాంత నేపథ్యమును అనేక విధములుగా వివరించవచ్చును. అయితే, ఈ పాఠములలో ప్రాముఖ్యమైన మూడు అంశములను మనము దృష్టించుదము; మొదటిది, రాకడ శాస్త్రము లేదా “కడపటి దినములు”ను గూర్చి లేఖన ఉపదేశములు; రెండవది, నిబంధనను గూర్చిన అంశము; మరియు మూడవది, బైబిల్ ప్రవక్తల యొక్క పాత్ర. మొట్టమొదటిగా, రాకడ శాస్త్రమును గూర్చి చూచెదము.

### రాకడ శాస్త్రము

యోహాను దినములలో, ఆది సంఘము గొప్ప ఆందోళనను అనుభవిస్తుంది ఏలయనగా, తన పనిని ముగించడానికి యేసు తిరిగిరాలేదు. ఆయన భూమిమీద పరిచర్య చేసిన సమయములో, యేసు భూమిమీద దేవుని రాజ్యము చివరి దశలను స్థాపించుచు ప్రతి దేశమునకు రక్షణ తెచ్చారు. కానీ, యోహాను దీనిని వ్రాసిన కాలానికి, యేసు వెళ్లి అర్ధశతాబ్దము అయింది మరియు ఆయన అసలు తిరిగివస్తాడా అని కొంతమంది క్రైస్తవులు అనుమానించుట ప్రారంభించారు. కావున, యోహాను దీనిని వ్రాయడానికి కారణము యేసు తన రాజ్యమును నిర్మించుటయందు శ్రమపడి పనిచేయుచున్నాడని మరియు ఆయనను గూర్చి బైబిల్ గ్రంథము

చేయుచున్న ప్రతి వాగ్దానమును తన రాకడలో తాను తప్పక నెరవేరుస్తాడని తన పాఠకులకు నిశ్చయత నిచ్చుట. మరొక మాటలో, బైబిలు ప్రకారమైన రాకడ శాస్త్రము లేక ఎస్కటాలజిను గూర్చి యోహాను వ్రాయుచున్నాడు- అంత్యదినముల సంగతులను గూర్చిన బైబిలు బోధ.

రాకడ శాస్త్రము అనే మాటకు అర్థము "అంత్య కాలమును గూర్చిన అధ్యయనము లేదా అంత్య సంభవాలు గూర్చిన అధ్యయనము" ఎస్కాటోస్ అనే పదము క్రొత్త నిబంధన గ్రీకు పదము నుండి వచ్చినది, దాని అర్థము "అంతిమము." సాంప్రదాయముగా రాకడ శాస్త్రము అనే మాట ప్రాథమికముగా బైబిల్ గ్రంథము క్రీస్తు యొక్క రెండవరాకడను గూర్చి బోధించుటను సూచిస్తుంది. అయితే నేటి బైబిల్ పండితులు రాకడ శాస్త్రము అనే మాటను క్రీస్తు యొక్క మొదటి రాకడ నుండి రెండవ రాకడ వరకూ ఉండే కాలమునంతటినీ కలుపుకొనే ఒక అంత్యకాలమును గూర్చి అధ్యయనము చేయడానికి ఉపయోగించుచున్నారు. రాకడ శాస్త్రమును గూర్చిన విస్తృతమైన అభిప్రాయము, హెబ్రీ 1:2 మరియు 1 పేతురు 1:20 నూతన నిబంధన కాలమంతా అంత్యదినములు లేదా చివరి దినములు అనే విషయమును రూఢిపరచుటను సమర్థిస్తుంది.

> **కొంతమంది వేదాంత పండితులు క్రీస్తు మొదటి రాకడ నుండి రెండవ రాకడ వరకు ఉండే కాలమును అంత్యదినములుగా సూచిస్తున్నారు. వారు ఈ కాలమంతటిని అంత్యదినములుగా సూచిస్తున్నారు ఏలయనగా క్రీస్తు యొక్క మొదటి రాకడలో అంత్యకాలములను వేరుచేయుట మీకున్నది, అందువలన వేదాంత పండితులు కొన్నిసార్లు దీనిని అంత్యదినముల ప్రారంభము అని లేదా "ప్రారంభమైనది ఇంకను ముగించబడలేదు" అని చెప్పుదురు. క్రీస్తు యొక్క మొదటి రాకడలో సిలువయందు విజయము మరియు పునరుత్థానము నందు నిర్దోషత్వము కలదు, స్థాపించబడుచున్నవి నీకొరకు నిశ్చయముగా క్రయము చెల్లించబడినది లేక అంతిమ వాగ్దానములు నెరవేర్చబడుటకు. ఆ అంతిమ వాగ్దనములు ఇప్పటికి మన అనుభవములోనికి రాలేదు, కావున మనము మహిమపరచబడలేదు, కానీ క్రీస్తు రాకడ సమయములో సిలువలో తాను చేసిన ప్రాయశ్చిత్త కార్యము నెరవేర్చబడుతుంది. దాని ప్రతిఫలము నిస్సందేహమైనది. ఫలము నిశ్చయము. అంత్యఫలము వివదాస్పదమైనది, వెనుకకు తీసుకొనుటకు ఆస్కారమైనది లేదా దేవుని మనస్సులో స్పష్టముగా లేదు అని భావించుటకు వీలులేదు. దేవుని యొక్క ప్రత్యక్షపరచబడిన రాకథాస్ ప్రణాళికలో విశ్వాసులు అనుభవించుటకు కొన్ని విషయాలు అచ్చట ఉన్నాయి. కడపటి సంగతులు నెరవేర్చు క్రయధనము క్రీస్తు సిలువయందు విజయముపొందిన క్షణము నుండి నిశ్చయపరచబడినది మరియు ఆయన విజయము- ఆయన నిర్దోషత్వము మరియు ఆయన పునరుత్థానము దీనిని**

చేయుచున్నదని, నేను తప్పక చెప్పాలి. అందువలన, క్రీస్తు తన మొదటి రాకడ మరియు రెండవ రాకడలో రక్షణ కార్యములో వైరుధ్యమును వేదాంత పండితులు ఎత్తిచూపుటకు ఒక కారణమైయున్నది, లేదా ప్రాథమిక కారణమైయున్నది మరియు అంత్యదినములలో ఇవి మొత్తముగా జరుగుటను సూచించుచున్నది. మనము ఇప్పుడు చివరి క్షణాల్లో ఉన్నాము, క్రీస్తు యొక్క అంతిమ విజయము యొక్క కార్యము సిలువనందు సంపూర్ణము చేయబడినది.

— డా. రాబర్ట్ జి. లిస్టర్

క్రొత్త నిబంధన రచయితలు అంత్య దినములను ఏ విధముగా అవగాహన చేసుకున్నారో అర్థము చేసుకొనుటకు పాత నిబంధన బోధనలతో ప్రారంభించుట ఉపయోగకరము. మెస్సీయ లేదా క్రీస్తు అన్యుల పరిపాలనను అంతము చేసి, ఈ భూమి మీద దేవుని రాజ్యమును స్థాపిస్తాడని పాత నిబంధన ప్రవక్తలు ముందుగానే ప్రవచించారు.

దానియేలు 2:44లో ఈ విధముగా చదువుదము:

ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగములవరకు నిలుచును (దానియేలు 2:44).

ఈ వచనములో, భూమియందంతటా తిరుగుబాటుచేయు లోకరాజ్యములన్నిటిని, మరియు వాటి అధిపతులను దేవుని రాజ్యము నాశనము చేయునని దానియేలు బోధించుచున్నాడు. మరియు దానియేలు 7:13-14లో, ఈ రాజ్యము మెస్సీయగా లేదా క్రీస్తుగా చెప్పబడుచున్న మనుష్యకుమారుని ద్వారా కలుగుతుందని ప్రవక్త చెప్పుచున్నాడు.

దానియేలు గ్రంథములో ఉన్న ప్రవచన వాక్యభాగముల వంటివి, చరిత్రను రెండు గొప్ప యుగములుగా విభజించు విధముగా యూదా వేదాంత పండితులను నడిపించినవి, అవేవనగా, పాపము, శ్రమ మరియు మరణపు యుగము; మరియు దేవుడు తన శత్రువులను సమూలముగా నాశనము చేసి, తుదకు తన ప్రజలను ఆశీర్వదించు రాబోవు యుగము.

దానియేలు తరువాతి శతాబ్దములలో, ఇశ్రాయేలీయులు అన్య చక్రవర్తులు, మరియు విదేశీ అధిపతులతో తమ పోరాటమును కొనసాగిస్తూనే ఉన్నారు. మరియు ఈ యుగము ముగించబడి, రాబోవు

యుగము ప్రవేశపెట్టుటకు అత్యంత ఆశతో మెస్సీయ కొరకు యూదా వేదాంత పండితులు ఎదురుచూస్తూ ఉన్నారు.

> దేవుడు తన ప్రజలతో ప్రస్తుతానికి కలసి పనిచేయుచున్నాడని పాత నిబంధనలో స్పష్టముగా ఉన్నది, కానీ రారాజు మరియు మెస్సీయ వచ్చుట కొరకు, కడపటి యాజకుడు, కడపటి ప్రవక్త, కడపటి రాజు వచ్చుట కొరకు ఎదురుచూచే విధానముతోనే ఆయన దీనిని చేయుచున్నాడు.  పాత నిబంధన అంతయు ఆ ప్రత్యేకమైన వ్యక్తి కొరకు మరియు సంఘటన కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు. మనము క్రొత్త నిబంధనలోనికి వచ్చినప్పుడు, వారి జీవితకాలము ఎదుర్కొనుచున్నది నిజానికి పాత నిబంధనలో ఎదురుచూచిన దానియొక్క నెరవేర్పుగాయున్నది అని క్రొత్త నిబంధన గ్రంథకర్తలు ఆశ్చర్యపోయారు. మరియు అది కేవలము సంకుచితమైనది మాత్రమే కాదుగాని, క్రొత్త నిబంధనలో అది విస్తృతమైనదిగా ఉన్నది, వారు ప్రపంచ చరిత్రను వాస్తవముగా రెండు భాగములుగా దృష్టించుచున్నారు, అవి: ఒకటి ఎదురుచూచినది మరియు రెండవది నెరవేర్చబడినది.
>
> — డా. డేవిడ్ బి. గార్నర్

తన యొక్క బోధలో చరిత్ర యొక్క ఈ రెండు యుగములను గూర్చి ప్రాథమికముగా తరచు యేసు ప్రస్తావించేవారు. ఉదాహరణకు, మత్తయి 12:32, మార్కు 10:29-30 మరియు లూకా 20:34-35 వంటి లేఖన భాగాలలో ఆయన ఈ యుగమును గూర్చి రాబోవు యుగమును గూర్చి మాట్లాడెను. అయితే, ఈ రెండు యుగములను గూర్చి యేసు ఒక నూతన దృక్పథమును పరిచయము చేశాడు. ఒకవైపు, రాబోవు యుగమును భవిష్యత్తు యుగముగా విడువక చెబుతున్నాడు. కాని మరోవైపు, తను నివసించు దినములలోనే దేవుని రాజ్యము వచ్చియున్నదని కూడా ఆయన చెప్పియున్నాడు. మరొక మాటలో, ఈ రెండు యుగముల యొక్క చరిత్ర తన దినములలోనే ఒకదానితో ఒకటి కలసిపోయి ఉన్నట్లు ఆయన బోధించాడు. ప్రస్తుతమందున్న ఈ యుగము లేదా ఈ యుగము  ముగింపుకాక మునుపే రాబోవు యుగము ప్రారంభమైనది. యేసు చెప్పిన ప్రకారము, విశ్వాసులు ఇప్పటికే దేవుని రాజ్యములో జీవించుచున్నారు మరియు అనేకమైన దాని ఆశీర్వాదములు అనుభవించుచున్నారు.

మత్తయి 12:28లో యేసు చెప్పిన మాటలను వినండి:

> దేవుని ఆత్మవలన నేను దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది (మత్తయి 12:28).

దయ్యపు శక్తులపైన యేసు యొక్క విజయము, భూమి మీద దేవుని రాజ్యము యొక్క చివరి దశను ఆయన ప్రారంభించాడని లేదా ప్రవేశపెట్టాడని రుజువు చేయుచున్నది.

> అంత్య దినములు గూర్చి మాట్లాడే అనేకమైన లేఖన భాగాలు క్రొత్త నిబంధనలో ఉన్నాయి, మరియు వాస్తవముగా ఈ లేఖన భాగములన్నీ మొదటి శతాబ్దములో అంత్యదినములను గూర్చిన సందర్భముతో ప్రారంభమౌతాయి. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములు 2:17లో పేతురు యోవేలు యొక్క మాటలను ప్రస్తావించినప్పుడు, తాను ఈ విధముగా చెబుతున్నాడు, "అంత్య దినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను," ఆ సమయమందు పెంతెకొస్తు దినమున జరిగిన సంఘటనలను గూర్చి ఆయన మాట్లాడుచున్నాడు. కావున ఆధునిక క్రైస్తవులు మరచిపోయిన ఈ సంగతిని ఆది క్రైస్తవులు బాగుగ అర్థము చేసుకున్నారు, మరియు రాజ్యము కేవలము భవిష్యత్తునకు సంబంధించినది కాదు, అయితే రావలసిన రాజు ఇప్పటికే వచ్చియున్నందున భవిష్యత్తు చరిత్రలో కలసిపోయింది. మరియు ఆ కారణముచేత, క్రొత్త నిబంధనలో దానికి సంబంధించిన కొన్ని లేఖన భాగాలు నీవు కలిగియున్నావు, ఉదాహరణకు గలతీ 1:4 మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని; లేదా 1 కొరింథీ 2:9, 10లో పౌలు చెప్పినది, "దేవుడు తన్ను ప్రేమించు వారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు. . . మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచియున్నాడు." లేదా 2 కొరింథీ పత్రిక మరియు ఎఫెసీ 1వ అధ్యాయములో తరచూ వ్యాపార పత్రములలో క్రయధనము చెల్లించిన దాని కొరకు ఉపయోగించబడే పదజాలము కనబడుతుంది. పరిశుద్ధాత్మను పొందుట ద్వార మన భవిష్యత్తులో పొందబోవు వారసత్వము యొక్క మొదటి వాయిదాను పొందియున్నామని ఆయన చెప్పుచున్నాడు. భవిష్యత్తు లోకము యొక్క తొలిరుచి మనము పొందియున్నాము, ఏలయనగా మనము కేవలము భవిష్యత్తు పునరుత్థానము మరియు భవిష్యత్తు మెస్సీయ అయిన, ఇప్పటికే వచ్చియున్న, మరణము నుండి లేపబడిన రాజు కొరకు ఎదురుచూచుచున్నాము, అందువలన మనకు, తొలిరుచి ఇవ్వబడినది, మరియు మనము రాబోవు యుగమునకు చెందిన వారివలె జీవించాలి, పరలోకము ఏ విధముగా ఉండబోతుందో ఆ రుచిని లోకమునకు కలిగించడానికి ఈ ప్రస్తుత యుగములో రాబోవు యుగము కొరకు మనము జీవించాలి.
>
> — డా. క్రెగ్ ఎస్. కీనర్

క్రీస్తు భూలోకములో చేసిన పరిచర్య ద్వార, దేవుడు తన శత్రువుకు చివరి ఓటమిని మరియు తన ప్రజలైన వారికి కడవరి ఆశీర్వాదములను కలుగజేసాడు. ఆయన రాజ్యము ఈ దుష్ట కాలములోకి దూసుకొని పోవుచున్నది. అది దేవుని ప్రజలను విడిపించి, వారియొక్క భవిష్యత్తు ఆశీర్వాదములను నిశ్చయపరుస్తుంది. మనము ఇప్పుడు మత్తయి 12:28లో చదివినట్లుగా, ఈ విడుదల క్రీస్తు నివసించిన కాలమునుండే ప్రారంభమైనది. ఇదే అంశమును లూకా 16:16, 17:20-21 మరియు యోహాను 3:3వంటి లేఖన భాగాలలో మనము చూడవచ్చును. మత్తయి 13:24-30, 36:43 మరియు లూకా 19:11-27లో చూచినట్లుగా, ప్రస్తుత కాలమందు ఆయన రాజ్యము యెడతెగక వృద్ధిచెందుచున్నది. మరియు క్రీస్తు తిరిగివచ్చినప్పుడు, మత్తయి 16:27-28; 24:44-51, మరియు 25:31-46లో యేసు బోధించినట్లుగా, ఈ రాజ్యము భవిష్యత్తులో పరిపూర్ణము లేదా సమాప్తము చేయబడుతుంది.

రాకడ శాస్త్రమునకు సంబంధించి ఈ రెండు-యుగములు అనే అభిప్రాయము ప్రత్యేకముగా అపొస్తలుడైన పౌలు యొక్క రచనలలో రూఢిపరచబడుచున్నది. ఒకవైపున, పాపము మరియు మరణము కలిగియున్న ప్రస్తుత యుగమును ఆయన నిర్ధారించుచున్నాడు. ఉదాహరణకు, సాతానును గూర్చి "ఈ యుగ సంబంధమైన దేవత" అని 2 కొరింథీ 4:4లో తెలుపుచున్నాడు. మరియు అన్యులైన తర్కవాదులను గూర్చి "ఈలోక తర్కవాది" అని 1 కొరింథీ 1:20లో మాట్లాడుచున్నాడు. ఇదియునుగాక, మానవ జాతికి సంభవించు తీర్పు మరియు ఆశీర్వాదమును గల భవిష్యత్తు యుగమును సూచించుటకు పౌలు రాబోవు యుగము" అని వ్యక్తపరచాడు.  దీనిని మనము ఎఫెసీ 2:7, మరియు 1 తిమోతి 6:19 వంటి లేఖన భాగాలలో చూడవచ్చును. మరియు ఎఫెసీ 1:21లో రెండు యుగముల తారతమ్యమును ఆయన స్పష్టముగా కనబరచినాడు.

మరియొక వైపున, రాబోవు యుగము ఒక విధముగా వచ్చేయున్నదని పౌలు కూడా బోధించినాడు. ఉదాహరణకు, 1 కొరింథీ 10:6లో, యుగముల యొక్క నెరవేర్పు క్రీస్తులో సంభవించెనని ఆయన వ్రాసియున్నాడు. మరియు కొలస్సీ 1:13-14లో, విశ్వాసులు ఇప్పటికే క్రీస్తు రాజ్యములోనికి తీసుకురాబడ్డారని ఆయన చెప్పాడు.

యేసు మరియు పౌలు బోధించిన రాకడ శాస్త్ర తలంపులు కొన్నిసార్లు "ప్రారంభించబడిన రాకడశాస్త్రము" అని పిలువబడుచున్నది, ఏలయనగా రాబోవు యుగము ప్రారంభమైనది లేదా ప్రారంభించబడియున్నది, అయితే ఇది ఇంకనూ సంపూర్ణముగా రాలేదు. యేసు మొదటిగా వచ్చినప్పుడు దేవుని రాజ్యమును ప్రారంభించాడు అయితే ఈ యుగములో దానిని సంపూర్ణముగా చేయలేదు.  మరియు ఆ సమయము నుండి రెండు యుగముల పరిమాణము ఒకదాని ప్రక్కన ఒకటి ఉనికిలో ఉన్నవి. దాని ఫలితముగా, రాబోవు యుగము యొక్క కొంత ఆశీర్వాదమును విశ్వాసులు ఇప్పటికే అనుభవించుచున్నారు. అయితే యేసు తిరుగివచ్చినప్పుడు సమాప్తమయ్యే రాబోవు యుగము యొక్క అన్ని ఆశీర్వాదములు మనము ఇప్పుడు అనుభవించలేము.

యూదుల రాకడ శాస్త్రము ప్రకారము, మెస్సీయ ప్రస్తుతమున్న పాపము మరియు మరణపు యుగమును ముగింపునకు తెచ్చి, ఆయన రాబోవు యుగమును ప్రవేశింపజేస్తాడు. అయితే యేసు ఆ విధముగా చేయలేదు, మరియు ఈ సంగతి ఆయన నిజంగా మెస్సీయనేనా అని చాలామంది సందేహపడేట్లు చేసినది. దేవుని రాజ్యము దశలుగా వస్తుందని వివరించుటకు క్రొత్త నిబంధన గ్రంథకర్తలు చాలా కష్టపడి వ్రాయుటకు ఇది ఒక కారణము. అవును, ఈ మార్పు ఆశ్చర్యకరమైనది. కానీ, యేసు చేసిన శక్తివంతమైన అద్భుతాలు, మరియు సాక్ష్యాలు తాను సత్యము చెప్పుచున్నాడని రుజువు చేయుటకు సరిపోతాయి, మరియు అనుకొనని రీతిలో రాజ్యమును తీసుకువచ్చుటకు దేవుడు ఉద్దేశించుచున్నాడు. యేసు వచ్చినప్పుడు ఈ దుష్ట కాలము పూర్తిగా ముగించబడును మరియు రాబోవు యుగము దాని సంపూర్ణతతో వచ్చును. అయితే అంతవరకు, రెండు యుగముల పరిమాణము ఒకదాని ప్రక్కన ఒకటి ఉనికిలో ఉండును.

అయితే ప్రకటన గ్రంథము వ్రాయుచున్నప్పుడు ఈ రాకడ శాస్త్రమునునకు సంబంధించిన ఈ అభిప్రాయమును యోహానును ఏ విధముగా ప్రభావితము చేసినది? వేదాంతమునకు సంబంధించిన ఈ ప్రత్యేకమైన అంశము ఆయనకు మరియు ఆయన శ్రోతలకు ఎందుకు ప్రాముఖ్యమైనది?

యోహాను ప్రకటన గ్రంథమును వ్రాయుచున్న సమయమందు, చిన్న ఆసియాలో ఉన్న సంఘములు ఉద్దేశపూర్వకముగానే పరస్పర విరుద్ధ విశ్వాసాలతో పోరాడుచున్నాయి. ఒకవైపున, దేవుడు చరిత్రమై ఆధిపత్యము వహిస్తున్నాడని మరియు ప్రస్తుత దుష్టకాలమును క్రీస్తు జయించియున్నాడని వారు నమ్ముచున్నారు. ఆయనయందు విశ్వాసముంచు వారందరినీ విడిపించుటకు ఆయన వస్తాడనే పాత నిబంధన నిరీక్షణను యేసు నెరవేర్చాడు.

కానీ మరొకవైపు, చిన్న ఆసియాలో ఉన్న సంఘములు, సమకాలీన లోకములో దుష్టత్వము ఎక్కువగా పనిచేయుచున్నదనే సత్యమును ఎరిగి దానితో వ్యవహరించాలి. దాని ఫలితముగా, వారు చాలా కఠినమైన ప్రశ్నలు ఎదుర్కొన్నారు: "రక్షణ క్రీస్తు నుండి కలిగినట్లైతే, క్రైస్తవులు పాపము చేయునట్లు లోకము ఇంకనూ వారిని ఎందుకు శోధించగలుగుచున్నది?" "క్రీస్తు పరిపాలించుచున్నట్లయితే ఈ హింసల నుండి ఆయన మనలను ఎందుకు విమోచించుట లేదు?" "ఏ విధముగా మరియు ఎప్పుడు ఈ శ్రమలు ముగించబడతాయి?" ఏదొక విధముగా ఈ ప్రశ్నలన్నీ రాకడ శాస్త్రానికి సంబంధించినవే. మరియు అవన్నీ ప్రకటన గ్రంథము సమాధానము ఇవ్వగల ఒక రకమైన ప్రశ్నలే.

కడవరి దినములను గూర్చి క్రొత్త నిబంధన యొక్క బాహ్యదృష్టి వలన కలుగు వేదాంత సంబంధమైన తొందరలను గూర్చి యోహాను స్పష్టముగా ఎరిగియున్నాడు. మరియు ప్రకటన గ్రంథమును వ్రాయుటలో ఒక లక్ష్యము ఏమనగా ఈ పరిస్థితిని క్రైస్తవులు ఎదుర్కొనునట్లు చేయుట. తన గ్రంథమంతటిలో, ఈ తొందరలను రెండు విజయముల వెలుగులో దృష్టించాలని ఆయన తన పాఠకులను ప్రోత్సహించాడు. మొదటిగా, ప్రస్తుత యుగములో ఇప్పటికే తాను సాధించిన విజయమును లక్ష్యపెట్టులాగున ఆయన వారిని పిలచుచున్నాడు.

ఆయన మరణము, పునరుత్థానము మరియు ఆరోహణము ద్వార, ప్రతీ నిజ విశ్వాసి యొక్క అంతరంగ ఆత్మీయ రక్షణను క్రీస్తు భద్రపరుస్తున్నాడు. ప్రకటన 1:8 వంటి భాగాలలో ఈ ప్రారంభ విజయము కొనియాడబడినది, అచ్చట క్రీస్తు మరణము నుండి లేచియున్నాడని మరియు ఎన్నటికిని తిరిగి మరణించడని చెప్పబడినది, 5, 12వ అధ్యాయములలో కూడా ఉంది, అచ్చట మరణము, పునరుత్థానము ద్వారా క్రీస్తు అధికారము, శక్తి పొందుటను గూర్చి అనేక పర్యాయములు చెప్పబడుచున్నది.

యోహాను ఎత్తి చూపిన రెండవ విజయము, క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు సాధించబడే అంతిమ విజయము — ఆ విజయము దేవుని యొక్క శత్రువులను సంపూర్ణముగా నాశనము చేసి, సమస్త సృష్టిని నూతన పరుస్తుంది. ప్రకటన 1:7 మరియు 19 మరియు 22 అధ్యాయములన్నిటిలో ఈ అంతిమ విజయము దృష్టించబడినది.

పాత నిబంధనలో ముందుగా తెలుపబడినట్లు, పాపము, శ్రమ మరియు మరణము యొక్క అధికారమును యేసు క్రీస్తు నిజముగా ఓడించియున్నాడనే విషయము తన అసలైన శ్రోతలు గ్రహించాలని యోహాను కోరుకుంటున్నాడు. మరియు దీని ఆధారముగా, దేవుని తీర్పును, రక్షణను పరిపూర్ణము చేయుటకు యేసు తిరిగి వస్తాడని నమ్మునట్లు తన పాఠకులను యోహాను ప్రోత్సహిస్తునాడు.

> ఆశించని విధముగా దేవుని రాజ్యము ఆలస్యము చేయబడుట, అసలైన శ్రోతలలో అది ఎటువంటి ప్రభావమును కలుగజేసినదో, ప్రకటన గ్రంథపు అసలైన పాఠకులను గూర్చి మనము ఆలోచించవలసియున్నది. క్రీస్తు ఆరోహణమయ్యాడు. సువార్తలు దానిని గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాయి, అపొస్తలులు సాక్ష్యమిస్తున్నారు, మరియు సువార్తలలోను, అపొస్తలుడైన పౌలులో కూడా క్రీస్తు త్వరగా వస్తున్నాడని అర్థము చేసుకొనబడుచున్నది, అందువలన మొదటి శతాబ్దపు క్రైస్తవులు క్రీస్తే ప్రభువని బహిరంగముగా ఒప్పుకొనుచున్నారు మరియు హింసలు, శ్రమలు, సాధారణ కష్టములు, లేక ఆర్థిక హెచ్చుతగ్గులు, తొలగించబడుటను అనుభవించుట ప్రారంభించుచున్నారు, వారు యేసు తిరిగి వస్తానని చెప్పిన వాగ్దానము విఫలమైనదా? అని ఆశ్చర్యపోతున్నారు. ఇటువంటి పరిస్థితికి వారు ఈ విధముగా స్పందిస్తున్నారు: క్రీస్తు విజయము సాధించాడని ఎరిగి వారు విశ్వాసములో స్థిరముగా ఉండాలి, ప్రకటన గ్రంథము 4, 5 అధ్యాయముల నుండి దేవుడు సార్వభౌమత్వముతో విశ్వమంతటిని పరిపాలిస్తున్నాడని, దేవుడు సింహాసనము పై నుండి పరిపాలించుచున్నాడు, ఆయన నియంత్రించు సామర్థ్యము కలిగియుండుట మాత్రమే కాదు, ఆయన చిత్తము, ఆయన అనుమతి మరియు ఆయా విషయాలను నియంత్రించగల ఆయన క్రియా పూర్వక చిత్తమునకు వేరుగా ఏదీ జరుగదు. మొదటి శతాబ్దములో క్రైస్తవులు పొందుచున్న



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**శ్రమల వలన మరియు నిలకడమైన విశ్వాసము ద్వారా, పట్టుదలతో సాక్ష్యమిచ్చుట వలన విజయుడైన క్రీస్తునొద్దకు ప్రజలు ఆకర్షించబడతారు.**

రాకడ శాస్త్రమును గూర్చి ఇటువంటి అవగాహన కలిగియుండి, ప్రకటన గ్రంథము యొక్క వేదాంత నేపథ్యముకు చెందిన రెండవ దృక్పథము వైపు తిరుగుటకు మనము సిద్ధముగా ఉన్నాము, అదేదనగా: బైబిలానుసారమైన నిబంధన భావన.

## నిబంధన

"నిబంధన" అనే మాట ప్రకటన గ్రంథములో ఒకేఒక్కసారి కనిపించినప్పటికీ, పాత నిబంధనలో నిబంధన అనే తలంపు ఈ పుస్తకమును ఒక ప్రాముఖ్యమైన విధముగా రూపొందించినది. దేవుని ప్రజలు, దేవుని రాజ్యము విషయములో ప్రాధమికముగా ఉండవలసిన పద్ధతిని ఇది నిర్ణయించుచున్నది. వారి యొక్క భవిష్యత్ విమోచన, ఆశీర్వాదమును ఇది రూఢి చేయుచున్నది. మరియు వారు ఎదుర్కొనుచున్న ప్రతి కష్టమును అధిగమించుటకు వారిని పురికొల్పుచున్నది. ప్రకటన గ్రంథములో నిబంధన అనే తలంపు యొక్క పాత్రను గుర్తించుటలో మనము సహాయపడుటకు, ఈ భావన యెట్లు వృద్ధి చెందినదో పరిశీలన చేయుట ప్రయోజనకరమౌతుంది.

దేవుని యొక్క ప్రతీ నిబంధన ఒక ప్రత్యేకమైన లక్షణము కలిగి ఉండగా, అన్ని దైవిక నిబంధనలకు ఒక మూడు రకములైన పద్ధతులు ఉన్నాయి. మొదటిది, ప్రతీ నిబంధనలో దేవుడు తన ప్రజలపట్ల గొప్పదైన దయను కనబరుస్తాడు. రెండవది, ఆయన దయకు ప్రతిఫలముగా దేవుడు వారి నుండి విధేయతను కోరుతున్నాడు. మరియు మూడవదిగా, తన న్యాయబద్ధమైన తీర్పులు తీర్చుట ద్వారా దేవుడు తన రాజ్యమును స్థాపించుచున్నాడు. ప్రత్యేకముగా, విధేయత కలిగినవారు ఆశీర్వాదములను పొందుదురు మరియు అవిధేయులైన వారు శాపము పొందుదురు.

దావీదుతో చేసిన నిబంధనలో- 2 సమూయేలు 7:1-17, కీర్తనలు 89, 132లలో ప్రస్తావించినట్లు- ఆశీర్వాద ప్రవాహముగాను, మరియు తన ప్రజలకు తీర్పుతీర్చు విధముగా దేవుడు దావీదు రాజ్యమును స్థాపించియున్నాడు. దావీదు కుమారులు దేవునికి పన్ను చెల్లించు రాజులు, దేవుని యెదుట రాజ్యమునకు ప్రతినిధులుగా ఉన్నారు. మిగిలిన అన్ని నిబంధనలలో ఉన్న ప్రకారము, దేవుడు దయను చూపించియున్నాడు, విధేయత కోరుకున్నాడు మరియు తన ఆశీర్వాదమునకు లేదా శాపమునకు దావీదు కుటుంబీకులే కారణమని జ్ఞాపకము చేసియున్నాడు. అయితే, తరువాత ఇశ్రాయేలు చరిత్రలో, దావీదు సంతానము చాలా ఘోరముగా విఫలమైనందున ఇశ్రాయేలు దేశమంతయు దేవుని శాపము క్రింద చెరలోనికి వెళ్లిపోయారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అయితే చెరలో కూడా, కడవరి దినములలో నీతిమంతుడైన దావీదు కుమారుని ద్వారా దేవుడు తన నిబంధనను నూతన పరుస్తాడని ఇశ్రాయేలు ప్రవక్తల ద్వారా తెలియజేసియున్నాడు. ఈ నూతనపరచే విధానమును ఒక నూతన నిబంధనగా యిర్మీయా 31:31లో ప్రవక్తయైన యిర్మీయా సూచించుచున్నాడు.

క్రొత్త నిబంధన అనుసారముగా, ఈ క్రొత్త నిబంధనను నెరవేర్చే క్రీస్తు, దావీదు యొక్క గొప్ప కుమారునిగా యున్నాడు. ఈ భూమి మీదనున్న దేవుని రాజ్యమునకు యేసు క్రీస్తు రాజైయున్నాడు. మరియు రాజులకు రాజు లేదా చక్రవర్తి అయిన దేవుడు యేసుతోను మరియు సంఘముతోను నిబంధన చేసియున్నాడు. యేసులో, దేవుని యొక్క శ్రేష్ఠమైన దయ కనపరచబడినది. మన పక్షముగా సమస్త విధములైన ఆవశ్యకమైన విధేయతను క్రీస్తు, తనంతటతానే చూపించియున్నాడు. మన స్థానములో ఆయన మరణించినప్పుడు, నిబంధన మీరుట వలన వచ్చు నిత్య నాశనమును ఆయన శ్రమలయందు భరించియున్నాడు. దేవుని నిబంధన యొక్క నిత్యత్వపు ఆశీర్వాదమును తన ప్రజలకు ఇచ్చుటకు ఆయన మూడవ దినమున లేచియున్నాడు. మరియు నూతనపరచబడిన సృష్టిలో దేవుని కడపటి ఆశీర్వాదములను తన ప్రజలకు అనుగ్రహించుటకు ఆయన తిరిగి వస్తున్నాడు.

దేవుని నిబంధన ప్రజలలో ఎల్లప్పుడు నమ్మకస్తులైన వారు మరియు అపనమ్మకస్తులైనవారు ఉన్నారు. మరియు క్రీస్తు రాకడ వరకు ఇది జరుగవలసియున్నది. ఆదాము మరియు నోవహు కాలములో, ప్రపంచ జనాభాలో విశ్వాసులు మరియు అవిశ్వాసులు ఉన్నారు. అబ్రాహాము, మోషే మరియు దావీదు కాలములో కూడా దేవుని ప్రత్యేక జనాంగమైన వారి విషయములో కూడా అదే నిజమైయున్నది. మరియు క్రొత్త నిబంధన సంఘములలో కూడా విశ్వాసులు మరియు అవిశ్వాసుల మిశ్రమము ఉన్నది.

కొంతమంది క్రీస్తులో నిజమైన విశ్వాసపు రక్షణను కలిగియున్నారు, అయితే కొంతమంది కలిగిలేరు. కావున, చిన్న ఆసియాలో ఉన్న సంఘములకు యోహాను ప్రకటన గ్రంథమును వ్రాయుచున్నప్పుడు, తన అసలైన పాఠకులలలో కొంతమంది మాత్రమే నిజమైన విశ్వాసులని తాను ఎరిగియున్నాడు. వారి యొక్క విధేయతకు ఆశీర్వాదపు ప్రతిఫలము పొందాలని విశ్వాసులు దేవుని కొరకు ఎదురుచూస్తున్నారు. అయితే సంఘములలో ఇతరులు వారి యొక్క విధేయత విషయములో తిరుగుబాటు చేసినందున దేవుని యొక్క శాపము పొందుకొను ప్రమాదములో ఉన్నారు. ఇటువంటి పరిస్థితులకు ప్రత్యుత్తరముగా, దేవునితో నిబంధన చేసిన ప్రజల జీవన విధానమును యోహాను తన శ్రోతలకు గుర్తుచేస్తున్నాడు.

క్రీస్తు యొక్క మొదటి మరియు రెండవ రాకడలకు మధ్య పరీక్షా కాలములో మనము జీవించుచున్నాము, అప్పుడు మన హృదయము యొక్క పరిస్థితి బయలుపరచబడుచున్నది. క్రీస్తు తిరిగి వచ్చునప్పుడు, క్రీస్తునందు సంపూర్ణముగా నమ్మకముంచు వారు నిబంధన ఆశీర్వాదమును పొందుదురు. అయితే ఆ విధముగా చేయనివారు నిబంధనా శాపమును పొందుకుంటారు.

ప్రకటన 3:16లో లవొదికయ సంఘమునకు యేసు చెప్పిన మాటను వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> **నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నానోట నుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను (ప్రకటన 3:16).**

లవొదికయ సంఘములో కనీసము కొంతమందైనా క్రీస్తు సువార్త నుండి వెనుదిరిగిపోయే ప్రమాదములో ఉన్నారు. కావున వారు నమ్మకముగా ఉండుట లేదని, వారు దేవుని నిబంధన శాపమును అనుభవిస్తారని యోహాను వారిని హెచ్చరిస్తున్నాడు.

ఈ హెచ్చరికలన్నీ నిజముగా తన ప్రజల పట్ల దేవుడు విస్తృతపరచుచున్న ప్రేమయైయున్నది, ఏలయనగా అవి యోహాను యొక్క పాఠకులు పశ్చాత్తాపము నొందే అవకాశమునిస్తున్నాయి. నిజానికి ప్రకటన గ్రంథమంతటా దేవుని దయను మనము చూడవచ్చును. తన ప్రజలపట్ల కనబరచిన ప్రేమలో, మనకొరకు యేసు అర్పించబడుటలో, దేవుని రాజ్యములో మరియు క్రీస్తు యొక్క రెండవ రాకడ కొరకై మన నిరీక్షణలో ఆ విషయము బయలుపరచబడుచున్నది.  దేవుడు మనలను ఎంతగానో ప్రేమించి మన కొరకు శ్రమపడునట్లు తన కుమారుని పంపించాడు, మరియు ఆయన మరణము నుండి తిరిగి లేచాడు, గనుక ఆయన రాజ్యములో మనము నిరంతరము జీవించుదము. మరియు గొప్ప కష్టముల మధ్యలో కూడా మనము నమ్మకముగా ఉండునట్లు ఆయన దయ మనలను ప్రోత్సహపరచాలి.

రాకడ శాస్త్రము గూర్చి మరియు దైవిక నిబంధనను గూర్చిన అవగాహనను మనస్సులో ఉంచుకొని, ప్రకటన గ్రంథము యొక్క వేదాంత నేపథ్యములో మూడవ అభిప్రాయమువైపునకు తిరుగుటకు సిద్ధముగా ఉన్నాము.

## ప్రవక్తలు

మొదటిగా ప్రాచీన నిబంధన రాయబారులతో ప్రవక్తలను పోల్చిచూచుట ద్వారా; రెండవదిగా, వారి యొక్క ప్రవచన పూర్వకమైన పని నుండి కలుగు బలమైన ఫలితముల ద్వారా; మరియు మూడవదిగా, ప్రకటన గ్రంథములో అపొస్తలుడైన పౌలు ప్రవక్తగా నెరవేర్చిన పాత్రను దృష్టించుట ద్వారా ప్రవక్తల యొక్క పాత్రను మనము పరిగణించుదము. బైబిలు ప్రవక్తలు, నిబంధన రాయబారులుగా ఉండుటను దృష్టిస్తూ ప్రారంభించుదము.

### నిబంధన రాయబారులు

తన ప్రజలతో దేవుడు చేసిన నిబంధనలు ఒక విధముగా పురాతన కాలపు రాజ్య సంబంధమైన ఒప్పందాలకు సారూప్యముగా ఉన్నట్లు బైబిలు వివరించుటను ఇప్పటికే మనము చూచియున్నాము. కావున ఈ సందర్భములో దీనికి సంబంధించిన అపొస్తలుడైన యోహానువలె బైబిలు ప్రవక్తలు రాజ్యపు రాయబరులుగా లేదా దేవుని నిబంధన దూతలుగా పనిచేశారనే విషయమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పురాతన ప్రపంచములో, చక్రవర్తులు విస్తారమైన తమ సామ్రాజ్యములో వ్యక్తిగతముగా ప్రయాణించలేకపోయేవారు- కనీసము అప్పుడప్పుడైన వెళ్లేవారుకాదు. బదులుగా, ఈ పనిని వారి కొరకు చేయుటకు వారు రాయబారులను నియమించేవారు. సామంతరాజులను లేదా చక్రవర్తి యొక్క సేవకులును ఒప్పందపు షరతులు నెరవేర్చే విధముగా ప్రోత్సహించటము రాయబారుల బాధ్యత. ఈ నిబంధన నియమాలకు విధేయులుగా ఉంటె సామంతరాజులు ఎటువంటి బహుమానములు పొందుతారో, మరియు అవిధేయముగా ఉంటే ఎటువంటి శిక్ష పొందుతారో రాయబారులు సవివరముగా వారికి గుర్తు చేస్తుండేవారు.

చాలామట్టుకు ఈ విధముగానే, తన యొక్క నిబంధనకు రాయబారులుగా పనిచేయుటకు పాత నిబంధనలోను మరియు క్రొత్త నిబంధనలోను దేవుడు ప్రవక్తలను పంపించియున్నాడు. తన ప్రజలకు ప్రత్యేకమైన సందేశములను లేదా ప్రవచనములను పంపించుమని ఆయన వారిని ఆజ్ఞాపించాడు. ప్రజలు విధేయత కలిగి ఉన్నప్పుడు, వారు ఆ విధముగా విధేయతలో కొనసాగితే వారు పొందుకొనే ప్రతిఫలమును గూర్చి ప్రవక్తలు వారిని ప్రోత్సహిస్తునట్లు కనబడుతున్నారు. అయితే, ప్రజలు అవిధేయులుగా ఉన్నప్పుడు, వారు పశ్చాత్తాపపడి వారి మార్గములను మార్చుకొనకపోతే దేవుడు వారిపైకి తెచ్చు తీర్పును గూర్చి ప్రవక్తలు హెచ్చరిస్తూ ఉండేవారు.

> **ప్రవక్తలు ప్రాథమికంగా నిబంధన న్యాయవాదులు. తన ప్రజలకు వ్యతిరేకముగా యెహోవా వ్యాజ్యములను నిర్వర్తించుట వారి పని. చరిత్రయంతటిలో ఆయన ప్రజలు అవిధేయులుగా ఉన్నారు. దేవుని ప్రజలు అవిధేయులైనారని మరియు వారిపైకి శాపము వచ్చుచున్నదని ప్రవక్తలు ప్రకటించారు. అయితే, శాపములు తరువాత ఈ వ్యాజ్యము విచ్చిన్నము చేయబడిన చోట నిరీక్షణనిచ్చుట ఉన్నది, మరియు దీనిని నూతనపరచే అవకాశమును గూర్చి ప్రభువు తన ప్రవక్తల ద్వారా తెలిపెడివాడు, అది ఒక నూతన నిబంధన, ఒక నూతన మందిరము, లేదా శేషించిన వారు తిరిగివచ్చుట లేదా అటువంటి సంగతులు దానిలో ఉంటాయి.**
>
> — డా. మైల్స్ వాన్ పెల్ట్

ఈ పాఠములో మనము ముందుగా చెప్పుచున్నట్లు, “ప్రవచనము” అనగా భవిష్యత్తును గూర్చి ముందుగా చెప్పుట అని అనేకమంది ఆధునిక క్రైస్తవులు అభిప్రాయపడుతున్నారు. కానీ బైబిలు ప్రపంచములో, ప్రజలు నమ్మకత్వము కలిగి ఉండునట్లు వారిని ప్రోత్సహించుటకు దేవుడు ప్రవక్తల ద్వారా పంపించిన సందేశాలను “ప్రవచనముగా” అన్వయించవచ్చు. ప్రవక్తలు దేవుని యొక్క నిబంధన రాయబారులు. ఆయన ప్రజల యొక్క నిబంధన బాధ్యతలను మరియు వారి ప్రవర్తనను గూర్చిన పర్యవసానాలు వారికి జ్ఞాపకము చేస్తుండేవారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> బైబిలు ప్రవచనాలు ప్రాథమికముగా భవిష్యత్తును గూర్చి ముందుగా తెలుపుటయని చాలామంది ఆలోచిస్తుంటారు, కాని అది సరియైనది కాదు. భవిష్యత్తును గూర్చి ముందుగా చెప్పుట దానిలో ప్రాముఖ్యమైన భాగమే, కానీ ప్రాథమికముగా, బైబిలానుసారమైన ప్రవచనము ప్రజల యొక్క నైతిక స్వభావముపై ప్రవక్తకు ఉన్న శ్రద్ధను తెలియజేస్తుంది. మరియు అటువంటి సందర్భములో ముందుగా తెలియజేయుట కనబడుతుంది.  ఒకవేళ ఆ ప్రజలు దేవుని వైపునకు తిరిగితే, భవిష్యత్తు ఆశాజనకముగా ఉంటుంది. వారు ఆ విధముగా తిరుగకపోతే, భవిష్యత్తు నిరాశాజనకముగా ఉంటుంది. కావున ప్రజలను దేవుని పట్ల నమ్మకముగా జీవించుటకు పిలచుటయే బైబిలానుసారమైన ప్రవచనము యొక్క ఉద్దేశము.
>
> — డా. జాస్ ఆస్వాల్ట్

దేవుని ప్రజలు ఒక కార్యము చేయునట్లు పురికొల్పుట ప్రవచనము యొక్క ఉద్దేశము అయినప్పుడు, అది ఖచ్చితముగా, మార్పుచేయబడని భవిష్యత్ నిర్ణయముగా చూడబడకూడదు. బదులుగా, అది ఆశీర్వాదము లేదా శాపమును బయలుపరచునదిగా చూడబడాలి. ప్రవచనమునకు అనుకూలముగా ప్రజలు స్పందిస్తే వారు ఆశీర్వాదమును ఆశించవచ్చు. కానీ వారు పశ్చాత్తాపము పొందడానికి నిరాకరించి లేదా వారి విధేయతతో సంతృప్తి పడిపోతే, వారు శాపమును ఆశించవచ్చును.

యిర్మీయా 18:7-10లో, ప్రవచనము యొక్క స్వభావము మరియు ఉద్దేశము గూర్చి దేవుడు ఏమి చెప్పాడో వినండి:

> దాని పెల్లగింతుననియు, విరుగగొట్టుదు ననియు, నశింపజేయుదుననియు ఏదోయొక జనమును గూర్చి గాని రాజ్యమునుగూర్చి గాని నేను చెప్పి యుండగా ఏ జనమునుగూర్చి నేను చెప్పితినో ఆ జనము చెడుతనముచేయుట మానినయెడల నేను వారికి చేయ నుద్దేశించిన కీడునుగూర్చి సంతాపపడుదును.   మరియు కట్టెదననియు, నాటెదననియు ఒక జనమును గూర్చి గాని రాజ్యమునుగూర్చి గాని నేను చెప్పి యుండగా  ఆ జనము నా మాట వినకుండ నా దృష్టికి కీడుచేసినయెడల దానికి చేయదలచిన మేలునుగూర్చి నేను సంతాపపడుదును (యిర్మీయా 18:7-10).

రాబోవుచున్న నాశనము లేదా మేలు ప్రకటించుటయే ప్రవచనములని దేవుడు ఇచ్చుట వివరముగా తెలుపుచున్నాడు. ఆ ప్రవచనము నెరవేరు విధానమును దానిని పొందిన ప్రజలు ప్రభావితము చేయగలరు. ప్రజలు పశ్చాత్తాపము చెందితే, నాశనమును గూర్చిన ప్రకటనలు తిరిగి పరిగణించబడవచ్చును. మరియు

ప్రజలు పాపకరముగా జీవించుట ప్రారంభిస్తే ఆశీర్వాదమును గూర్చిన ప్రకటనలు కూడా పున: పరిశీలన చేయబడతాయి.

ఇది మొదట క్రొత్తదిగా అనిపిస్తుంది, కానీ ప్రవక్తలు నిబంధనకు రాయబారులు అనే విషయమును మనము బాగుగా అవగాహనా చేసికొనినప్పుడు ఇది సరియైనదిగా కనబడుతుంది. దేవుని నిబంధన తన ప్రజల నుండి విధేయతను కోరుతుంది మరియు వారి విధేయత లేదా అవిధేయతకు తగిన పర్యవసానములను తెస్తుంది.

> బైబిలానుసారమైన ప్రవచనమును భవిష్యత్తును ముందుగా చెప్పుట అని చాలామంది భావిస్తుంటారు, మరియు నిశ్చయముగా బైబిల్ ప్రవచనములో అది భాగమైయున్నది. కానీ సాంప్రదాయముగా, చాలామంది ప్రజలు ప్రవచనమును ముందుగా-చెప్పుట అనియు మరియు భవిష్యత్తును గూర్చి తెలుపుటయనియు మాట్లాడుతారు. భవిష్యత్తును గూర్చి చెప్పుట అనగా జరగబోవుదానిని గూర్చి చెప్పుట. ప్రవక్తలను గూర్చి చదువుచున్నప్పుడు ముందుగా-చెప్పుట అనునది చాలా ప్రాముఖ్యము ఏలయనగా వారు చెప్పునది చాలామట్టుకు స్వభావికముగా భవిష్యత్తును గూర్చి ముందుగా తెలియజేయుటలేదు. వారు, తమ ప్రజల యొక్క పాపమును ఎదురిస్తారు; దేవుని ధర్మశాస్త్రమును మితిమీరియున్నారని నేరము మోపుతున్నారు- పశ్చాత్తాప పడాలని వారిని తిరిగి పిలుస్తున్నారు-కావున దానిని మనము హెచ్చరిక అని పిలువవచ్చు. మరియు తెలియజేయబడిన అంశము రెండవ స్థానము కలిగియున్నదని నేను నమ్ముతున్నాను, బైబిలానుసారమైన ప్రవచనములో ఆమోసు, యెషయా, హోషేయ అనువారు వ్రాసిన గ్రంథాలవలె నిజముగా దేవుడు ఏమిచేయ ప్రయత్నిస్తున్నాడంటే, తనతో తిరిగి సరియైన సంబంధము కలిగియుండులాగున తన ప్రజలను ఆయన పిలుచుచున్నాడు. మరియు చాలామట్టుకు ముందుగా చెప్పబడిన ప్రవచనాలు సంభవించునవి; అవి షరతులతో కూడినవి. వారు పశ్చాత్తాపము నొందకపోతే వారి భవిష్యత్తు ఏవిధముగా ఉండబోతుందో దేవుడు వారికి చూపిస్తున్నాడు. మరియు నిజానికి, వారికి దేవుడు తీర్పుతీర్చుట చివరిగా చేయు కార్యము. కావున ఆయన వారిని హెచ్చరిస్తున్నాడు, మీరు పశ్చాత్తాపమునొందకపోతే ఏమి జరగబోతుందో ఇచ్చట ఉంది. అయితే వారు పశ్చాత్తాపము నొందినట్లైతే, మేలు ఏమనగా దేవుడు వారిపైకి తీర్పును తీసుకురాడు. లేక రక్షణ ప్రవచన విషయములో అయితే, మీరు నాయెడల విధేయతతో కొనసాగినట్లైతే లేదా మీరు నాయొద్దకు తిరిగివస్తే మీ భవిష్యత్తు ఏ విధముగా ఉంటుందో ఇచ్చట ఆయన చూపిస్తున్నాడు. కావున అది

అనుకూల లేదా ప్రతికూల ప్రేరేపణయైయున్నది. కావున, భవిష్యత్తును గూర్చి చెప్పుట, మరియు ముందుగానే చెప్పుటను కలిపి అవగాహన చేసుకొనుట చాలా ప్రాముఖ్యమని నేను భావిస్తున్నాను.

— డా. రాబర్ట్ చిష్లోం జు.

ఇప్పుడు, దేవుడు నిజముగా ఒక నిశ్చయమైన భవిష్యత్తును గూర్చిన ఛాయను ఇచ్చుటకు ఉద్దేశించుచున్నాడనే సంగతిని ఎత్తిచూపుట ప్రాముఖ్యము. మరికొన్ని సందర్భాలలో, తన ప్రజలు మార్పులేని తన ఉద్దేశములను అద్భుతమైన రీతిలో నెరవేర్చే పద్ధతులను తీసుకువచ్చుటకు ఆయన ఆసక్తి కలిగియున్నాడు. ఇటువంటి సందర్భాలలో, ప్రవక్తలు దేవుని యొక్క బలమైన ఉద్దేశములను విస్తృతముగా ప్రకటించారు.

దేవుడు తన బలమైన ఉద్దేశములను బయలుపరచుట ఒక మార్గము ఏదనగా తన ప్రవచనములకు నిశ్చయతను కలుగజేయడము. ఆయన బలమైన ఉద్దేశాలను, ప్రవచనాత్మకమైన గురుతులతో కూడిన కార్యములను లేక అద్భుత కార్యములను ఈ మాటలు తెలియజేయుచున్నవి. ఇటువంటి నిశ్చయతలు ప్రవచనములతో ఏకీభవించినప్పుడు, ప్రవచనము యొక్క ఫలితములో మార్పుచేయుట మనుష్యులకు కష్టమని అది సూచిస్తుంది.

కొన్నిసార్లు, ఆమోసు 4:2వంటి సందర్భాలలో ప్రవచనములు వాగ్దానముల ద్వార స్థిరపరచబడుట మనము చూడవచ్చు, అచ్చట దేవుడు తన పరిశుద్ధతతోడని ప్రమాణము చేస్తాడు; యిర్మీయా 49:13లో తన్నుతానే ప్రమాణము చేసుకుంటాడు; మరియు యెహెజ్కేలు 5:11లో, తాను జీవించిన ప్రకారము తీర్పు తీర్చబడుతుందని దేవుడు చెప్పియున్నాడు.

దేవుడు తన్నుతానే ప్రమాణముగా ఇచ్చుకొన్నప్పుడు, ప్రవచనము నెరవేర్పు మనుష్యుల ప్రతిస్పందన వలన ఆపుచేయబడు అవకాశమును ఆయన తొలగిస్తాడు. దేవుని యొక్క వాగ్దానాలు ముందుగా చెప్పబడిన దాని నెరవేర్పు యొక్క నిశ్చయత స్థాయి నుండి నిబంధన స్థాయికి ఎత్తబడుతుంది. నిశ్చయముగ దేవుడు అబద్ధమాడలేడు, తనపైన ప్రమాణము చేసిన దానిని ఆయన మార్చలేడు.

దేవుడు ఆయన ప్రవచనములను కొన్నిసార్లు నిశ్చయతలు మరియు వాగ్దానముల ద్వారా స్థిరపరుస్తాడనే సత్యము మనలను ఆదరించాలి, ఏలయనగా మన క్రైస్తవ విశ్వాసము బైబిలు ప్రవచనము నెరవేర్పునందు ఆధారపడియున్నది. చాలా ప్రాముఖ్యముగా, తన శత్రువులకు తీర్పుతీర్చుటకును మరియు తనను నమ్మి వెంబడించు వారికి బహుమానము ఇచ్చుటకును క్రీస్తు తిరిగివచ్చే దినము రాబోవుచున్నదని మనము నమ్ముచున్నాము. ఒకరోజున దేవుడు తన సృష్టిని పూర్వస్థితికి తెచ్చి, మన కన్నులలో ప్రతి బాష్పబిందువును తుడిచివేస్తాడని మనము నిరీక్షణ కలిగియున్నాము. ఈ ప్రవచనములు లేఖనమంతటిలో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తరచు స్థాపించబడియున్నవి, మరియు అవి తొలగించబడవని లేదా కుదించబడవని మనము ఎరుగుదుము. క్రీస్తు రాకడను గూర్చిన ఈ ప్రవచనములన్నీ ఒక దినమున వాస్తవమగును.

ప్రవక్తలు నిబంధనకు రాయబారులుగా ఉన్నారు అనే ప్రాథమిక అవగాహన మనస్సులో పెట్టుకొని, వారి ప్రవచనాత్మకమైన కార్యము యొక్క శక్తివంతమైన ఫలితమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## శక్తివంతమైన ఫలితాలు

మనము ఇప్పడే చూచినట్లు, ఆశీర్వాదపు వాగ్దానములు తన ప్రజలను ఎల్లప్పడు ఆశీర్వదించునట్లు వాటంతట అవే దేవునిని బలవంతము చేయలేవు. ఏదొక సందర్భములో వారు ఆయన నుండి తొలగిపోయినట్లయితే, తన ప్రజల యొక్క అవిధేయతను పరిష్కరించేందుకు దేవుడు తన ఆశీర్వాదపు వాగ్దానములను పున:పరిశీలిస్తాడు.

మరియు అదే ప్రకారముగా, తీర్పును గూర్చిన ప్రవచనాలు సాధారణముగా దేవుని ప్రజలుగా చెప్పకొనుచున్న వారికి హెచ్చరికలుగా ఉన్నట్లు చూస్తాము. ప్రజలు వారియొక్క పాపభరితమైన మార్గములను కొనసాగిస్తే దేవుడు ఏమి చేస్తాడో ప్రవచన పూర్వక హెచ్చరికలు వివరించుచున్నాయి. మరియు ఈ హెచ్చరికలు సమయానికి ముందుగానే ఇవ్వబడును ఏలయనగా దేవుడు కనికరము గలవాడు — తన ప్రజలకు పశ్చాత్తాపపడే అవకాశము ఇవ్వాలని మరియు వారి అవిధేయతవలన కలుగు పరిణామాలను నివారించాలని కోరుకుంటాడు. ఈ విధముగా తీర్పుతీర్చెడి హెచ్చరికలు చాలామట్టుకు తన ప్రజల పట్ల దేవుడు చూపించు దయకు కొనసాగింపుగా ఉన్నవి. నివారించలేని నాశనము వారిమీదికి వచ్చునట్లు ముందు హెచ్చరికలుగా అవి ఉద్దేశించబడలేదు, కానీ వారి మార్గములను మార్చుకొను విధముగా అవి వారిని పురిగొల్పుచున్నవి.

ప్రవచనము యొక్క శక్తివంతమైన ఫలితాలు, దానిని పొందిన వారి స్పందనను ప్రభావితము చేస్తుందని కనీసము ఐదు విధములుగా లేఖనాలు ప్రత్యక్షపరచుచున్నాయి. మొదటిది, కొన్నిసార్లు ఒక ప్రవచనపూర్వక హెచ్చరిక లేదా అవకాశమును దేవుడు కొట్టివేయును.

ఉదాహరణకు, యోవేలు 2:12-14లో యోవేలు ప్రవచనమును వినండి.

> "ఇప్పుడైనను" మీరు ఉపవాసముండి కన్నీరు విడుచుచు దుఃఖించుచు "మనఃపూర్వకముగా తిరిగి నాయొద్దకు రండి." ఇదే యెహోవా వాక్కు. వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయనతట్టు తిరుగుడి. మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములుగల వాడును,శాంతమూర్తియు అత్యంతకృపగలవాడునైయుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును. యెవడు చెప్పగలడు?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**ఒకవేళ ఆయన మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాపపడి మీ దేవుడైన యెహోవా వాకు తగిన నైవేద్యమును పానార్పణమును మీకు దీవెనగా అనుగ్రహించును (యోవేలు 2:12-14).**

దేవుని ప్రజలకు రాబోవు తీర్పును గూర్చి యోవేలు ప్రవచించినప్పటికీ, ఇంకా అచ్చట నిరీక్షణ ఉన్నదని తాను అర్థము చేసుకుంటున్నాడు. పరిపూర్ణ పశ్చాత్తాపము ప్రవచనము యొక్క నెరవేర్పును మార్చగలుగుతుంది.

రెండవది, ప్రవచించబడిన ఆశీర్వాదము లేదా శాపము ఆలస్యము చేయబడవచ్చు. ఉదాహరణకు, 2 రాజులు 20:1-7లో, రాజైన హిజ్కియా రోగముతో మరణిస్తాడని యెషయా ప్రవచించాడు. ఈ ప్రవచనమునకు ప్రత్యుత్తరముగా హిజ్కియా కన్నీరుకార్చు, తన నమ్మకమైన సేవను జ్ఞాపకము చేసుకొనుమని ప్రార్థించి దేవునిని అడిగెను. కావున, దేవుడు తన మరణమును 15 సంవత్సరములు ఆలస్యము చేసెను.

మూడవది, కొన్నిసార్లు తాను ప్రకటించిన ఆశీర్వాదము లేదా తీర్పును దేవుడు కుదించుతాడు. ఉదాహరణకు, 2 దినవృత్తాంతములు 12:5-12లో ప్రవక్తయైన షెమయా గూర్చి చెబుతుంది, ఐగుప్తు ఇశ్రాయేలును నాశనము చేయుటకు దేవుడు అనుమతించియున్నాడని ఆయన ప్రకటించెను. రెహబాము మరియు ఇశ్రాయేలు నాయకులూ దీనిని వినినప్పుడు, వారు తమ్మునుతాము తగ్గించుకున్నారు. అయితే, దేవుడు తన తీర్పును కుదించియున్నాడు. వారు ఐగుప్తు వలన నాశనము చేయబడుటకు బదులు, వారు కేవలము ఐగుప్తు వారికి బానిసలైరి.

నాల్గవది, కొన్నిసార్లు దేవుడు ప్రవచనము యొక్క నెరవేర్పును అధికము చేస్తాడు. ప్రవచన నెరవేర్పును అధికము చేయువాటిలో మిక్కిలి జ్ఞాపకముంచుకొను సందర్భము దానియేలు 9:1-27లో కనుగొనవచ్చు. ఈ సందర్భములో, దేవుడు తన ప్రజలను శపించి వాగ్దాన భూమి నుండి తోలివేసి 70 సంవత్సరములు చెరకు అప్పగించెను. అయితే, ఆ 70 సంవత్సరముల ముగింపులో వారింక వారి పాపమును గూర్చి పశ్చాత్తాపపడలేదు. కావున, దేవుడు వారి చెరను పొడిగించుట ద్వారా అధికము చేసెను.

మరియు ఐదవది, ముందుగానే చెప్పబడిన ప్రవచనములు మార్పులేకుండా కూడా నెరవేర్చబడతాయి. ఉదాహరణకు, దానియేలు 4:28, 33లో వ్రాయబడిన ప్రవక్తయైన దానియేలు ద్వారా భావము తెలియజేయబడిన ప్రవచన పూర్వకమైన కల నెరవేర్చబడుట. రాజైన నెబుకద్నెజరు తన ప్రజల యొద్దనుండి తోలివేయబడి పశువువలె గడ్డి మేస్తాడని తెలుపుస్తుంది. ఒక సంవత్సరము తరువాత దేవుని ప్రవచనము ప్రకారము ఈ కల నెరవేర్చబడుటను గూర్చి 30, 31 వచనములలో ఉంది. మరియు దేవుని మాటల ప్రకారము ముందుగా చెప్పనడినట్లే ప్రవచనము వెంటనే నెరవేరినది.

ఇప్పుడు బైబిలు ప్రవక్తలు యొక్క పాత్రను ప్రాచీన నిబంధన రాయబారులతో మనము పోల్చియున్నాము మరియు వారి పని యొక్క శక్తివంతమైన ప్రతిఫలములను చూచియున్నాము, అయితే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అపొస్తలుడైన యోహాను ఒక ప్రవక్తగా ఎటువంటి పాత్రను ప్రకటన గ్రంథములో పోషించాడో దాని వైపు మన దృష్టిని త్రిప్పుదము.

## అపొస్తలుడైన యోహాను

యోహాను ప్రకటన గ్రంథమును వ్రాసినప్పుడు, తాను దేవుని నిబంధన రాయబారిగా ఉన్నాడని మరియు ఆది సంఘము తప్పిపోకుండా నమ్మకముగా ఉండునట్లు ప్రోత్సహించుటయే తన లక్ష్యమని మనము సులువుగా గమనించవచ్చును. బైబిలు ప్రకారమైన నిబంధనలు కలిగియున్న ప్రాథమిక అంశాలను చిన్న ఆసియాలో ఉన్న సంఘములు పాటించాలని యోహానుకు యెడతెగక జ్ఞాపకము చేస్తున్నాడు. దేవుని దయను గూర్చి ఆయన వారికి జ్ఞాపకము చేస్తున్నాడు. లోబడే ఆవశ్యకతను ఆయన నొక్కి చెబుతున్నాడు. మరియు నమ్మకముగా ఉండువ వలన ఆశీర్వాదములు, నమ్మకత్వము లేకుండుట వలన శాపములు పర్యవసానముగా వస్తాయని తాను నొక్కి చెబుతున్నాడు.

ఈ లక్షణములు ఈ గ్రంథమంతటా అనేక విధములుగా అగుపడతాయి. కానీ ప్రకటన గ్రంథము 2, 3 అధ్యాయములలో ఏడు సంఘాలకు వ్రాసిన పత్రికలలో ఆ సంగతులు స్పష్టముగా తెలియజేయబడినవి. యేసుక్రీస్తు యొక్క గొప్పతనమును మరియు కనికరమును స్థిరపరస్తూ ప్రతి పత్రిక ప్రారంభించబడుచున్నది. అటు తరువాత లోబడే ఆవశ్యకత తెలుపుతూ, ఆశీర్వాదము లేదా శాపము యొక్క హెచ్చరికల వైపు దృష్టిని ఆకర్షించుచున్నది.

ఒక ఉదాహరణగా, ప్రకటన 2:1-7లో ఎఫెసీ సంఘమునకు వ్రాసిన పత్రికను పరిగణించండి. ప్రకటన 2:1లో దేవుని దయాళుత్వమును గూర్చి తెలుపుతూ ఈ విధముగా ప్రారంభమౌతుంది:

> **ఎఫెసులో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని యేడు దీపస్తంభములమధ్య సంచరించువాడు చెప్పు సంగతులేవనగా (ప్రకటన 2:1).**

ప్రకటన 2:1లో, యేసు ద్వీపస్తంభముల మధ్య సంచరించుచున్నాడు అనే సత్యములో ఆయన దయాళుత్వము కనబడుతుంది, ఈ పత్రిక వ్రాయబడిన సంఘములను అది సూచించుచున్నది. ఆయన వాటిని విడిచిపెట్టలేదు, కాని ఎల్లప్పుడు వాటితో ఉన్నారు.

ఎఫెసీ సంఘమునకు వ్రాయబడిన పత్రికలో ఇంకనూ మనుష్యుని యొక్క విధేయత ఆవశ్యకమైనదని మనము కనుగొంటాము. ఉదాహరణకు, 2-4 వచనములలో, దాని యొక్క పని మరియు సహనము విషయమై ఎఫెసీ సంఘమును యేసు కొనియాడుతున్నాడు, కాని దాని మొదటి ప్రేమను కోల్పోయిన విషయమును విమర్శిస్తున్నాడు. నికోలాయితుల క్రియలను ఎఫెసీ సంఘము ద్వేషించుటను ఆయన కూడా అంగీకరిస్తున్నాడు.

అటు తరువాత, ఎఫెసీ సంఘమునకు వ్రాసిన పత్రిక నిబంధన పర్యావసానముల వైపు మరలుతుంది. అవిధేయత వలన కలిగిన శాపములను 5వ వచనములో చూడవచ్చును, వారు పశ్చాత్తాపము చెందకపోతే మరియు మొదటి ప్రేమను సంపాదించుకోలేకపోతే, సంఘము యొక్క దీప స్తంభమును తొలగిస్తానని యేసు హెచ్చరిస్తున్నాడు. మరియు విధేయత వలన కలుగు ఆశీర్వాదమును 7వ వచనములో చూడవచ్చును, విధేయతతో తనను అనుసరించు వారికి జీవ వృక్షఫలములను భుజించుటకు యేసు అవకాశమునిస్తున్నారు.

> ఈ ప్రశ్న కొన్నిసార్లు ఎగసి పడుతుంది, మనము ఏదైనా కార్యము చేయుట వలన దేవుని ఆశీర్వాదము వచ్చినట్లయితే, మన రక్షణ ఏ విధము చేతనైనా మన మంచికార్యముల వలన కలుగుచున్నదా? రక్షణ కార్యము అనుకూలమైన ప్రతిఫలమునిచ్చుటకు నిజానికి మనము ఏదైనా చేయవలసియున్నదా? ఒకప్పుడు గొప్ప తర్కమైన ఆర్మీనియవాదం, కాల్విన్ వాదమును సాంప్రదాయముగా అనుసరిస్తున్న వారు, దేవుడు మనుష్యజాతిని తిరుగుబాటు స్వభావముతో చేసియున్నాడు అనే విషయముతో ఏకీభవించుట చాలా ఆసక్తికరమైన సంగతి, మరియు పతనము వలన కలిగిన దుష్ప్రభావము మనము తిరుగుబాటు చేయు సామార్థ్యమును పోగొట్టలేదు మరియు దేవుని చిత్తానుసారముగా మరియు పద్ధతిలో చేయు బాధ్యతను బలత్కారము చేయలేదు. మంచిది, తన యొక్క ఆజ్ఞలు మరియు సూచనల ద్వారా దేవుడిచ్చిన సామర్థ్యమును కార్యసాధకము చేయాలని దేవుడు నిరతము సవాలు చేస్తున్నాడని దీని అర్థము. అవును, ఆయన వాగ్దానము చేసిన పద్ధతిలో ఆశీర్వాదము పొందే విధముగా మనము అనేక సందర్భాలలో దేవునికి స్పందిస్తున్నాము. అయితే మనము పునరాలోచన చేసి తుదకు కృప వలననే నిజముగా సరియైన రీతిలో స్పందించుటకు సామర్థ్యము కలుగజేయబడుతుందని నిర్ధారిస్తాము అది మన ప్రమేయములేని సొంత సామర్థ్యము వలన కాదు, కానీ దేవుని యొక్క ఉన్నతమైన సార్వభౌమత్వము మరియు శ్రేష్ఠమైన కృపను బట్టియే కావున, ఆశీర్వాదము వచ్చే మార్గములో మనము అభ్యాసము చేయవలసియున్నది, అయితే దేవుని యొక్క మంచి సామర్థ్యము నందు ఖచ్చితముగా ఆధారపడుట ద్వారా మాత్రమే మనము ఆ విధముగా చేయాలి.
>
> — డా. గ్లెన్ స్కోర్గి

అపొస్తలుడైన యోహాను ప్రకటన గ్రంథమును వ్రాసినప్పుడు, చిన్న ఆసియాలో ఉన్న అనేక సంఘములు దేవుని నిబంధన విషయములో వాటి యొక్క తీర్మానమునకు సంబంధించి సంకోచిస్తున్నాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంఘములో కొంతమంది, యేసు తిరిగివచ్చే విషయమును అనుమానించుట ప్రారంభించారు. వ్యక్తిగతముగా వారు శ్రమలు మరియు వ్యక్తిరేకతలు ఎదుర్కొనుచుండగా యేసు రాజ్యము ఏ విధముగా అభివృద్ధి చెందుతుందని ఆశ్చర్యపడ్డారు. కావున, ప్రకటన గ్రంథమంతటిలో, అపొస్తలుడైన యోహాను దేవుని ప్రవక్తగా ఈ సంఘములకు సేవ చేసాడు. దేవుని దయను గూర్చి ఆయన వారికి జ్ఞాపకము చేస్తున్నాడు. అపనమ్మకత్వము వలన కలుగు ప్రమాదమును ఆయన వారికి హెచ్చరించాడు. మరియు ప్రభువు వచ్చువరకు వారు నమ్మకముగా ఉండాలని ప్రోత్సహిస్తూ భవిష్యత్తును గూర్చి నిరీక్షణ ఇస్తున్నాడు.

ఇంతవరకూ మన పాఠములో, ప్రకటన గ్రంథము యొక్క చారిత్రక అంశాలు మరియు వేదాంత నేపథ్యమును మనము చర్చించియున్నాము. కావున ఈ సమయములో మనము దాని యొక్క సాహిత్య నేపథ్యమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము. సమకాలీనములో వ్రాయబడిన ఇతర గ్రంథాలతో ప్రకటన గ్రంథమును ఏ విధముగా పోల్చగలము?

## సాహిత్య నేపథ్యము

ప్రకటన గ్రంథము యొక్క సాహిత్య నేపథ్యమును రెండు భాగాలుగా వివరించుకుందాము? మొదటగా, ప్రకటన గ్రంథమును పాత నిబంధన ప్రవచన సాహిత్య శైలితో పోల్చుదము. రెండవదిగా, బైబిలానుసారమైన ప్రవచన శైలి అని ప్రత్యేకముగా చెప్పబడుచున్న "అపొకాలిప్టిక్ సాహిత్యముతో" పోల్చుదము. పాత నిబంధన ప్రవచనముతో ప్రారంభించుదము.

### ప్రవచనము

బైబిలు గ్రంథము అనేక విధములైన సాహిత్య శైలులను కలిగియున్నది: చారిత్రకము, కథనము, ధర్మశాస్త్రము, పద్యభాగము, పాండిత్యము, పత్రిక, ప్రవచనము మరియు ఇతరమైనవి. ప్రతి సాహిత్య శైలి తనదైన భావ వ్యక్తీకరణ విధానములను కలిగియున్నది. చారిత్రక కథనము పద్యభాగము కంటే మరింత నేరుగా మాట్లాడతాయి. పత్రికలు లేదా ఉత్తరాలు ఇంకానేరుగా తెలుపుతాయి మరియు కొన్ని సందర్భాలకు బైబిలు బోధనలను ఏ విధముగా పాఠకులు అన్వయించుకోవాలో తరచు చెబుతాయి.

మనము బైబిలు గ్రంథము చదువుతూ ఉండగా ఇటువంటి వ్యత్యాసములు మనస్సులో పెట్టుకోవటము చాలా ప్రాముఖ్యము. తుదకు, ఒక లేఖన భాగము ఏ విధముగా బోధిస్తుందో అర్థము చేసుకొంటే, అది ఏమి బోధిస్తుందో అర్థము చేసుకొనుట చాలా సులువు అవుతుంది. కావున, ప్రకటన గ్రంథము మనకు

ఉపయోగకరముగా ఉండులాగున, మనము చేయవలసిన ఒక ప్రాముఖ్యమైన సంగతి ఏదనగా దాని సాహిత్య శైలిని నిర్ధారించుట.

> బైబిలులోని పుస్తకాల సాహిత్య శైలిని గుర్తించుట చాలా ప్రాముఖ్యము ఏలయనగా ప్రతి సాహిత్య శైలి స్వంతముగా భావమును వ్యక్తపరచు ఒక విధానము, మరియు సాంకేతికతను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, నాయొక్క కిరాణా సామాన్లు చీటీని నేను చదువాలనుకుంటే, నా కుమార్తె దగ్గర నుండి వచ్చిన ఉత్తరము కంటే చాలా వేరైన ఉద్దేశముతో, చాలా వ్యత్యాసముతో చదువుతాను. అదే విధముగా, మనము బైబిలులోనికి వెళ్లి బైబిలు లేఖనాలను చదువుచున్నప్పుడు, బైబిలు లేఖనాలు ఒక ప్రత్యేకమైన సాహిత్య శైలుల్లో వ్రాసారని కనుగొనవచ్చు. కావున ఒక ధర్మశాస్త్ర సంబంధమైన వాక్యమును ఉదాహరణకు మోషే గ్రంథము నుండి చదివినప్పుడు, నేను ఒక నిర్దిష్టమైన ఆపేక్షతో చదువుతాను మరియు ఆ సాహిత్య శైలి యొక్క నియమాలు, సాంకేతికములయందు మనస్సు పెడతాను. దేవుని వాక్యములో నుండి, జీవిత అనుభవములో నుండి కలిగిన వివేకపు మాటలు కలిగిన సామెతెల గ్రంథము చదివిన దానికంటే ఇవి వేరైనవి. వారు పడుతున్న కష్టములో దేవుని ప్రజలు పాడుచున్న విలాప కీర్తనలు చదివిన దానికి వేరుగా దీనిని నేను చదువుతాను. కావున బైబిలు గ్రంథములోని ఒక లేఖన భాగమును మనము పరిగణించినప్పుడు, ఎటువంటి సాంకేతికత కలిగి ఉంది, ఎటువంటి నిర్మాణము చేయబడినది దేవుని ప్రజలకు గ్రంథకర్త సందేశము అందించుటకు ఎటువంటి పదజాలమును తన పొదిలో నుండి వాడుచున్నాడు అనే సంగతులు అర్థము చేసుకోవడానికి మనము దాని సాహిత్య శైలిని అర్థము చేసుకోవాలి. లేఖనము ఏ విధముగా పెట్టబడినదో సరియైన రీతిలో మనము అర్థము చేసుకున్నప్పుడు, ఈ లేఖనము మనకు చెప్పు దానిని స్పష్టముగా అర్థము చేసుకొనగలము.
>
> — డా. స్కాట్ రెడ్డ్

లేఖనాలలో వేర్వేరు సాహిత్య శైలిలు లేదా అనేకరకములైన వ్రాతలు ఉంటాయి. కావున, సాధారణముగా అల్లిక చేయలేని కథనము నీవు కలిగియున్నావు. నీవు వాటిని చిహ్నములుగా పరిగణించలేవు ఏలయనగా అవి నిజముగా జరిగిన కార్యములు. కావున ఆ గాథలో ఉండే నీతిని గ్రహించుటకు చూడవచ్చు గానీ, నీవు వాటిని చిహ్నముల వరుసగా మార్చలేవు. దావీదు తీసుకొనిన ఐదు నునుపైన రాళ్లు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> వేరువేరు విషయాలను సూచించవు; ఆ నునుపు రాళ్లలో మొదటిదానిని గొల్యాతు నిజముగానే చవిచూచియున్నాడు కానీ, బైబిలు గ్రంథములోని ఇతర విధమైన వ్రాతశైలిని చూచినప్పుడు, మనము పద్యము అని పిలచే పద్యశైలిని అది తీసుకొనుచున్నది- అందులో చాలా అలంకారము, చాలా ఊహాజనితము ఉంది. చెరలోకి వెళ్లేముందు చాలామంది ప్రవక్తలు పద్యశైలిలోనే ప్రవచనమును చెప్పియున్నారు, కావున వారి సాహిత్యము కల్పనలు మరియు చిహ్నములతో నిండియున్నది. ప్రాథమికముగా ప్రకటన గ్రంథము పద్యశైలిలో లేనప్పటికీ, ప్రకటన గ్రంథము ఆ సాంప్రదాయమునే కొనసాగించుచున్నది. కొన్నిసార్లు ఆ విషయాన్ని మనకు చెప్పుటకు ఈ గ్రంథము స్పష్టముగా ఉంది. ఉదాహరణకు, ప్రకటన 1:20లో, ఇది కొన్ని చిహ్నముల అర్థమేమిటో చెబుతుంది. కావున ప్రకటన గ్రంథము సంపూర్ణముగా చిహ్నములను కలిగియున్నది మనము కూడా వాటిని ఆ విధముగానే అర్థము చేసుకోవాలి ఏలయనగా దేవుడు ఆ విధముగానే ప్రేరేపించియున్నాడు.
>
> — డా. క్రెగ్ ఎస్. కీనర్

ప్రకటన గ్రంథము యొక్క సాహిత్య శైలిని విస్తృతముగా ప్రవచనముగా గుర్తించుచున్నారు. నిజానికి, ప్రకటన 1:3లో అపొస్తలుడైన యోహాను దీనిని ప్రత్యేకముగా ప్రవచనము అని పిలచియున్నాడు. మనము చూచినట్లు, బైబిలు ప్రవచనములు కొన్నిసార్లు భవిష్యత్తును ముందుగా తెలియజేయుచున్నవి. కానీ అన్నింటికంటే ఎక్కువగా, నమ్మకత్వముగా ఉండునట్లు, వారిని పురిగొల్పుటకు దేవుడు తన ప్రజలకు ఇచ్చిన సందేశమైయున్నది.

బైబిలు ప్రవచన సాహిత్య శైలిని రెండు విధములుగా పరిశీలించెదము. మొదటగా, దాని యొక్క గుణలక్షణములు చూచెదము. మరియు రెండవదిగా, లేఖనాలలో ఉన్న ప్రవచనం నెరవేర్చబడు వివిధ పద్ధతులను మనము పరిగణించుదము. ప్రవచనము యొక్క గుణలక్షణములతో ప్రారంభించుదము.

## గుణలక్షణాలు

బైబిలు ప్రవచనాలు అనేక రకములైన గుణలక్షణాలను కలిగియున్నాయి మరియు వాటన్నిటిని ప్రస్తావించడానికి మనము సమయము లేదు. కావున, వాటిలో రెండు చాలా ప్రాముఖ్యమైన లక్షణాలను దృష్టించుదము, అవి రూపొందించబడు విధానముతో ప్రారంభించుదము.

ప్రకటన గ్రంథము బైబిలు ప్రవచన గ్రంథములలో ఒకటిగా అమర్చబడుచున్నందున, పాత నిబంధనలో ప్రవచనము రూపొందించబడిన పద్ధతిని క్లుప్తముగా చెప్పుటకు ఇది సహాయపడుతుంది. పాత నిబంధనలో,

ప్రవచనము దేవుని ప్రజలను గద్దించు సందేశమైయున్నది లేక తన శత్రువులపైకి వచ్చు ప్రమాణము లేదా తీర్పుయైయున్నది, విధేయత చూపించు వారికి ఆశీర్వాదము ప్రకటించుట, నిబంధనకు నమ్మకత్వముగా ఉండువారికి న్యాయము తీర్చుట, దేవుని విమోచనా ప్రణాళికను ప్రకటించుట, ప్రవక్త మరియు దేవుని మధ్య సంభాషణ లేదా ప్రార్థన మరియు సందర్భమును బట్టి భవిష్యత్ విషయాలను గూర్చి ముందుగా చెప్పుటయైయున్నది.

పాత నిబంధనలోని ప్రవచనాలు రూపించబడు ఒక సాధారణమైన విధానము వ్యాజ్యము, ఇచ్చట న్యాయస్థానములలో ఉపయోగించు భాష ప్రవచన పదజాలములో కనబడుచున్నది.  తీర్పుతీర్చుటకై ఇశ్రాయేలీయులను న్యాయస్థానములోనికి సమకూర్చుతున్నట్లు మాదిరిగా, దేవుడు అగుపడుచున్నాడు. ఈ వ్యాజ్యములు సాధారణముగా దేవుని యొక్క కనికరమును నొక్కి చెబుతున్నాయి మరియు ఇశ్రాయేలు అవిధేయతతో కొనసాగితే తీర్పుతీర్చబడతారని హెచ్చరిస్తున్నాయి.  కొన్నిసార్లు, నమ్మకత్వపు ప్రతిఫలము మరియు పశ్చాత్తాపము ద్వారా ఆశీర్వాదమునొందుటకు ఇవి అవకాశమునిస్తాయి. తరచుగా, తీర్పుతీర్పు హెచ్చరికలు మరియు ఆశీర్వాదములు ఇచ్చు సందర్భములో భవిష్యత్తును గూర్చిన ప్రవచనములు అమర్చబడినాయి, ప్రవచనమునకు ప్రజల ప్రతిస్పందనపై ముందుగా చెప్పబడిన సంగతులు ఆధారపడియున్నాయని అది సూచిస్తుంది.

అనేక విధములుగా, ప్రకటన గ్రంథములోని యోహాను ప్రవచనాలు పాత నిబంధన  ప్రవచనాలు మాదిరిగానే కార్యము చేయుచున్నవి.

పాత నిబంధన ప్రవచనము యొక్క రెండవ గుణలక్షణమేదనగా, ప్రవచన అర్థమును తెలియజేయుటకు తరచుగా ఊహా చిత్రమును ఉపయోగించుట. ఊహా చిత్రము అనేమాటకు చాలా విస్తృతమైన అర్థము ఉన్నది. అయితే ప్రవచనమును వివరించుటకు దానిని మనము ఉపయోగించునప్పుడు, ఊహాజనితమైన దృశ్యాలను పురిగొల్పు అనుభవపూర్వకమైన  దృశ్యరూపక ఇంద్రియజ్ఞానము వివరించు భాషను మనము సూచిస్తున్నాము. ఆవశ్యకముగా, మనము ఊహించుటను, వినుటను, వాసనచూచుటను, రుచిచూచుటను లేదా దేనినైనా తాకుటను ఊహాచిత్రము చూపుతుంది.

ఉదాహరణకు, యిర్మీయా 18లో, ఇశ్రాయేలును తనకు ఇష్టమైన విధముగా మలచుటకు దేవుడు అధికారము కలిగియున్నాడని వివరించుటకు మట్టిముద్దను రూపొందించుచున్న కుమ్మరి దృశ్యమును యిర్మీయా ఉపయోగించుచున్నాడు.

మరియు యెహెజ్కేలు 37లో, దేవుని ప్రజలు ఆత్మీయ జీవము లేకపోవుటను వివరించుటకు ఎండిన యెముకల లోయ దృశ్యమును యెహెజ్కేలు ఉపయోగించుచున్నాడు.  తరువాత ఆ ఎముకలు ఏకమై మరలా జీవించుచున్న మనుష్యులుగా మారుటను వివరించుట ద్వారా వారికి నిరీక్షణ కలుగజేయుచున్నాడు. మరియు ప్రకటన గ్రంథము ఈ దృశ్యరూపమును తరచుగా ఉపయోగించుచున్నది.

ప్రకటన 1:15-16లో యోహాను యేసును గూర్చి యెట్లు వివరిస్తున్నాడో వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయు చున్న అపరంజితో సమానమై యుండెను; ఆయన కంఠ స్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలె ఉండెను.

ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను; ఆయన నోటినుండి రెండంచులుగల వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను; ఆయన ముఖము మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను (ప్రకటన 1:15-16).

యేసు యొక్క ఈ సుందరమైన దృశ్యాలు ఆయన యొక్క గొప్ప శక్తి మరియు అధికారమును ఎత్తి చూపెడుతున్నాడు. ఆయన స్వరము విస్తార జలప్రవాహముల ధ్వనివలె శక్తిని కలిగియున్నది; ఆయన తన చేతిలో ఏడు నక్షత్రములను పట్టుకొనియున్నాడు అది రాజరికపు అధికారమును సూచించుచున్నది; మరియు ఆయన ముఖము మహా తేజస్సుతో లోకమునకు వెలుగునిచ్చుటకు వెలుగుచున్నది.

ప్రకటన గ్రంథమంతటిలో ఇటువంటి దృశ్యాలనే మనము కనుగొనుచున్నాము. కొమ్ములు మరియు కిరీటములు కలిగియున్న అనేకమైన తలలు కలిగిన క్రూరమృగములు, బూరలు మరియు పాత్రలు పట్టుకున్న దేవదూతలు, ప్రతీకారపు కీర్తనలు మరియు రోదనలు, గ్రంథపు చుట్టలను తినడము మరియు రుచిచూడడము, గుర్రములు మరియు గుర్రపురౌతులు, పర్వతములు మరియు పరలోకము నుండి దిగివచ్చు పట్టణము మొదలైన వాటిని మనము చదువుచున్నాము. నిజానికి ఎటువంటి దృశ్యరూపములేని లేఖన భాగమును ప్రకటన గ్రంథములో కనుగొనుట చాలా కష్టము.

ప్రకటన గ్రంథములో ఒక మిశ్రితమైన అంశము ఏమనగా అచ్చట గురుతులు తెలియజేయు పదములు, అక్షరార్థమిచ్చు పదములతో కలసిపోవటము. మరియు మనము గురుతులు తెలియజేయు పదములను చూచినప్పుడు చాలా తరచుగా అవి మన కొరకు అన్వయించబడి ఉంటాయి. కావున ఉదాహరణకు, 1వ అధ్యాయములో యేసు సాదృశ్యముగా ఉన్న సంగతి వివరించుటకే-ఏడు దీప స్తంభములు మరియు ఏడు నక్షత్రములు ఉన్నాయి, తరువాత వాస్తవముగా ఆ ఏడు దీపస్తంభములు, ఏడు నక్షత్రములు అనగా ఏమిటో చెప్పబడుతుంది. కావున నీవు తప్పనిసరిగా గురుతులతో వ్యవహరించాల్సి ఉంటుంది, అది చాలా సహాయకరమైనది. మరికొన్ని సమయాలలో అచ్చట మనకు ఆశ్చర్యము కలిగించే విషయాలు, కొన్ని అక్షరార్థమైన దృశ్యాలు మనలను ముగ్దులను చేస్తాయి. కావున, నీవు ఏడు తలలు కలిగిన క్రూరమృగమును చూస్తావు, మరియు తరువాత వారు ఏడు తలలు మరియు పర్వతములను గూర్చి మాట్లాడుట నీవు చూస్తావు, అది కూడా నీవు ఒక దృశ్యము నుండి కదులుతూ

**ఉన్నట్లు, నీవు చూస్తూ ఉన్నది వాస్తవిక జగత్తులో నీవు దానిని కోరుతున్నట్లు నీవు గురుతులు కలిగిన లోకములోనికి కదులుతూ ఉన్నట్లు అనిపిస్తుంది.**

**— డా. డేవిడ్ డబ్ల్యూ. చాప్మన్**

ప్రకటన గ్రంథమంతటిలోని చిహ్నములన్నియు పాత నిబంధన గ్రంథము నుండి తీసుకొనబడినవి. మరియు పాత నిబంధన ప్రవచనముతో మనకున్న అవగాహన ప్రకటన గ్రంథములోని చిహ్నములను గుర్తించుటకు సహకరిస్తుంది. మరియు దీనంతటికంటే ఎక్కువగా, అది ప్రకటన గ్రంథము యొక్క మనోదృశ్యములను అనువదించుటకు సహకరిస్తుంది, ఏలయనగా ప్రకటన గ్రంథము, పాత నిబంధన రెండూ ఒకే విధమైన దృశ్యములను ఒకే మార్గములో ఉపయోగించినవి.

ప్రకటన గ్రంథమంతటిలో చిహ్నములను గుర్తించుట అనగా ప్రకటన గ్రంథమును అలంకార ప్రాయముగా అన్వయించుటయని అర్థము కాదు, లేదా దాని అర్థమును ఆత్మీయము చేయుటయు కాదు. దీనికి బదులుగా, సహజ అన్వయింపుగా గుర్తించబడిన వ్యాకరణపూరిత, చారిత్రక విషయాలలో భాగముగా సాహిత్య అంశాలకు సంబంధించిన చిహ్నములను గుర్తించుటయే. తుదకు, యోహాను అలంకారప్రాయముగా మాట్లాడుటకు ఉద్దేశించినయెడల, ఆయన మాటలను కేవలము అక్షరార్థముగా అన్వయించి పెద్ద పొరపాటు చేయటము అవుతుంది. ప్రకటన గ్రంథమును బాధ్యతగా చదువుటలో దానిలోని చిత్రములను గుర్తించగలుగుతాము మరియు సాధారణ అక్షరార్థ సంభాషణలకు అనుగుణముగా అనువదించుదము.

ఇప్పుడు మనము ప్రవచనము యొక్క కొన్ని గుణలక్షణాలను పరిచయము చేసాము, లేఖనాలలో మనము చూచుచున్న ప్రవచన నెరవేర్పు పద్ధతులయందు దృష్టించుదాము.

## నెరవేర్పులు

ప్రవచన నెరవేర్పు చాలా సంక్లిష్టమైన అంశము. ఈ పాఠము కొరకు, మూడు విధములైన ప్రవచన నెరవేర్పులను గూర్చి మాట్లాడుదము. మొదటిది, ప్రవచనములు నేరుగా నెరవేర్చబడు విధానము.

ప్రవచనము నెరవేరుట అనే విషయమును గూర్చి చాలామంది ఆలోచించే మొట్టమొదటి సంగతి, అది నేరుగా నెరవేర్చబడుట. వారు ముందుగా చెప్పిన సందర్భాలు సంభవించు సమయము వచ్చినప్పుడు, ప్రవచనాలు నేరుగా నెరవేర్చబడతాయి. ఉదాహరణకు, యిర్మీయా 25:28-11లో, యూదా వారు బబులోను చేత నాశనము చేయబడతారనియు మరియు 70 సంవత్సరములు పాడైన దిబ్బగా ఉంటారని యిర్మీయా ప్రకటించాడు. మరియు 2 దినవృత్తాంతములు 36:15-21లో ఈ ప్రవచనము జరిగినది.

రెండవది, దైవ ఆదేశానుసారముగా ప్రవచనము నెరవేర్చబడుట, మనుష్యులు ఆ ప్రవచనమునకు స్పందించి పశ్చాత్తాపపడుట వలన ప్రవచనము యొక్క ఫలితము మార్పు చేయబడినప్పుడు ఒక దైవ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆదేశానుసారమైన ప్రవచన నెరవేర్పు సంభవిస్తుంది. దానిని పొందుకొనబోవు వారి ప్రత్యుత్తరమును బట్టి ప్రవచనము యొక్క ఫలితము మార్పుచేయబడే అవకాశము ఉందని మనము చూచియున్నాము. ఇది జరిగినప్పుడు, ప్రజల యొక్క ప్రతిస్పందన పై ఫలితములు అనిశ్చితముగా ఉంటుందని మనము చెప్పవచ్చును. మనము అనిశ్చితమైన ప్రవచన నెరవేర్పును గూర్చి మాట్లాడుతున్నప్పుడు మన మనస్సులలో ఇదే ఉద్దేశము ఉంటుంది.

ఉదాహరణకు, 2 సమూయేలు 12:1-15లో, తను బత్షెబతో పాపముచేసి, ఆమె భర్తయైన ఊరియాను చంపించిన కారణము చేత దేవుడు దావీదును చంపునని ప్రవక్తయైన నాతాను హెచ్చరించెను. ఈ ప్రవచనమునకు ప్రత్యుత్తరముగా దావీదు పశ్చాత్తాపాము నొందెను. ఆయన పశ్చాత్తాపము నొందినందున, తన మరణమును తప్పిస్తూ దేవుడు తీర్పును కుదించెను. అయితే దేవుడు దావీదు కుమారుని యొక్క ప్రాణమును తీసుకొనెను మరియు దావీదు కుటుంబములో ఆపద కలుగజేసెను. 2 సమూయేలు 13-19 అధ్యాయములలో నాతను యొక్క ప్రవచనము దావీదు కుటుంబములో నెరవేర్చబడిన సంగతులను స్పష్టముగా వివరించబడినవి.

మూడవది, ప్రవచనములు సాదృశ్యముగా నెరవేర్చబడుట. ఈ పాఠము యొక్క ఉద్దేశముల కొరకు సాదృశ్యము అనే మాటను ఈ క్రింది విధముగా నిర్వచించెదను:

> **లేఖనాలలో గతములో ఉండిన వ్యక్తులు, సంస్థలు లేదా సందర్భాలు, రాబోవు వ్యక్తులు, సంస్థలు లేదా సందర్భాలను ఛాయగా ముందుగా రూపించుట.**

ఉదాహరణకు, రోమా 5:14లో ఆదాము క్రీస్తుకు సాదృశ్యముగ ఉన్నాడని పౌలు చెప్పుచున్నాడు, ఏలయనగా ఆదాము జీవితము యేసు జీవితమునకు ఛాయగా ఉన్నది. అయితే ఆదాము ఏదేను వనములో పాపముచేసి మనవ జాతికి పాపము, మరణము తెచ్చాడు, యేసు విధేయత చూపించి ఆయనయందు విశ్వాసముంచువారందరికి జీవము, నీతిని తెచ్చియున్నాడు.

కావున సాదృశ్యముగా ప్రవచన నెరవేర్పులో చెప్పబడిన ప్రవచనములు భవిష్యత్తులో జరుగబోవు సంభవాలకు ఛాయగా ఉన్నాయి. ఉదాహరణకు, మత్తయి 2:15లో, యేసు కుటుంబము ఐగుప్తునకు వెళ్లిపోయినప్పుడు, హోషేయ 11:1లోని ప్రవచనము నెరవేర్చబడినదని మత్తయి చెపుచున్నాడు, "ఐగుప్తులో నుండి నా కుమారుని పిలచితిని" అని అచ్చట చెప్పబడినది.

హోషేయలో ఉన్న ఈ వాక్యము మెస్సీయ రాకడను గూర్చి ప్రవచించుట లేదు. నిజానికి, నిర్గమము కాలములో ఇశ్రాయేలును ఐగుప్తు నుండి దేవుడు విమోచించిన విషయమును బట్టి ఈ ప్రవచనము చరిత్రలోనికి చూస్తుంది. కానీ సాదృశ్యముగా చెప్పాలనుకుంటే, ఈ ప్రవచనము మరలా యేసు దినములలో నెరవేర్చబడినది ఏలయనగా, ఇశ్రాయేలు వారి యొక్క గొప్ప మెస్సీయకు ముంగుర్తుగా నిర్గమ విధానము ఉన్నది. క్రొత్త నిబంధన పుస్తకాలు వ్రాయబడకమునుపే పాత నిబంధన పుస్తకాల ప్రవచనాలు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నెరవేర్చబడియున్నాయని క్రొత్త నిబంధన రచయితలు అవగాహన చేసికొనియున్నారు. అయితే వారి యొక్క దినములలో ఈ ప్రవచనములు గొప్ప సాదృశ్యముగా నెరవేర్చబడినవని సుళువుగానే ఎత్తి చూపించియున్నారు.

ప్రవచన సాహిత్యశైలికి ప్రకటన గ్రంథము పోల్చిచూచుచుండగా, ప్రవచనము యొక్క ఉప-వర్గమైన అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యమును తెలుపుటకు సిద్ధపడుదము.

## అంత్యకాల ప్రత్యక్షతలు

మొదటిగా, దానియొక్క గుణలక్షణములను చూస్తూ, మరియు రెండవదిగా దాని చారిత్రక అభివృద్ధి సంగ్రహముగా చెప్తూ అంత్యకాల ప్రత్యక్షతల సాహిత్య స్వభావమును మనము వివరించుదము. బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యపు గుణలక్షణములతో ప్రారంభించుదము.

### గుణలక్షణాలు

అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యము సంక్లిష్టమైనది మరియు అనేక విధములుగా సంక్షిప్తము చేయబడుచున్నది. ఈ పాఠములలో, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యమును ఈ క్రింది విధముగా నిర్వచించెదము:

> దైవిక ప్రత్యక్షతలను ఉన్నతముగా తెలియజేయు గురుతులతో కూడిన సాహిత్యము, సాధారణముగా వ్యక్తిగత ప్రకటనల ద్వారా స్వీకరించబడతాయి, సహజమైనవి, సహజాతీతమైనవి మరియు మానవాతీతమైన వాటి మధ్య పరస్పర సంభాషణలు మరియు గతము, ప్రస్తుతము మరియు భవిష్యత్తులో వాటి ప్రభావములు ఇందులో ఉంటాయి.

ఈ నిర్వచనము సవివరముగా ఉన్నది గనుక దానిని మరింతగా వివరించుటకు మనకు సమయము తీసుకోవాలి. మొదటిగా, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతలు ఎక్కువగా గురుతులతో ఉన్నావనే సత్యమును మనము పరిగణించాలి.

విస్తృతముగా చెప్పాలంటే, ఒక గురుతు అనునది ఒక సంకేతము లేదా దానికంటే ఆవలగా ఉన్న వేరొకదానికి సూచించు ప్రాతినిధ్యము వహించుచున్నది. ఉదాహరణకు, మాటలు అనునవి గురుతులు అవి ఆలోచనలను, వస్తువులను, క్రియలను, విశేషములను మొదలైన వాటిని సూచించుచున్నాయి. జాతీయ జండాలు, దేశముల యొక్క గురుతులైయున్నవి. మరియు సిలువ అనునది క్రైస్తవ మతము యొక్క ఉన్నతమైన గురుతుయైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఒక ఉదాహరణగా, ప్రకటన గ్రంథము 1:20లో రెండు గురుతులను యేసు ఏ విధముగా వివరించుచున్నాడో వినండి:

> నీవు చూచిన యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు సువర్ణ దీపస్తంభముల సంగతియు వ్రాయుము: ఆ యేడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు. ఆ ఏడు నక్షత్రాలు ఏడు సంఘములకు దూతలు (ప్రకటన 1:20).

ఈ వాక్యపు సందర్భమును బట్టి, యోహాను క్రీస్తుయొక్క దర్శనమును పొందియున్నాడు, నాడులో ప్రభువు ఏడు నక్షత్రములను కుడిచేత పట్టుకొని , ఏడు దీపస్తంభములుల మధ్య సంచారము చేయుచున్నాడు. అయితే నక్షత్రములు మరియు దీప స్తంభములు చిహ్నాత్మకంగా ఉన్నాయి. అవి దూతలను మరియు సంఘములను సూచించుచున్నవి.

> ప్రకటన గ్రంథములోని గురుతులను నిజానికి లేఖనములో దేవుడు ఉద్దేశించని అర్థము తీసుకొని న్యాయము జరిగించలేని అలంకారప్రాయమైన అన్వయింపులోనికి పడిపోయే ప్రమాదము నుండి వివేచించుట తాళపుచెవి మూడు విధములుగా ఉంది. మొదటిది, ప్రకటన గ్రంథములోని గురుతులు చాలామట్టుకు పాత నిబంధన లేఖనములలో ఇప్పటికే ఇవ్వబడినవాణి గ్రహించాలి, ప్రత్యేకముగా దానియేలు, యెహెజ్కేలు మరియు జెకర్యాలకు ఇవ్వబడిన దర్శనములలో ఇది చూడవచ్చు. కావున, దేవుడు ఒక విధమైన గురుతులతో కూడిన పదజాలానికి తన ప్రజలను సిద్ధపరుస్తున్నాడు, మరియు యోహాను దానిని మరింత ఎక్కువగా కూర్చుచున్నాడు. రెండవదిగా, మరి ఎక్కువగాను, సుటిగాను మాట్లాడుచున్న ఇతర లేఖన భాగాలవైపు కూడా మన దృష్టిని కేంద్రీకరించవలసియున్నది. మనకు ఇవ్వబడిన చారిత్రాత్మక అంశాల వెలుగులో ప్రకటన గ్రంథములోని దర్శనములు మరియు గురుతులను మనము అనువదించుదము, ఉదాహరణకు సువార్తలలో లేదా పత్రికలలో కనుగొనుచున్న సిద్ధాంతపరమైన భాగాల మాదిరిగా అనువదించాలి. మరియు లేఖనములలో చాలా కఠినమైన భాగాలు ఏమిటో పోల్చిచూడాలి, ప్రకటన గ్రంథములోని దర్శనములు, స్పష్టముగా ఉన్న లేఖన భాగాలను, సూటిగా చెప్పుచున్న లేఖన భాగాలతో పోల్చాలి. మరియు మూడవదిగా, ప్రకటన గ్రంథములోని ఏడు ఆశీర్వాదములలో ఒక ఆశీర్వాదము అనగా, ఈ ప్రవచన వాక్యములు చదివి, హృదయపూర్వకముగా గ్రహించి, భద్రపరచుకొనువారు అర్థము చేసుకొందురు అనే వాగ్దానమును పరిగణలోనికి తీసుకోవాలి. మొదటి శతాబ్దపు సందర్భములో వారికి ఇది మరుగు చేయబడిన

> మర్మము లేదా రహస్యము కాదు. ఇది మొదటి శతాబ్దములో ఉన్న సహోదరులకు మరియు సహోదరీలకు ఇది ఇవ్వబడినది, ఇరవై ఒకటవ శతాబ్దములో నివసించుచున్న మనకు కాదు అనే సత్యమును మనము చాలా తీవ్రముగా పరిగణించాలి, దీనిని గట్టిగా చదివినప్పుడు వారు విని, గ్రహించి, దీవెనను పొందిరి.
>
> — డా. డెన్నిస్ ఇ. జాన్సన్

బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతగా సాహిత్యము తరచూ గురుతులను ఉపయోగించుచున్నది. కొన్ని గురుతులు అమితముగా వివరిస్తాయి, గ్రంథకర్త తాను పరిశీలించిన దానికి సారుప్యమైన దృశ్యమైన గురుతులు ఎంపిక చేసుకున్నప్పుడు ఇది జరుగుతుంది. ఉదాహరణకు, దానియేలు 7:4లో, పక్షిరాజు రెక్కలు వంటి రెక్కలు కలిగి సింహమును పోలిన మృగమును గూర్చిన దర్శనమును దానియేలు వ్రాసియున్నాడు. సింహము మరియు రెక్కలు వివరించదగినవి ఏలయనగా ఆ జీవి యొక్క వాస్తవ దృశ్యము మనము తెలియజేయబడుచున్నది. మరియు అవి గురుతులుగా ఉన్నాయి, ఏలయనగా అవి వాటి స్వభావమును తెలియజేయుచున్నది. సింహము అనే గురుతు, ఆ జీవి శక్తివంతమైనది మరియు భయంకరమైనది అనే విషయమును సూచించుచున్నది. సింహము రెక్కలు కలిగియుండడము బబులోనును సూచిస్తుంది, దాని చిత్రకళలో తరచూ రెక్కలుగల సింహము చిత్రీకరించబడుచున్నది.

వేరొక సందర్భాలలో, ఒక విషయమును దృష్టాంతముగా అర్థము చేసుకోవడానికి, గురుతులు ఇవ్వబడుచున్నది. ఉదాహరణకు, యోవేలు 2:25లో, అసంఖ్యాకామిన సైన్యమును మిడుతలుగా దేవుడు తెలుపుతున్నాడు. సైన్యములు మిడుతలవలె కనిపించుటలేదు, అవి మిడుతలవలె ప్రవర్తిస్తున్నాయి. వాటికి ఇష్టమైన ప్రతిదీ మ్రింగివేయుటకు ఆపు చేయలేని గొప్ప సమూహమైయున్నారు.

ఇంకనూ మిగతా గురుతులు వాడబడినవి, ఏలయనగా అవి ఒక దేశ జెండాకు సారుప్యత కలిగిన విషయాలు లేదా ఆలోచనలకు సాంప్రదాయ చిహ్నాములుగా ఉన్నాయి. ఉదాహరణకు, ప్రకటన 1:10-20లో, ఉన్నతమైన గురుతు కలిగిన యేసు యొక్క దర్శనమును యోహాను పొందియున్నాడు. రొమ్మునకు బంగారు దట్టీని కట్టుకొని, పొడవైన అంగీని ధరించిన మనుష్యునివలె యేసు అగపడుచున్నాడు. ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించుచున్నది. ఆయన తలవెంట్రుకలు తెల్లగా ఉన్నవి. ఆయన నేత్రములు అగ్ని జ్వాలలవలె ఉండెను. ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజివలె ఉన్నవి. ఆయన కంఠస్వరము విస్తార జలప్రవాహములవలె ఉండును. రెండంచులగల ఖడ్గము ఆయన నోట నుండి వచ్చుచున్నది. ఆయన ఏడు నక్షత్రములను తన చేతపట్టియున్నాడు. మరియు ఆయన ఏడు దీపస్తంభముల మధ్య నివసించుచున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ వివరములన్నియు పాత నిబంధనలోని మనోదృశ్యములను, మరియు గురుతులను జ్ఞాపకము చేయుచున్నవి. ఉదాహరణకు, ఆయన తెల్లని వస్త్రములు మరియు తన వెంద్రుకలు, మరియు ప్రకాశించుచున్న ఆయన ముఖము దానియేలు 7:9లో దేవునిని గూర్చిన వివరణను జ్ఞాపకము చేయుచున్నది. దీపస్తంభములు ప్రత్యక్ష గుడారమును మరియు దేవాలయ వస్తువులు జ్ఞాపకము చేస్తుంది; పాత నిబంధనలో ప్రత్యేక ఆరాధనా స్థలములో దేవుడు వారితో నివాసము చేసినట్లు యేసు కూడా తన ప్రజలతో నివాసము చేయుచున్నాడని సూచిస్తుంది. సంఖ్యాకాండము 24:17, యెషయా 14:12 మరియు ఇతర స్థలములలో ఉన్నట్లు పాత నిబంధనలోని రాజులను మరియు ఇతర మనవ నాయకులను నక్షత్రములు జ్ఞాపకము చేయుచున్నవి. కావున ప్రకటన గ్రంథము నక్షత్రములు మరియు దేవదూతలను గూర్చి మాట్లాడుచున్నప్పుడు అవి సంఘములను సూచించుచున్నవి, ఎందువలననగా సృష్టియంతటపైనా రాజుగా తన ఆత్మీయ పరిపాలనను యేసు ప్రత్యక్షపరచుచున్నాడు. మనవ దృక్పథములో ఆలోచిస్తే, సంఘము యొక్క భవిష్యత్తును నియంత్రించాలని రోమా ప్రభుత్వము ప్రయత్నించింది. అయితే, యేసు తన చేతిలో సంఘముపైన సంపూర్ణ అధికారము శక్తి కలిగియున్నాడని ఈ గురుతు బయలుపరచుచున్నది.

అంత్యకాల ప్రత్యక్షతలు తరచు రూపములను మరియు గురుతులను కలిగి ఉంటాయి, ఆధునిక పాఠకులు దీనిని అర్థము చేసుకోవడానికి కష్టపడుతూ ఉంటారు. అయితే ప్రకటన గ్రంథములో గురుతులు చాలామట్టుకు యోహాను యొక్క అసలు శ్రోతలను అయోమయము చేయలేదు ఏలయనగా అవి పాత నిబంధన నుండి మరియు వారిచుట్టూ ఉన్న పరిస్థితుల నుండి సమకూర్చబడినవి. యోహాను యొక్క పాఠకులను సందిగ్ధములో ఉంచుట వాటి ఉద్దేశము కాదు, కాని బలవంతపెట్టు విధముగా, జ్ఞాపకముంచుకొను విధముగా సత్యమును తెలుపుట వాటి ఉద్దేశము.

బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యపు రెండవ గుణలక్షణమేదనగా అది దైవికమైన ప్రత్యక్షతలను తెలియజేస్తుంది. బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము మిగతా లేఖనముల మాదిరిగానే పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడినవే. దోషరహితమైన, సంపూర్ణముగా నమ్మదగిన మరియు అధికారముతో ప్రజలకు ఇవ్వబడిన దేవుని వాక్యములో ఇది భాగము. దేవుని ద్వారాగానీ లేదా నమ్మదగిన దేవదూతల ద్వారాగానీ, మనుష్యులైన గ్రంథకర్తలకు ఇవ్వబడిన యథార్థమైన ప్రత్యక్షతలను ఇది తెలుపుచున్నది. బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతాసాహిత్యము ఊహాజనితమైనది కాదు. ఇది మానవ గ్రంథకర్తలకు వచ్చిన మంచి ఊహలు కాదు. దీనికి బదులు ఇది సృష్టిపట్ల ఆయన ఉద్దేశములను తన ప్రజలకు బయలుపరచు దేవుని యొక్క యదార్థమైన సంభాషణయైయున్నది.

మూడవది, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యములో తెలుపబడిన దైవిక ప్రత్యక్షతలు వ్యక్తిగతముగా బయలుపరచబడినవిగా ఉద్దేశించబడుచున్నది. అంత్యకాల ప్రత్యక్షత అని అనువదించబడుచున్న అపొకాలిప్స్ అనే మాటకు “బయలుపరచబడినది” లేక “తెలుపబడినది” అని అర్థము. కావున, దాని మూలములో, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతల సాహిత్యము దేవుని యొక్క

ప్రణాళికలను ప్రజలకు తెలియజేయు కార్యమైయున్నది, ఈ ప్రకారముగా వారు లోకము పరిస్థితిను గ్రహించి, నిరీక్షణ కోల్పోకుండా ఉందురు.

అయితే కొన్ని అద్భుతమైన ప్రత్యక్షత వలె అనగా, నిర్గమకాండము 13లో దేవుడు మేఘ స్తంభమువలె ఇశ్రాయేలు ప్రజలందరికి కనిపించు విధముగా కాక, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతలు ఏకాంతముగానున్న వ్యక్తులకు బయలుపరచబడినట్లు అగుపడుతుంది.  ప్రవక్తలు దర్శనములను చూశారు. వారు స్వరములను లేదా శబ్దములను విన్నారు. వారు దర్శనములను చూశారు. వారు దేవదూతల చేత దర్శించబడియున్నారు. వారి వారి యొక్క శరీరములనుండి కొనిపోబడునట్లు అనుభవము కలిగియన్నారు. కొన్నిసార్లు వారు దేవునినే కలుసుకున్నారు. అయితే ఇవి వ్యక్తిగత పరిస్థితిలో సంభవించాయి. దేవుని దూతగా మరియు రాయబారిగా, దేవుని ప్రజలకు దేవుని సందేశము అందించుట ప్రవక్తపైన ఆధారపడియున్నది.

బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యమునకున్న నాల్గవ గుణలక్షణము గూర్చి ప్రస్తావించు విషయమేదనగా, ఇది ప్రకృతి సంబంధమైన, ప్రకృతి బాహ్యమైన మరియు మానవాతీతమైన వాటి మధ్య ఉన్న వాస్తవాలతో వ్యవహరిస్తుంది.

ప్రకృతి సంబంధమైన లోకము మనము నివసించుచున్న ప్రపంచమును అనగా భౌతిక లోకము మరియు దానిలోని జీవరాశులను సూచిస్తుంది.  ప్రకృతి బాహ్యమైన అనేమాట ప్రకృతి సంబంధమైన దానికి ఆవల ఉన్నదానిని సూచిస్తుంది.  ఇది దేవదూతలు మరియు దయ్యములు వంటి ఆత్మలు స్వాధీనము చేసుకున్న లోకమును సూచించుచున్నది. చివరిగా, మనవాతీతమైనది అనేమాట, సహజమైన దానికి ఆవలి ఉన్న దానిని అనగా ప్రత్యేకముగా దేవునిని, ఆయన కార్యములను సూచించుచున్నది. దేవుడు మాత్రమే సార్వభౌముడు, అన్నింటిపైన ఆధిపత్యము కలిగి, ప్రకృతిని నియంత్రించువాడు, కావున ఆయనే నిజముగా మానవాతీతమైనవారు.

ఈ లోకములన్నీ ఒకదానితో ఒకటి సంబంధము కలిగియున్నాయి.  ప్రకృతి సంబంధమైన దానిపైన మరియు ప్రకృతి బాహ్యమైన దానిపైన దేవుడు ఆధిపత్యము కలిగియున్నాడు. ప్రకృతి బాహ్యమైన లోకానికి చెందిన దేవదూతలు మరియు దయ్యములు, ప్రకృతి సంబంధమైన లోకములో జరుగు సంగతులను ప్రభావితము చేయుచున్నాయి.  మనము పాపము చేయునట్లు దయ్యములు ప్రేరేపిస్తాయి. దేవదూతలు మనలను కాపాడుతాయి. లేఖనముల ప్రకారము, దేవదూతలు మరియు దయ్యములు అంతర్జాతీయ రాజకీయాలను కూడా ప్రభావితము చేస్తాయి.

ప్రపంచ చరిత్రను ప్రభావితము చేయు ఆత్మల సమూహములను గూర్చిన సంఘటనలు పాత మరియు క్రొత్త నిబంధనలలో కనుగొనవచ్చును. ఉదాహరణకు 2వ రాజులు 6వ అధ్యాయములో, ఆరాము రాజు ఎలీషాను పట్టుకొనుటకు ప్రయత్నించుట. తుదకు, ఆరాము రాజు ఎలీషాను పట్టుకొన చుట్టుముట్టినప్పుడు, ఎలీషా యొక సేవకుడు భయక్రాంతుడయ్యెను.

ఆ తరువాత ఏమి జరిగినదో 2 రాజులు 6:15-17నుండి వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> “అయ్యో నా యేలినవాడా, మనము ఏమి చేయుదమని” ఆ దైవజనునితో అనగా అతడు “భయపడవద్దు,” “మన పక్షమున నున్నవారు వారికంటె అధికులై యున్నారని చెప్పి.” “యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుమని” ఎలీషా ప్రార్థనచేయగా. యెహోవా ఆ పనివాని కండ్లను తెరవచేసెను గనుక వాడు ఎలీషాచుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథ ములచేతను నిండియుండుట చూచెను (2 రాజులు 6:15-17).

ప్రకృతి బాహ్యమైన మరియు మానవాతీతమైన లోకములో ఇటువంటి సందర్భములు పాత మరియు క్రొత్త నిబంధనలలో అక్కడక్కడ కనిపించినప్పటికీ, బైబిలానుసారమైన ప్రత్యక్షతా సాహిత్యము విపరీతముగా ఇటువంటి విషయాలపై దృష్టించుచున్నది. ఉదాహరణకు, యోవేలు, యెహెజ్కేలు, దానియేలు మరియు జెకర్యాలోని కొన్ని భాగములు, ప్రకృతి సంబంధమైన, ప్రకృతి బాహ్యమైన మరియు మానవాతీతమైన లోకముల మధ్య ఉన్న సంబంధముపైన దృష్టిని కేంద్రీకరించుచున్నది. మరియు అదే ప్రకారముగా, అదృశ్యమైన దేవుని లోకము మరియు దేవుని యొక్క ఆత్మీయ శక్తి, అధికారము ద్వారా తన ఉద్దేశములను జరిగించునట్లు ప్రకటన గ్రంథము పదే, పదే దృష్టిని ఆకర్షించుచున్నది.

> మనచుట్టూ జరుగుచున్న అనేక సంగతులపైన దేవదూతలు మరియు దయ్యముల ప్రభావము చాలా ఎక్కువగా ఉంటుంది, ఏలయనగా మనము నివసించుచున్న ఈ లోకము దేవుని చేత నియంత్రించబడుచున్నది మరియు ఎక్కడో దేవుని ప్రణాళిక చొప్పున కార్యము జరుగుచున్నది, మరియు ఒకవేళ మనము దానిలో పాలుపొందినట్లైతే, దానిలో మనము ముందుకు కొనసాగితే, అప్పుడు ఇటువంటి జీవులు వాస్తవముగా ఉనికిలో ఉన్నాయని మనము నమ్మాలి. దీనిలో చాలా ఆసక్తి కలిగించే విషయమేమనగా, మనము తరచూ దేవదూతల యొక్క మరియు దయ్యముల యొక్క కార్యములను గూర్చి ఆలోచిస్తున్నప్పుడు, మన సొంత జీవితము లేదా వ్యక్తిగత జీవితమునకు అన్వయించుకుంటాము. మరియు నిశ్చయముగా అది సత్యము. అది బైబిలులో ఉంది అనుమానం లేదు. అయితే మనము బైబిలు గ్రంథములో నుండి జ్ఞాపకముంచుకోవలసిన ఒక గొప్ప సంగతి ఏమనగా, ప్రత్యేకముగా దయ్యపు శక్తులు- మరియు కొన్నిసార్లు దేవదూతలు కూడా రాజ్యములపైన అధికారము లేదా పరిపాలించుటకు నియమించబడునట్లు మనము తెలుసుకొందుము, అందువలన దేవుని యొక్క సన్నిధిలో ఇవన్నీ ఆయారాజ్యములకు ప్రాతినిధ్యము వహించుచున్నాయి. కీర్తనలు 82లో చెప్పబడినట్లుగా, యెహోను తన సమాజములో మరియు దైవముల మధ్యను ఆయన తీర్పుతీర్చుచున్నాడు, ఆయనతో పాటు”చైనా

దైవములు" ఉన్నాయి మరియు ఇవి వేర్వేరు దేశములను నియంత్రించు దేవదూతలు, దయ్యములు మరియు ప్రకృతి బాహ్యామైన జీవులను సూచించుచున్నాయి. కావున, అనేక సందర్భాలలో మనము దీనిని గ్రహించుట లేదు, అయితే ప్రపంచమును ఏలుచున్న రాజకీయ పరిపాలన ఒక వ్యక్తికి ఓటు వేసినందువలన, లేదా మరొక వ్యక్తి ఓటు వేయుటవలనో లేదా వారసత్వముగా పితరుల నుండి సింహాసనము హక్కుపూర్వకముగా పొందుటవలన లేదా అటువంటి వాటివలన కాదు. అది ఆ విధముగా లేదు. నిజానికి, తెరవెనుక, లోకములో ఇటువంటి గొప్ప రాజకీయ ఉద్యమముల వాస్తవముగా దయ్య పు మరియు దేవదూతల శక్తుల వలన, తెరవెనుక, అదృశ్యముగా నియంత్రించబడుచున్నవి.

— డా. రిచార్డ్ ఎల్. ప్రాట్, జూ.

చివరిగా, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము యొక్క ఐదవ గుణలక్షణమేదనగా, ఇది వర్తమాన, భూత, భవిష్యత్తు కాలాలలో ఉన్న ప్రకృతి సంబంధమైన, ప్రకృతి బాహ్యామైన మరియు సహజాతీతమైన లోకములను ప్రభావితము చేయుటను వివరించుచున్నది. అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము చరిత్ర యొక్క అన్ని దృక్పధములపైన దృష్టిపెడుతుంది. భూతకాలములో ప్రకృతి సంబంధమైన, ప్రకృతి బాహ్యామైన మరియు సహజాతీతమైన లోకములు ప్రభావితము చేయబడిన పద్ధతులను, వర్తమానకాలములో ఎటువంటి ప్రభావమును కలుగజేయుచున్నాయో మరియు భవిష్యత్ కాలములో ఎటువంటి ప్రభావమును కలుగజేయబోవుచున్నాయో అది వివరిస్తుంది. దీనికంటే మరి ఎక్కువగా, బైబిల్ గ్రంథములోని మిగతా భాగములవలె, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము చరిత్రనంతటిని ఒక సంపూర్ణ గాధగా చూస్తుంది- సృష్టి వృత్తాంతము, పాపములో పడిపోవుట మరియు పిమ్మట క్రీస్తు ద్వారా విమోచన కార్యము. వర్తమానమును శ్రమలు మరియు కష్టముల ద్వారా అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము వివరిస్తుంది, మరియు మనందరి నిరీక్షణలు నెరవేర్చబడు భవిష్యత్తుపై దృష్టిని కేంద్రీకరిస్తుంది.

కొన్నిసార్లు ఆధునిక క్రైస్తవుల ప్రకటన గ్రంథము విషయములో కష్టము కలిగియున్నారు, ఏలయనగా, మన జీవిత అనుభవముల వెనుక ఆత్మల ప్రభావము ఉన్నదనే విషయమును సాధారణముగా మనము ఆలోచన చేయము. ఆధునిక శాస్త్ర పరిజ్ఞానము చేత ప్రభావితము చేయబడినవారమై, మన జీవితములలో జరుగుచున్న సంగతుల విషయమై సహజమైన కారణాలు చూచుటకు ప్రయత్నిస్తాము. మనము చూడగల, వినగల, వాసన చూడగల, రుచిచూడగల మరియు తాకగల విషయములపైన దృష్టించుచున్నాము. అయితే, మన చుట్టూ మరియు మనలోను జరుగుతున్న విషయములను మన జ్ఞానేంద్రియములు కొంతమట్టుకే గ్రహించగలవని లేఖనములు స్పష్టము చేయుచున్నవి.

ప్రకటన గ్రంథము నేడు మనకు ఇచ్చుచున్న దానిని గ్రహించుటకు సహజమైన అభిప్రాయములను విడిచిపెట్టి, లేఖనముల బోధనలను వెంబడించాలి. మనయందు మరియు మనచుట్టూ జరుగుచున్న సంగతులు ఆత్మలు లేదా స్వయముగా దేవునిచే తీవ్రముగా ప్రభావితము చేయబడుచున్నవి. సహజముగా జరుగుతున్నట్లు కనిపించేవి, వ్యక్తిగత సమస్యలు, సంఘములో సమస్యలు మరియు రాజకీయ సమస్యలు మామూలుగా సంభవించుచున్నవి కాదు. అవి దేవుడు మరియు ఆత్మల ప్రభావితము ఫలితముగా కలుగుచున్నవి.

ఈ విషయములలో బైబిలు యొక్క దృష్టిని మనము అంగీకరించినప్పుడు, యోహాను యొక్క మొదటి శతాబ్దపు శ్రోతలకు జరిగినట్లు, ప్రకటన గ్రంథము మనతో శక్తివంతంగా మాట్లాడుతూ ఉంటుంది. మన అనుభవములకు వెనుకన ఉన్న ఆత్మానుసారమైన వాస్తవములను సంపూర్ణముగా మనలో ఎవరమూ చూడలేము. కానీ, చరిత్రలో యేసుక్రీస్తు ద్వారా దేవుని యొక్క విశ్వ రక్షణ ప్రణాళికను చూచుటకు ప్రకటన గ్రంథము ఆ తెరను పైకెత్తుతుంది. ఆత్మమూలముగా ఆయన ఇప్పుడు సంఘముతో ఉన్నారు మరియు తన శత్రువులందరిపైన అంత్య విజయము ప్రకటించుట ఆయన తిరిగి వచ్చుచున్నాడు.

> **ప్రకటన గ్రంథము యొక్క మూలంశము: యేసు జయించుట. తుదకు మనము ప్రోత్సహించబడాలని ఇది అర్థమిచ్చుచున్నది. మనము శ్రమలు పొందమని అది తెలుపుట లేదు, మరియు తీర్పులను, శ్రమలను మరియు గలిబిలిని దేవుడు ఏ విధముగా అనుమతిస్తాడో ప్రకటన గ్రంథము మనకు జ్ఞాపకము చేయుచున్నది, మరియు బబులోను మహావేశ్య, మొదలైన సంగతులు మన జీవితాలకు వర్తిస్తాయి, అయితే తుదకు నూతన యెరూషలేము పరలోకము నుండి దిగివస్తుంది మరియు యేసు తన రాజ్యమును స్థాపిస్తాడు. దేవుడు మన దేవుడైయుంటాడు. మనము ఎన్నటెన్నటికి ఆయన ప్రజలమై యుంటాము. కావున అంతకంటే ప్రోత్సాహకరమైనదిగా ఉండదు.**
>
> **— డా. విలియమ్ ఎడ్గర్**

> **అంత్యమునకు దేవుడు తన శత్రువులందరిపైన విజయము నొందుతాడని ప్రకటన గ్రంథము నిశ్చయపరుస్తుంది — ఒక సంపూర్ణమైన విజయము. దీని కొరకు ఎదురుచూచినవారముగా మొదట మనము ఆనందించి, ఆశపడాలి మరియు శ్రమల మధ్యలో, శోధన మధ్యలో, మనము ఇప్పుడు అనుభవించుచున్న శ్రమలు మరియు వ్యక్తిరేకతలను దృఢ సంకల్పము, తీర్మానముతో అంత్యము జయిస్తుందని ఎరుగుదము.**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు దిర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

— డా. వెర్న్ యస్. పొత్రెస్

ప్రకటన గ్రంథము యొక్క గొప్ప పాఠము ఏమనగా దేవుడు ఆయన యొక్క మరియు మన యొక్క శత్రువులను జయిస్తాడు. ఇది సంఘమునకు చాలా ప్రోత్సాహకరమైన సందేశము. ఈ యుగములో సంఘము శ్రమలగుండా వెళ్లుచుండగా నిశ్చయముగా అది సంఘమునకు చాలా ప్రాముఖ్యమైయున్నది. ఆయన దృష్టిలో సమస్తము తనకు సంతృప్తి కలుగజేయు ముగింపును తెచ్చు గొప్ప ప్రోత్సాహకరమైన సందేశమైయున్నది, మరియు అంత్యమున సంఘము జయించును.

— డా. కార్ల్ ఆర్. ట్రూమాన్

ఇప్పుడు మనము బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము యొక్క గుణలక్షణములను పరిశీలించియున్నాము, దాని యొక్క చారిత్రక విశ్లేషణ వైపు మన దృష్టిని పెట్టుదము.

## చారిత్రక విశ్లేషణ

బైబిలు గ్రంథములోని అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము బబులోను మరియు పారసీకుల ప్రభావము వలన ఇశ్రాయేలు వారి చరిత్రలోనికి తర్వాత కాలములో, అనగా క్రీ.పూ. ఆరవ శతాబ్దములో బబులోను చెరలో ఉన్నప్పుడు వచ్చాయని అనేకమంది సద్విమర్శకులైన బైబిలు పండితులు అభిప్రాయపడుతున్నారు. అయితే క్రొత్త పరిశోధనలు, అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యము యొక్క మూలమైన భాషాశైలి బైబిలులోని ప్రాచీన కాలములోనే అనగా ఇశ్రాయేలీయులు తమ చుట్టూ ఉన్న కనానీయులతో మరియు పశ్చిమమునున్న సమకాలీన ప్రజలతో పరస్పర సంబంధాలు కలిగియున్నప్పుడే ఇది ప్రారంభమైనదని పరిశోధనలు తెలుపుతున్నాయి.

బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యములోని ప్రాముఖ్యమైన అనేకమైన విషయాలు పాత నిబంధనలోని తొలి పుస్తకలలో అగుపడుతుంది. ఉదాహరణకు, నిర్గమకాండము 15లో, ఎర్ర సముద్రములో ఐగుప్తీయుల సైన్యములను దేవుడు ముంచివేసినప్పుడు వారు ఆనందముతో పాడిన పాట ఉన్నతమైన మనోదృశ్యమును కలిగియున్నది. దేవుడు వారిని తన దక్షిణ హస్తముతో చితకగొట్టెను, వారిని చెత్తవలె దహించెను, ఆయన నాసికారంధ్రముల ఊపిరివలన నీళ్లు రాశిగా కూర్చబడెను మరియు భూమి వారిని మ్రింగి వేసెనని మాట్లాడుచున్నది. దేవుని భయము చేత దేశములు దిగులుపడుచున్నవి, ఆ ప్రకారముగా వాగ్దాన దేశములో స్థాపించబడుదురు, కావున దేవుడు వారిని నిరంతరము రాజుగా ఏలుతూ నివాసము చేయునని కూడా చెప్పబడుచున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మోషే గ్రంథాలలో మరొక ఉదాహరణ సంఖ్యాకాండము 24:17లో బిలాము ప్రవచనములో ఉన్నది, అచ్చట ఇశ్రాయేలు యొక్క రాజదండమును నక్షత్రముతో పోల్చుచున్నాడు.

ఇటువంటి సాహిత్యపు శైలి ఇశ్రాయేలీయుల యొక్క చరిత్ర అంతటిలో క్రమక్రమముగా అభివృద్ధి చెందినది. యోబు 26:12 మరియు కీర్తన 89:10లో దేవుడు విశ్వయుద్ధములో రహాబు అనే సర్పమును సంహరించినట్లు వివరించబడినది. మరియు యోబు 41లో, సముద్రపు క్రూరమృగమైన మకరముపైన తన అధికారమును ప్రకటించుచున్నాడు. మరియు యోవేలు, దానియేలు, యెహెజ్కేలు మరియు జకర్యా వంటి గ్రంథములలో ప్రవక్తలు అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యమును అభివృద్ధి చేశారు. ఉదాహరణకు, దానియేలు 7లో, దానియేలు వరుసగా క్రూరమృగములు సముద్రములో నుండి పైకి వచ్చుట, దేవుడు తీర్పుతీర్చునప్పుడు వాటిలో కడమ వాటిని, మిక్కిలి భయంకరమైన వాటిని నాశనము చేసినట్లుగా వివరించబడినది.

పాత నిబంధన ముగిసిన వెంటనే ఉన్న కాలమును "నిబంధనల మధ్య కాలము" అని పిలుస్తారు, ఏలయనగా అది పాత నిబంధన తరువాత మరియు క్రొత్త నిబంధనకు ముందు ఉన్న కాలములో వ్రాయబడినది. ఈ కాలములో, అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము ఒక ప్రత్యేకమైన భాషాశైలిగ అభివృద్ధి చెందినది మరియు దైవ ప్రేరేపితము కాని, బైబిలులో చేర్చబడని అనేక అంత్యకాల ప్రత్యక్షతల రచనల తయారుచేయబడ్డాయి. ఇందులో మోషే మరియు హనోకుల యొక్క ఆలోచనలు, రెండవ ఎస్ద్రాస్ లోని కొన్ని భాగాలు, బారూకు యొక్క అంత్యకాల ప్రత్యక్షతలు మరియు కుమ్రాన్ లో కనుగొనబడిన యుద్ధ పత్రికలు చేర్చబడియున్నాయి. ఈ వ్రాతలు బైబిలు గ్రంథములో భాగము కానప్పటికీ వాటిని మనము ప్రస్తావించుటకు కారణమేమనగా, అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము యొక్క అభివృద్ధిని విశ్లేషించుటకు ఇవి మనకు సహకరిస్తాయి.

వాటి యొక్క శ్రోతలు భూసంబంధమైన అనుభవములు కలిగియుండగనే, ఈ రచనలు విశ్వయుద్ధములను గూర్చి మిక్కిలిగా తెలుపుతున్నాయి. ఇవి పాత నిబంధన ప్రవచన గ్రంథముల దృశ్యవర్ణన నుండి బయటకు తీయబడినవి మరియు ఆ దృశ్యములను మిశ్రితము చేయుట ద్వార మరింత విస్తృతముగా అభివృద్ధి చెందినవి. ఈ నిబంధనల మధ్య కాలములోని అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యపు ప్రత్యేక తలంపులు క్రొత్త నిబంధనలో కూడా కనుగొనవచ్చు.

నిబంధనల మధ్య కాలములోని అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యము, బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్యముతో పోలిక కలిగియున్నప్పటికీ, ఒక విధముగా దైవప్రేరిత లేఖనాలతో వేరైన గుణలక్షణములను కలిగి ఉన్నాయి. ఉదాహరణకు అవి మారు పేరుతో వ్రాయబడినాయి, దాని అర్థము అబద్ధపు గ్రంథకర్త పేరున వారు వ్రాసినది ప్రజలు చదివి, దైవ ప్రేరితమైనదిగా వారు అంగీకరించాలనే ఉద్దేశము ఉంది. ఇటువంటి కార్యము నిజాయితీ లేనిది, మరియు అటువంటి వాటిని 2 థెస్సలొనీక 2:2లో పౌలు ఖండించాడు. బైబిలులో చేర్చబడని కొన్ని అంత్యకాల రచనలు, గతించిపోయిన వాటిని జరుగలేనట్టు మాట్లాడుతున్నాయి ఏలయనగా, ఇశ్రాయేలీయుల పూర్తి చరిత్రను ఉన్నది ఉన్నట్లు చెప్పబడినదని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కనబరచడానికి. ఇది కూడా మరొక విధమైన అసత్యము. బైబిలానుసారమైన అంత్యకాల ప్రత్యక్షతలు ఎన్నడూ ఇటువంటి యుక్తి ఉపయోగించలేదు.

క్రొత్త నిబంధనలో, అంత్యకాల ప్రత్యక్షత సాహిత్య శైలి కొనసాగుతూ వృద్ధి చెందుతూనే ఉంది. క్రొత్త నిబంధనలోని అంత్యకాల ప్రత్యక్షతా సాహిత్య సంపద నిబంధనల మధ్యకాలములోని సాహిత్యమునకు చాలా వేరైనదని ఇప్పుడు మనము జ్ఞాపకము చేసుకోవాలి. క్రొత్త నిబంధన పూర్తిగా నిజమైనది మరియు నమ్మదగినది. అదే సమయములో, క్రొత్త నిబంధన అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యశైలి నిబంధనల మధ్యకాలములోని అంత్యకాల సాహిత్య శైలిని పోలియున్నది.

ప్రకటన గ్రంథమునకు బయట, మత్తయి 24వ అధ్యాయము వంటి కొన్ని భాగాలలో అంత్యకాల ప్రత్యక్షత మాదిరిని చూడవచ్చును. ఆ అధ్యాయములో, భవిష్యత్తులో జరుగబోవు సంగతులు అనగా యెరూషలేము నాశనమగుట మరియు లోకము అంతమగుట వంటి సంగతులు వివరించడానికి దానియేలు మరియు యెషయా గ్రంథముల నుండి యేసు కొన్ని అంత్యకాల దర్శనములను ఉపయోగించాడు. ఉదాహరణకు, మత్తయి 24:29లో సూర్యచంద్రులు వెలుగును ఇవ్వరని, నక్షత్రములు ఆకాశము నుండి రాలునని యేసు చెప్పుచున్నాడు.

పౌలు పత్రికలలో కూడా అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యపు శైలి యొక్క సూచనలు ఉన్నాయి. కొలస్సీ 1:15-20 మరియు 2:13-15లో క్రీస్తు యొక్క మరణ పునరుత్థానములు దయ్యపు శక్తులను ఓడించియున్నావని తెలుపుతూ తన పాఠకులకు తరచు పౌలు నిరీక్షణను ఇచ్చుచున్నాడు. అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యము సూచించుచున్న ఆత్మీయ పోరాటాలను గూర్చి ఆయన తరచూ మాటలాడుచున్నాడు. మరియు 2 థెస్సలొనీక 2లో, క్రీస్తు రాకడలో ఆకాశమందుండు దురాత్మల సమూహాలు ఓడించబడతాయి మాట్లాడుచున్నాడు.

అయితే, అంత్యకాల ప్రత్యక్షత సాహిత్యమునకు పూర్తి పరిపక్వత క్రొత్త నిబంధన పుస్తకాలలోని ప్రకటన గ్రంథములో మిక్కిలిగా ఉదహరించబడినది అని చెప్పవచ్చును. ప్రకటన గ్రంథము సంక్లిష్టముగా ఉంటుంది ఏలయనగా, అది అంత్యకాల ప్రత్యక్షతల గుణలక్షణాలపై దృష్టిని కలిగియున్నది. మరియు మిగిలిన లేఖన భాగాలతో కూడా లోతైన రీతిలో ఇది వేరుపారియున్నది. మనము దీనిని చదువుతూ ఉండగా ఇది మనలను ఆదరించును. ఈ గ్రంథము మనకు క్రొత్తదిగా కనబడవచ్చు. కానీ దాని యొక్క అర్థమును గ్రహించుటకు మరియు ఆధునిక ప్రపంచములో మన జీవితాలకు దానిని అన్వయించుకొనుటకు మిగిలిన లేఖన భాగాలు మనకు సహకరిస్తాయి.

ప్రకటన గ్రంథము యొక్క సాహిత్య అంశములను అవగాహన చేసుకొనుటయే మనకు గొప్ప సహాయకరము. ప్రాథమికముగా ప్రకటన గ్రంథము అంత్యకాల ప్రత్యక్షతల ప్రవచనములు ధృవపరచుచున్నదేమనగా, మన పూర్ణహృదయముతో దేవునికి విధేయతను ప్రేరేపించుటయే ప్రకటన గ్రంథపు ఉద్దేశము. దాని పదజాలము మరియు దృశ్యములు మనలను సంగ్దిదములో పెట్టడానికి లేదా మార్పులేని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

భవిష్యత్తును గూర్చి కలవరపెట్టడానికి కాదు. దీనికి బదులుగా, దేవుని సేవచేయు జీవితమును గూర్చి అవగాహన చేసుకొనుటకు మరియు ప్రోత్సాహపరచు మార్గదర్శకముగా ఉండుటకు ప్రకటన గ్రంథము ఉద్దేశించబడినది. మిగతా పాఠములలో ప్రకటన గ్రంథమును లోతుగా మనము అధ్యయనము చేయుచుండగా, అంత్యకాల ప్రత్యక్షత ప్రవచనము యొక్క సందేశము గ్రహించుచు, ఆ బోధ ప్రకారము జీవించుటకు కార్యము చేయుటకు అవగాహన చేసుకుందము.

## ముగింపు

ఈ పాఠములో ప్రకటన గ్రంథము యొక్క మూడు ప్రాముఖ్యమైన నేపథ్యాలను గూర్చి పరిశీలన చేసియున్నాము. గ్రంథకర్త, వ్రాయబడిన కాలము మరియు అసలు శ్రోతలపై దృష్టించుచూ దాని యొక్క చారిత్రక అంశాలను మనము అన్వేషించియున్నాము. క్రొత్త నిబంధన రాకడ శాస్త్ర పరిభాషలో దాని యొక్క వేదాంత నేపథ్యమును మనము పరిగణించాము, అందులో నిబంధన భావన, మరియు ప్రవక్తల పాత్రను పరిగణించాము. మరియు ప్రకటన గ్రంథము యొక్క సాహిత్య నేపథ్యమును మనము చర్చించుకున్నాము, ప్రత్యేకముగా అంత్యకాల ప్రత్యక్షతల మరియు ప్రవచనముల సాహిత్య శైలిలో దాని సంబంధమును మనము వివరించాము.

ఈ దినమున ప్రకటన గ్రంథము మన చెవులకు క్రొత్తదిగా అనిపించవచ్చును. అయితే దాని అసలైన సందర్భములో, దానిని అర్థము చేసుకొనుట చాలా సులువు. యోహాను ఉపయోగించిన పద్ధతులు మరియు ఆయన చెప్పిన సంగతులు తన శ్రోతలకు తెలిసినవే. వారి యొక్క సందర్భము మరియు దృక్పథమును బాగుగా అర్థము చేసుకొనగలిగితే, యోహాను యొక్క సందేశమును బాగుగా అర్థము చేసుకొనగలము, మరియు దానిని మన జీవితాలకు బాగుగా అన్వయించుకొనెదము. మనము క్రీస్తు నిమిత్తము మరియు సువార్త నిమిత్తము శ్రమపడుచున్ననూ, లేదా సాపేక్షికముగా సంతోషించినా, యేసునకు నమ్మకస్తులుగా ఉండాలని మరియు ఆయనయందు విశ్వాసముంచు వారికి అద్భుతమైన భవిష్యత్తును దేవుడు ప్రణాళిక చేసియున్నాడని ప్రకటన గ్రంథము మనకు బోధిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.